Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

శుక్రవారం 18 అక్టోబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 124 పేజీలు 10 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




తిరుమలలో గరుడ సేవ






## అందరూ మాఫియా డాన్ లే..!

### - ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి

- జగన్‌కి, చంద్రబాబుకి పెద్ద తేడా లేదు
- జగన్ పాలనలో తాడేపల్లి ప్యాలెస్ నుంచి లిక్కర్ మాఫియా
- బాబు పాలనలో తెలుగు తమ్ముళ్ల చేతుల్లో..
- ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఎప్పుడు చేస్తారో శ్వేతపత్రం విడుదల చేయాలి



అమరావతి-సూర్య వాస్తవం

జగన్‌కి, చంద్రబాబుకి పెద్ద తేడా లేదని వైఎస్ షర్మిల విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో మద్యం ధరలను అమాంతం పెంచేసి లిక్కర్ మాఫియాను గుప్పిట్లో పెట్టుకున్నారని చెప్పారు. జగన్ హయాంలో కేవలం క్యాష్ ద్వారానే నాసిరకం మద్యం అమ్మి వేల కోట్ల రూపాయలను దోచుకున్నారని ఆరోపించారు. జగన్ పాలనలో లిక్కర్ మాఫియా అంతా తాడేపల్లి ప్యాలెస్ నుంచి నడిస్తే.. బాబు పాలనలో నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ చేతుల్లో నడుస్తోందని షర్మిల దుయ్యబట్టారు. వీరిద్దరికీ పెద్ద తేడా లేదన్న ఆమె 'అందరూ మాఫియా డాన్‌లే. దొందు దొందే' అంటూ కామెంట్స్ చేశారు. సీఎం చంద్రబాబుపై వైఎస్ షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'చంద్రబాబు గారిని ఒక విషయంలో మాత్రం స్వాగతిస్తున్నాం. జాబ్ ఫస్ట్ అనే నినాదం మంచిదే. కానీ రాష్ట్రంలో నిరుద్యోగం తారాస్థాయిలో ఉంది. గత 10 ఏళ్లుగా రాష్ట్రంలో పరిశ్రమలు లేక యువత వలస వెళ్ళింది. నిన్న చంద్రబాబు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు 40-50 లక్షల మంది ఉన్నారు. ఈ లెక్కన బాబు చెప్పినట్లు ఏడాదికి 4

- మిగతా 2లో..

## శ్వేతపత్రాలపై ఏం చేశారు?

- ఇప్పటి వరకూ తీసుకున్న చర్యలపై వివరాలివ్వండి
- ఆయా శాఖలను నివేదిక కోరిన సీఎం చంద్రబాబు




అమరావతి-సూర్య వాస్తవం

కూటమి ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రాలపై ఇప్పటి వరకూ ఏం చర్యలు తీసుకున్నారో నివేదించాలని అధికారులను

- మిగతా 2లో..

## కలిసికట్టుగా వికసిత్ భారత్

- కెప్టెన్‌లా కృషి చేస్తున్న ప్రధాని మోదీ..
- మనందరం అండగా నిలుద్దాం
- పేదరిక నిర్మూలనకు తొలి ప్రాధాన్యం.. కీలకంగా నదుల అనుసంధానం
- సాంకేతికతతో చౌకగా వైద్యం.. - ఎన్డీయే సీఎంల భేటీలో బాబు ప్రసంగం




అమరావతి-సూర్య వాస్తవం

ఎన్డీయే సర్కారు అమలు చేస్తున్న మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్, స్కిల్ ఇండియా కార్యక్రమాలు దేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ వికాసంతోపాటు... భారత శక్తిని చాటి చెబుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 'వికసిత్ భారత్'కు ప్రధాని మోదీని 'కెప్టెన్'గా అభివర్ణించారు. "మోదీ ఒక కెప్టెన్‌గా తన ఆలోచనలతో వికసిత్ భారత్ 2047 కోసం అడుగులు వేస్తున్నారు. ఆయనకు అండగా నిలుద్దాం. అంతా కలిసి భారతదేశాన్ని మరింత వికసిత్ భారత్‌గా మార్చుదాం" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. గురువారం చండీగఢ్‌లో నిర్వహించిన ఎన్డీయే కూటమి ముఖ్యమంత్రుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈభేటీలో ప్రధానంగా 'వికసిత్ భారత్'పై చర్చించారు. పేదరిక నిర్మూలన, ఉద్యోగాల కల్పన, తక్కువ వ్యయంతో

- మిగతా 2లో..

## ప్రతిష్టాత్మకంగా డ్రోన్ సమ్మిట్

### - రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్




న్యూఢిల్లీ-సూర్య వాస్తవం

ఈనెల 22, 23వ తేదీల్లో అమరావతిలో నేషనల్ డ్రోన్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర మౌలిక

- మిగతా 2లో..

## మూసీకి పునరుజ్జీవం..

- సుందరీకరణ కాదు.. పూర్తి ప్రక్షాళనే
- హైదరాబాద్‌ను ప్రపంచంలో గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికిదే అవకాశం
- ఎవరికీ ఇష్టం లేదంటే ప్రాజెక్టు ఆపేస్తా.. టెండర్లు రద్దు చేస్తా
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్-సూర్య వాస్తవం

"బందిపోటు దొంగల్లా తెలంగాణను పదేళ్లు దోచుకున్న వాళ్లు మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారు. సుందరీకరణ అంటూ కాస్మెటిక్ కలర్ అద్దాలని చూస్తున్నారు. వాళ్ల మెదడులో మూసీ మురికి కంటే ఎక్కువ విషాన్ని నింపుకొన్నారు. తమ ప్రయత్నం మూసీ సుందరీకరణ కోసం కాదు. పునరుజ్జీవం కోసం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మూసీ పునరుజ్జీవానికే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ విషయంలో పనికొచ్చే సలహా సూచనలు ఎవరు ఇచ్చినా స్వీకరిస్తామని అన్నారు. మూసీ నిర్వాసితులకు తాము ఇవ్వాలనుకుంటున్న దానికన్నా మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలంటే అందుకూ తాము సిద్ధమన్నారు. ప్రజల్ని మెప్పించి, వాళ్ల మనసుల్ని గెలిచేలా ఏం చేద్దామో చెప్పాలని ప్రతిపక్షాల్ని కోరారు. సచివాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మూసీ నది ఇప్పుడు ఎలా ఉంది!? పునరుజ్జీవం తర్వాత ఎలా ఉండబోతోందన్న అంశాన్ని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసీ మురికి కూపంగా మారడంతో దశాబ్దాలుగా హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల ప్రజలు నరకం చవి చూస్తున్నారని, కొందరు మూసీ గర్భంలో మురికి కూపాల్లో మగ్గుతూ దుర్భరమైన జీవనం సాగిస్తున్నారని, అలాంటి ప్రజలకు మెరుగైన జీవనం అందించాలనే లక్ష్యంతో తాము పునరుజ్జీవానికి పూనుకొంటే అధికారం కోల్పోయిన దుగ్ధతో కొన్ని శక్తులు విష ప్రచారానికి పూనుకుంటున్నాయని మండిపడ్డారు. "450 ఏళ్లకు పైబడిన చరిత్ర ఉన్న చారిత్రక నగరమిది. అన్ని నాగరికతల్లాగే అందమైన మూసీ నదీ తీరంలో ఈ నగరం ఎదిగింది. ఎంతో ఖ్యాతి సంపాదించింది. గోల్కొండ కోట, చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, ఉస్మానియా ఆసుపత్రి, హైకోర్టు భవనం వంటి చారిత్రక కట్టడాలతో అలరారుతోంది. దీన్ని ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా మార్చవచ్చు. అందుకు మేం పూనుకున్నాం. దీనికి ఎందుకు అడ్డుపడుతున్నారు? మీ బాధేంటి? మీ అభ్యంతరాలేమిటి? మీ అనుమానాలేంటి" అని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. చివరకు మీడియా సైతం మౌనంగా ఉంటోందని, తమ ఉద్దేశాన్ని అర్థం చేసుకోవడం లేదని వాపోయారు. "చెప్పండి..

- మిగతా 2లో..

## కడు పేదరికంలో 110 మిలియన్ల మంది



ఐరాస-సూర్య వాస్తవం

ప్రపంచవ్యాప్తంగా వందకోట్లకు పైగా ప్రజలు కడు పేదరికంలో జీవిస్తున్నారు. వీరిలో సగానికి పైగా ప్రజలు నివసిస్తున్న దేశాల్లో యుద్ధ పరిస్థితులు ఉన్నాయని యుఎన్ నివేదిక తెలిపింది. యుద్ధాలతో ఆయా దేశాల్లో మౌలిక సదుపాయాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, దీంతో ఆ దేశాలు 'మల్టీ డైమెన్షనల్ పావర్టీ'లోని అన్ని సూచీల్లోనూ అధిక స్థాయిలో ఉన్నట్లు యుఎన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (యుఎన్‌డిపి) గురువారం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. పౌష్టికాహారం, విద్యుత్తు, మంచినీరు, మురుగు కాల్వలు వంటి మౌలిక సదుపాయాల్లో గరిష్టంగా, తీవ్ర అసమానతలు ఉన్నట్లు తెలిపింది. 112 దేశాల్లో 630 కోట్లకు పైగా చేపట్టిన ఈ అధ్యయనంలో 110 కోట్ల మంది తీవ్ర పేదరికాన్ని ఎదుర్కొంటుండగా, వీరిలో 45 కోట్ల 50 లక్షల మంది యుద్ధం నీడలో జీవిస్తున్నారని పేర్కొంది. ఇటీవల కాలంలో యుద్ధాలు తీవ్రం కావడంతో పాటు పలు ప్రాంతాలకు వ్యాపించాయని యుఎన్‌డిపి అకీమ్ స్టైనర్ పేర్కొన్నారు. క్షతగాత్రులు, నిరాశ్రయులైన తీవ్రంగా పెరగడంతో వారి జీవనోపాధితో పాటు జీవనంపై తీవ్ర ప్రభావం పడిందని అన్నారు.

## అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### - పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



అమరావతి-సూర్య వాస్తవం

ధరల స్థిరీకరణలో భాగంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అన్ని రైతు బజార్లు, సంస్థాగత రిటైల్ దుకాణాల్లో నాణ్యమైన సరుకులను వినియోగదారులకు అందించాలన్నదే తమ లక్ష్యమని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఈ మేరకు విజయవాడ పడమట రైతు బజారు, గురునానక్ కాలనీలోని ఉషోదయ సూపర్‌మార్కెట్‌ను గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో భాగంగా అన్ని రైతు బజార్లలో వంటనూనెలు, కందిపప్పు, ఉల్లి, టమోటాలను అందుబాటులో ఉంచామన్నారు. రైతు బజార్లలో

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## వైసీపీ నేతలు ఆదేశిస్తేనే తిట్టా!

- తిట్టినవాళ్లను కాళ్లు పట్టుకొని క్షమాపణ కోరతా
- అప్రూవర్‌గా మారతానని పోలీసుల వద్ద కన్నీరుపెట్టుకున్న బోరుగడ్డ అనిల్
- రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలింపు

**గుంటూరు-సూర్య వాస్తవం:** వైసీపీ నాయకులు రెచ్చగొట్టి, ప్రతిపక్షాలను తిట్టాలని ఆదేశించడం వల్లే ఆనాడు దూషించాల్సి వచ్చిందని పోలీస్ అధికారుల వద్ద రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్‌కుమార్ మొరపెట్టుకున్నట్లు తెలిసింది. 'నీవు దళితుడివి...నీకు పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుంది.. టీడీపీని తిడితే మేం అండగా ఉంటాం...' అని నాడు ప్రోత్సహించిన వారు.. నేడు ఒక్కడు కూడా పరామర్శకు రాలేదని వాపోయినట్టు సమాచారం. "ఆ రోజు అలా తిట్టడం తప్పే.. ఎవరినైతే సోషల్ మీడియాలో తిట్టానో వారందరి కాళ్లు పట్టుకొని క్షమాపణ కోరుతాను. అప్రూవర్‌గా మారతాను" అని వేడుకొన్నట్టు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ప్రతిపక్ష పార్టీల ముఖ్యనేతల నుంచి క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు, మహిళల వరకు అందరినీ అసభ్య పదజాలంతో దూషించిన బోరుగడ్డ అనిల్ కుమార్‌ను

- మిగతా 2లో..



# శ్వేతపత్రాలపై ఏం చేశారు?

(మొదటిపేజీ తరువాయి)
సీఎం చంద్రబాబు ఆదేశించారు. భూములు, గనులు, ఆర్థికం, పరిశ్రమలు, పోలవరం, సాగునీటి రంగం, ఇంధనం, శాంతిభద్రతలు, ఎక్సైజ్, అమరావతి తదితర అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన విధ్వంసాలను వీటి ద్వారా ప్రజలకు వివరించారు. అలాగే కూటమి ప్రభుత్వం చేయబోయే కార్యక్రమాలను అందులో ప్రస్తావించారు. అయితే, ఆయా శాఖలు వాటిపై ఎలాంటి కార్యాచరణ చేపట్టాయో ఇప్పటిదాకా సర్కారుకు నివేదించలేదు. ఈ నేపథ్యంలో వెంటనే శ్వేతపత్రాలపై ఇప్పటివరకూ చేపట్టిన చర్యలు, అమలు చేసిన కార్యక్రమాలు, విచారణలు వంటి అంశాలపై వెంటనే నివేదిక ఇవ్వాలని సంబంధిత శాఖలను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# ప్రతిష్టాత్మకంగా డ్రోన్ సమ్మిట్

(మొదటిపేజీ తరువాయి)
సదుపాయాలు, పెట్టుబడుల ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన డ్రోన్ సమ్మిట్‌పై ఢిల్లీలో మాట్లాడుతూ.. సికె కన్వెన్షన్‌లో జరిగే ఈ సమ్మిట్‌ను 22వ తేదీన ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారన్నారు. సాయంత్రం విజయవాడలోని పున్నమి ఘాట్ వద్ద ఐదు వేల కంటే ఎక్కువ డ్రోన్‌లతో భారీ డ్రోన్ షో నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యాన ఈ కార్యక్రమం జరగనుందన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో ఉన్నవారిని, స్టార్టప్ కంపెనీలను, ఇంజినీరింగ్ కాలేజీలు, ఐఐటిలు, ఎన్ఐటిలు అందరిని ఆహ్వానించామని తెలిపారు. డ్రోన్ తయారీ, టెస్టింగ్, డ్రోన్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ పెద్దయెత్తున పెట్టుబడులను ఆహ్వానించామన్నారు. ఆయనతోపాటు డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ దినేష్ కుమార్, పౌర విమానయానశాఖ ఆర్థిక సలహాదారు పియూష్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)
సరుకుల తూకంలో వ్యత్యాసంపై ఎస్టేట్ ఆఫీసరును మంత్రి నిలదీశారు. రైతు బజార్లలో బియ్యం, కందిపప్పు పంపిణీకి ఏర్పాటు చేసిన కౌంటర్ల నిర్వహణకు సమయపాలన పాటించకపోవడాన్ని గుర్తించి షాపుల నిర్వహకులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదనిమంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. మార్కెట్ ధరలకంటే తక్కువకే నిత్యావసర సరుకులను అందజేయం జరుగుతుందన్నారు. పామాయిల్ లీటర్ రూ.110లకు , సన్ ఫ్లవర్ ఆయిల్ లీటర్ రూ.124లకు , కిలో కందిపప్పు రూ.67లకు వినియోగదారులకు అందుబాటులో ఉంచామన్నారు.

# వైసీపీ నేతలు ఆదేశిస్తేనే తిట్టా!

(మొదటిపేజీ తరువాయి)
బుధవారం పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఏఈఎల్‌సీ చర్చి వివాదం కేసులో అనిల్‌ను గురువారం పోలీసులు గుంటూరు కోర్టులో హాజరుపరచగా, 29వరకు రిమాండ్ విధించారు. రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించాలని మేజిస్ట్రేట్ ఆదేశాలు ఇచ్చారు. కాగా, ఈ కేసును విచారిస్తున్న పోలీసుల వద్ద అనిల్ కన్నీరు మున్నీరైనట్లు తెలిసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, పోలీసు అధికారులు ఏది అడిగినా అనిల్ దాచుకోకుండా సమాధానమిచ్చారు. "నాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ నేతలు, కార్యకర్తలు రెచ్చగొట్టేలా మాట్లాడారు. దానికితోడు వైసీపీ నాయకులు.. నన్ను ముందుకు నెట్టి తాము వెనుక ఉన్నారు. నాటి మంత్రి మోపిదేవి వెంకటరమణ, ఆయన సోదరుడితో పాటు గుంటూరు నగర వైసీపీ అధ్యక్షుడు అప్పిరెడ్డి ఆదేశానుసారమే నాటి విపక్ష నేతలను దూషించాను. బెదిరింపులకు పాల్పడ్డాను" అని తెలిపారు. ఇన్నాళ్లు ఢిల్లీలో కేంద్రమంత్రి రాందాస్ అథావాలే వద్ద ఉన్నానని, తన తల్లికి సర్జరీ చేయించడం కోసం గుంటూరుకు వచ్చానని అనిల్ పేర్కొన్నారు.

**ఆధారాలతో ఫిర్యాదు చేస్తే అనిల్‌పై చర్యలు**

రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ కుమార్ ఆగడాలపై బాధితులు ఎవరైనా ఆధారాలతో ఫిర్యాదు ఛేస్తే కేసులు నమోదు చేస్తామని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. "అనిల్ కుమార్ తనకు తాను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఏ) రాష్ట్ర అధ్యక్షుడిగా చెప్పుకొంటున్నారు. దీనిపై అనేక వివాదాలు ఉన్నాయి. వర్డ్ అకాడమీ(యూకే) పేరుతో కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నారు. 2018లో అనంతపురం టౌన్‌లో ఐఏఎస్ అధికారినని చెప్పి మోసం చేసిన కేసులో అనిల్ జైలుకెళ్లారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ అనిల్ రెచ్చిపోవడం మొదలుపెట్టారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో దూషించేవారు. ఆయనపై ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 17 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. అనిల్‌ను పోలీస్ కస్టడీ తీసుకొని పూర్తిస్థాయిలో విచారించాల్సిన అవసరం ఉంది. ఆయన వెనుక అదృశ్య శక్తులు ఎవరనైనా ఉన్నారా గుర్తించాల్సిఉంది" అని ఎస్పీ వివరించారు.

# తిరుమలలో గరుడ సేవ





**తిరుమల-సూర్య వాస్తవం:** తిరుమలలో గురువారం రాత్రి పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరిగింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు. కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, టీటీడీ సీవీఎస్వో శ్రీ శ్రీధర్, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, డిప్యూటీ ఈఓ భాస్కర్, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అందరూ మాఫియా డాన్‌లే..!

(మొదటిపేజీ తరువాయి)
లక్షల ఉద్యోగాలు ఇస్తే...5 ఏళ్లలో 20 లక్షలు వస్తాయి అనుకుందాం. ఏడాదికి 4 లక్షల ఉద్యోగాల కల్పన జరిగితే మిగతా వాళ్ల సంగతి ఏంటి ?" అంటూ ప్రశ్నించారు.20 కోట్ల ఉద్యోగాలు అని గతంలో మోదీ ప్రభుత్వం కూడా మోసం చేసింది. 20 కోట్ల ఉద్యోగాలలో మనకు ఎన్ని వచ్చాయి ? ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని మోడీకి ఎందుకు బాబు మద్దతు ఇస్తున్నారు..? రాష్ట్రంలో మీరు ఇచ్చే 20 లక్షలకు తోడు మరో 30 లక్షల ఉద్యోగాలు మోడీ ఇవ్వాలి. ఈ మేరకు బాబు కేంద్రాన్ని డిమాండ్ చేయాలి. మోడీ,బాబు ఇద్దరు కలిసి కూర్చొని ఉద్యోగాల కల్పనపై వైట్ పేపర్ రిలీజ్ చేయాలి. అలాగే రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల పరిధిలో దాదాపు 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఎప్పుడు చేస్తారో శ్వేతపత్రం విడుదల చేయాలి" అని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ పై ఫైర్ అయ్యారు వైఎస్ షర్మిల. "అయ్యా లోకేష్ గారు... మీరు ఇచ్చిన మాట సరే...మోడీ ఇచ్చిన మాట పరిస్థితి ఏంటి..? రాష్ట్రంలో ఉన్న 25 ఎంపీలు అందరూ మోడీకి ఊడిగం చేస్తూనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని తిరుపతిలో లక్షలాది ప్రజల ముందు నిలబడి మరి మోడీ మాట ఇచ్చారు. మరి ఇచ్చిన మాట ఎక్కడ పోయింది" అని షర్మిల ప్రశ్నించారు.పోలవరం పూర్తి చేస్తా అన్నారు. అమరావతిని న్యూఢిల్లీని మించిన రాజధానిని చేస్తా అన్నారు. చివరకు మట్టి కొట్టి పోయారు. అలాగే వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు ఇచ్చే బాధ్యత నాది అని మోదీ అన్నారు. కానీ ఇంతవరకు అవి నెరవేర్చలేదు. విశాఖ స్టీల్ కి ఒక్క క్యాపిటల్ మైన్ ఇస్తే మోడీకి జరిగే నష్టం ఏముంది..? మొన్నటికి మొన్న 4,200 మంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల నుంచి తొలగించారు. నేను నిరాహారదీక్ష చేస్తానని హెచ్చరిస్తే వారిని తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. మీరు మోడీకి ఇచ్చిన మాట బాగానే నిలబెట్టుకున్నారు. మరి రాష్ట్రానికి మోడీ ఇచ్చిన మాట ఎందుకు నిలబెట్టుకోలేదు. తక్షణమే రాష్ట్ర ప్రయోజనాల కోసం మోడీని లోకేశ్ నిలదీసి అడగాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

## కలిసికట్టుగా
# వికసిత్ భారత్



(మొదటిపేజీ తరువాయి)
విద్యుదుత్పత్తి, నదుల అనుసంధానం, నైపుణ్యం పెంపు తదితర అంశాలపై చంద్రబాబు తన ఆలోచనలను పంచుకున్నారు. "గతిశక్తి, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియాలాంటి కార్యక్రమాల ద్వారా దేశం గణనీయమైన పురోగతి సాధించింది. ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు ప్రజలకు ఎంతో చేరువయ్యాయి. 'జామ్' (జన్‌ధన్, ఆధార్, మొబైల్)కు నైపుణ్యాన్ని (స్కిల్) కూడా జోడించి జామ్స్‌గా మార్చాలి. దీనిద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు" అని చంద్రబాబు పేర్కొన్నారు. తొలుత పేదరిక నిర్మూలనపై దృష్టి పెట్టాలని... రెండో దశలో అసమానతల తగ్గింపుకోసం ప్రయత్నం చేయాలని సూచించారు.

ఆర్థికంగా అగ్రభాగంలో ఉన్న 10 శాతం మంది .. అట్టడుగున ఉన్న 20 శాతం జనాభాకు చేయూతనిచ్చేందుకు ముందుకు రావాలన్నారు. ఈ విధానం ద్వారా పేదరిక నిర్మూలన జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

# తిరుమలలో ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి

## - టీటీడీ అడిషనల్ ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి



**తిరుమల-సూర్య వాస్తవం:** తిరుమలలో పెరిగిపోతున్న వాహనాల రద్దీని నియంత్రించేందుకు అత్యవసరంగా ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులను టీటీడీ అడిషనల్ ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో గురువారం సాయంత్రం టీటీడీ సీవీఎస్వో శ్రీధర్, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడలతో కలిసి టీటీడీ, విజిలెన్స్, పోలీసులు, ఆర్టీఏ, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఆయన తిరుమల ట్రాఫిక్ మేనేజ్మెంట్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. తిరుమల ట్రాఫిక్ మేనేజ్మెంట్ పై స్వల్ప కాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఈఓ మాట్లాడుతూ తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. టీటీడీ, విజిలెన్స్, పోలీసులు, ఆర్టీఏ, టౌన్ ప్లానింగ్, ఏపీఎస్ ఆర్టీసీ, టీటీడీ ఇంజినీరింగ్, రెవెన్యూ, ట్రాన్స్ పోర్ట్ జీఎంలు కమిటీ గా ఏర్పడి వారం రోజుల లోపు సమస్యలను గుర్తించి పరిష్కారానికి సలహాలు, సూచనలు అందివ్వాలన్నారు. తిరుమలలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే గోకులం, ఏటీసీ, రామ్ భగీచా వంటి ప్రాంతాలను గుర్తించాలి. వివిధ వర్గాల భక్తులు, ప్రైవేట్ వాహనాలు, ట్యాక్సీలకు సూచిక బోర్డులను, నిర్దిష్టమైన పార్కింగ్ ను ఏర్పాటు చేయాలి. తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులకు టీటీడీ నుండి అదనపు సిబ్బందిని కేటాయించాలి. తిరుమలలో భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాల్లో పార్కింగ్ సౌకర్యం తప్పనిసరి చేయడం, మల్టీ లెవెల్ పార్కింగ్ లను నిర్మించాలి. నిబంధనలను అతిక్రమించే ట్యాక్సీ డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుని, అందరూ విధిగా నిబంధనలు పాటించేలా విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలి. ఎప్పటికప్పుడు ట్రాఫిక్, పార్కింగ్ అప్డేట్స్ వచ్చేలా మొబైల్ యాప్ ను అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో టీటీడీ రవాణా విభాగం జీఎం శేషారెడ్డి, అడిషనల్ ఎస్పీ ఐ.రామకృష్ణ, వీజీఓలు రామ్ కుమార్, సురేంద్ర, టీటీడీ, విజిలెన్స్, పోలీస్, ఆర్టీఏ, ఏపీఎస్ ఆర్టీసీ, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మూసీకి పునరుజ్జీవం..

(మొదటిపేజీ తరువాయి)
మీకెవ్వరికీ ఇష్టం లేదంటే.. నేను కూడా ఎల్లుండే ఈ ప్రాజెక్టును ఆపేస్తా. టెండర్లు రద్దు చేస్తా" అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌ను ప్రపంచంలో గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ఇది మంచి అవకాశమని, పర్యాటకం ద్వారానే ఆదాయం పెరుగుతుందని, ఆదాయం లేకపోతే సంక్షేమ పథకాలు అమలుచేయలేమని అన్నారు.అన్నారు.

**అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తా..**

మూసీ పునరుజ్జీవానికి తాము చేపట్టే పనుల మీద అనుమానాలున్నా, వివరణలు కావాలన్నా, సూచనలు, సలహాలు ఉన్నా అన్ని పార్టీలు తప్పక చెప్పవచ్చని, దీనిపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. అంతకంటే పెద్ద వేదికైన అసెంబ్లీలోనే చర్చిద్దామని, ఇందుకు నాలుగైదు రోజులపాటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. కిషన్ రెడ్డి, ఈటల వంటి ఎంపీల పరిధిలో మూసీ పరివాహక ప్రాంతం ఉన్నందున వాళ్లను కూడా సభకు ఆహ్వానిస్తామన్నారు. ఈ సమావేశాలకు రావాలని ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్, నాటి మున్సిపల్ మంత్రి కేటీఆర్‌లకు ఆహ్వానం పలికారు. మూసీ పునరుజ్జీవంపై ప్రతిపక్షాలకు ఎలాంటి అనుమానాలున్నా నోట్ రూపంలో ప్రశ్నావళి పంపితే.. వారి ప్రతి సందేహాన్ని రాతపూర్వకంగా తీరుస్తామని తేల్చి చెప్పారు. ఈనెల 19వ తేదీలోపు అనుమానాలను పంపాలని కేసీఆర్, కిషన్ రెడ్డి, ఒవైసీలతోపాటు కమ్యూనిస్టు పార్టీలకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులు కూడా సలహా సూచనలను రాతపూర్వకంగా ఇవ్వాలని కోరారు. వారి స్పందన ఆధారంగా యాక్షన్ ప్లాన్ రూపొందిస్తానని, తక్షణం శాసన సభ సమావేశాలు ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఒక్క రోజు వృథా చేసినా నష్టమని, దానివల్ల పేదలకు ఎంతో కష్టమని అన్నారు. విపక్షాలతో సమావేశాలను ఏర్పాటు చేసి ఏకాభిప్రాయం తీసుకురావాలని ఇప్పటికే డిప్యూటీ సీఎంను కోరానన్నారు. దీనిపై మీడియా ఎడిటర్లతోనూ చర్చిస్తామన్నారు. పర్యావరణవేత్తలతో చర్చించేందుకు మంత్రివర్గ ఉప సంఘాలను ఏర్పాటు చేస్తామన్నారు.

**ఇప్పటి వరకూ ఖర్చు 141 కోట్లే!**

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు కోసం ఇప్పటి వరకు రూ.141 కోట్లు మాత్రమే ఖర్చు చేశామని సీఎం రేవంత్ తెలిపారు. కానీ, కొందరు ఎక్కడి నుంచో లక్షన్నర కోట్ల లెక్కలు తెచ్చారని, బహుశా కాళేశ్వరంలో ఆ పదం వాడి వాడి.. మూసీ విషయంలోనూ అలవాటుగా వాడేస్తున్నారని ఎద్దేవా చేశారు.

**గ్లోబల్ కంపెనీలతో కన్సార్షియం**

మూసీ పునరుజ్జీవానికి ప్రపంచంలోని ఐదు కంపెనీల (మెయిన్ హార్ట్ గ్రూప్, రియోస్, కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్, ఝా, సోమ్)ను ఒకే వేదిక మీదకు తీసుకొచ్చామని, అన్ని అంశాలను పరిశీలించి ఏడాదిన్నరలో వారు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) ఇస్తారని, ఆ తర్వాతే ఖర్చు తేలుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. "ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఇలాంటి ప్రాజెక్టుల్లో పాల్గొన్న ఐదు కంపెనీలను ఎంపిక చేసి, వాటిని ఒక కన్సార్షియంగా ఏర్పాటు చేశాం. ఆరున్నర ఏళ్లపాటు ప్రాజె క్టులో ఇది భాగస్వామిగా ఉంటుంది. ఏడాదిన్నరలో డీపీఆర్ ఇస్తుంది. అందులో పునరుజ్జీవ ప్రణాళిక, నిధుల అంచనా, ఆర్థిక వనరుల కూర్పు, పెట్టుబడుల సేకరణ, లాభనష్టాలు వంటి అంశాలన్నీ పొందుపరుస్తుంది. గ్లోబల్ ఏజెన్సీలతో సంప్రదింపులు, సదస్సులు, సమావేశాల నిర్వహణ తదితర పనులన్నీ చూసుకుంటుంది. ఇందుకే కన్సార్షియానికి రూ.141 కోట్లు కేటాయించాం. అంతకుమించి ఐదు పైసలు కూడా అదనంగా ఖర్చు చేయలేదు" అని వివరించారు. కన్సార్షియంలో ఉన్న కంపెనీలకు స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ (సర్దార్ వల్లభాయ్ పటేల్), సమతామూర్తి (ముచ్చింతల్) విగ్రహాలు నిర్మించిన అనుభవం ఉందని, బుర్జ్ ఖలీఫా నిర్మాణంలో భాగమైన సంస్థ కూడా భాగస్వామి అని చెప్పారు. కానీ, పాకిస్థాన్‌కు చెందిన కంపెనీ అంటూ మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం కొందరు చేస్తున్నారని మండిపడ్డారు.

**మూసీలో 3 నెలలు ఉండండి, అద్దె నేను కడతా**

మూసీ ప్రక్షాళన ద్వారా ప్రజలకు మెరుగైన జీవితం అందించాలని తాము చూస్తుంటే కొందరు విష ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. "యూట్యూబ్‌లు పెట్టి విష ప్రచారం చేస్తే చాలు అధికారంలోకి వస్తామని ఒకాయనకు ఎవరో చెప్పారట. దాంతో మెదడంతా విషం నింపుకొని సుందరీకరణ అంటూ ప్రచారం చేస్తున్నారు. అధికారం కోల్పోయిన అసహనంతో మాట్లాడుతున్నారు. మేం చేస్తున్నది దుబాయ్‌లో నెత్తి మీద జుట్టు నాట్లేయించుకునే సుందరీకరణ కాదు. మూసీలో ఒక్క ఇంటిని కూడా కూల్చనీయమని, బుల్డోజర్లకు అడ్డం పడతమని కొందరు లీడర్లు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. అదే మూసీ రివర్ బెడ్‌లోని ఇళ్లలో నివాసం ఉండాలని వాళ్లను నేను కోరుతున్నాను. కేటీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్‌కు సవాల్ విసురుతున్నా. నిర్వాసితులు ఖాళీ చేసి పోయిన ఇళ్లు రెడీగా ఉన్నాయి. వాటిలో ఓ మూడు నెలలు ఉండండి. రెంట్ నేను కడతా. మీకు ఫుడ్ కూడా ఏర్పాటు చేస్తా. మీరు ఉండి మంచిగుందంటే అప్పుడు పేదలు కూడా వచ్చి ఉంటారు. అప్పుడు తేలుద్దాం" అంటూ సీఎం రేవంత్ సవాల్ విసిరారు. అక్కడ బాగుందని అప్పుడు వాళ్లు చెబితే ప్రాజెక్టును రద్దు చేస్తానని, ఇప్పటి వరకు అయిన ఖర్చును తానే భరిస్తానని అన్నారు.

**అందరికీ నచ్చిన రీతిలో ప్యాకేజీ**

మూసీలో ఇప్పటి వరకు ఒక్క ఇంటిని కూడా ప్రభుత్వం బలవంతంగా కూల్చలేదని, డబుల్ బెడ్‌రూం ఇల్లు తీసుకుని వెళ్లిన లబ్ధిదారులే స్వచ్ఛందంగా వాటిని ఖాళీ చేయడమే కాకుండా ఆ ఇళ్లను కూలగొట్టారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటి వరకూ ఒక్క ఇటుకను కూడా ప్రభుత్వం తీయలేదని, హైడ్రా అటువైపు కన్నెత్తి చూడలేదని వివరించారు. రివర్ బెడ్‌లో 1600, బఫర్ జోన్‌లో మరో 10 వేల ఇళ్లు ఉన్నాయి. అందరికీ నచ్చిన రీతిలో ప్యాకేజీ మాట్లాడి మెరుగైన జీవనం కల్పిస్తాం. పేదలకు కలిగే నష్టం, కష్టాన్ని పరిగణనలోకి తీసుకుని, వారిని అక్కున చేర్చుకుని అన్ని విధాలుగా ఆదుకుంటాం. శాశ్వత నిర్మాణాలు ఉన్న వారిలో ఎవరు ఎంత నష్టపోతున్నారనే దానిని అంచనా వేసి, వారిని సంప్రదించి, వివరాలను సేకరించి ఆ స్థాయిలోనే న్యాయం చేస్తాం. ఈ విషయంలో ప్రభుత్వం విచక్షణతో ఉంది. ఆదుకోవాలనే తాపత్రయం ఉంది" అని వివరించారు. మూసీ పునరుజ్జీవానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వాటిని ఎలా మొదలు పెట్టాలనే కార్యాచరణను ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ, మజ్లిసతోపాటు మీడియా కూడా ఇవ్వాలని కోరారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in


## సంపాదకీయం

# కయ్యానికి కాలుదువ్వుతున్న కెనడా

కెనడా ప్రధాని ఓవరాక్షన్ రాను రానూ మితిమీరుతోంది. భారత్‌తో కయ్యం కోసం కాచుక్కుచ్చున్నట్లు కనిపిస్తుంది. తమ దేశానికి వలసొచ్చిన తీవ్రవాది కోసం దేశ భవిష్యత్తునే పణంగా పెడుతున్నాడు. కెనడాలోని సిక్కుల ఓట్ల కోసం సిగ్గు లేకుండా భారత్‌తో దౌత్య సంబంధాలను దెబ్బతీస్తున్నాడు. తమ దేశంలో జరిగిన ఓ తీవ్రవాది హత్యకు ఇటీవల భారత్‌ను నిందించిన ట్రూడో.. ఇప్పుడు, భారత్‌లో జరిగిన హత్యకు కారణమైన బిష్ణోయ్ ముఠాతో కలిసి భారత్ ఏజెంట్లు పనిచేస్తున్నాయని ఆరోపించాడు. ఈ ముఠాతో కెనడాలో హత్యలు చేయిస్తున్నారంటూ నోరు పారేసుకున్నాడు. ఏ దేశమైనా మరో దేశ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చాలంటే ఒక అంతర్జాతీయ కారణం ఉండాలి. లేదంటే, అది తమ దేశంపై ఏదైనా ప్రభావం చూపుతుండాలి. అదీకాదూ అంటే, మానవహక్కుల ఉల్లంఘన వంటి వ్యవహారాల్లో కలుగుజేసుకోవచ్చు.. ఓ సలహా ఇవ్వొచ్చు, అభిప్రాయం వ్యక్తీకరించొచ్చు. అలాకాదని, కేవలం వారి రాజకీయ లాభాల కోసం మరో దేశంపై బురద చల్లాలనుకోవడం అవివేకమే అవుతుంది. కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ఇదే చేస్తున్నాడు. అమెరికా, చైనాలు సైతం భారత్ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తుంటారు. అలాంటిది కెనడా లాంటి కంట్రీలకు అంత తలపొగరు ఉండటం కాస్త ఆశ్యర్యం కలుగజేస్తుంది. అయినా, కెనడా కయ్యం కావలి అనేటట్లే వ్యవహరిస్తోంది. భారత ప్రభుత్వంపై కెనడా తాజాగా మరోసారి ఆరోపణలు చేసింది.

కెనడా గడ్డపై జరుగుతున్న తీవ్రమైన నేరపూరిత చర్యల్లో భారత్‌కు ప్రత్యక్ష ప్రమేయం ఉందని ఆరోపించింది. అయితే, కెనడా అధికారులు, తాము చేసిన ఆరోపణలకు సంబంధించి ఎలాంటి సాక్ష్యాలను చూపించలేదు. కెనడాలో ఖలిస్థాన్ అనుకూల అంశాలను లక్ష్యంగా చేసుకోవడానికి, లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో కలిసి భారత్ ఏజెంట్లు పనిచేస్తున్నారని కెనడా ఆరోపించింది.యాదృచ్ఛికంగా.. అక్టోబర్ 12న ముంబైలో జరిగిన ఎన్సీపీ నేత బాబా సిద్ధిక్ హత్యలో లారెన్స్ బిష్ణోయ్‌కు ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు ఉన్న సమయంలో.. కెనడా వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య గ్యాప్ మరింత పెరగడానికి కారణం అయ్యాయి. అక్టోబర్ 14 అర్ధరాత్రి ప్రెస్‌తో మాట్లాడిన రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ అధికారులు భారత్‌ను నిందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఏడాది కెనడాలో హత్యకు గురైన ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యకు సంబంధించిన దర్యాప్తు వివరాలను ఈ ప్రెస్‌మీట్‌లో పంచుకున్నారు. దీనితో, పాటు ఇతర సంబంధిత కేసుల్లోనూ భారత ఏజెంట్లు ప్రమేయం ఉందని వెల్లడించారు. కెనడాలో హత్యలు, హింసాత్మక చర్యలకు భారత ప్రభుత్వం హస్తం ఉందని అన్నారు. నిజ్జర్ హత్యలో అనుమానితుల జాబితాలో కెనడాలోని భారత్ హైకమిషనర్ సంజయ్ వర్మ, ఇతర దౌత్యవేత్తల పేర్లను చేర్చారు. అలాగే, కెనడాతో పాటు విదేశాల్లోని పలు సంస్థలను భారత ప్రభుత్వ ఏజెంట్లు సమాచార సేకరణకు ఉపయోగించుకుంటున్నారని కెనడా ఆరోపించింది. కొందరు వ్యక్తులు, సంస్థలను భారత ప్రభుత్వంతో కలిసి పని చేయమని ఒత్తిడి చేసి, బెదిరిస్తున్నారనీ.. ఇక, సేకరించిన సమాచారం ఆధారంగా కెనడాలోని సౌత్ ఏషియా కమ్యూనిటీ సభ్యులను లక్ష్యంగా చేసుకోవడానికి భారత ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ ప్రకటించింది. 2022 జూన్ నెలలో, సింగర్ సిద్ధూ మూస్ వాలా హత్య తర్వాత పంజాబ్‌లో హింసాత్మక నేరాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌స్టర్ల ప్రమేయంపై కెనడాను భారత హైకమిషన్ అప్రమత్తం చేసింది. మూస్ వాలా హత్యకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బాధ్యత వహించగా? ఉత్తర భారతదేశంలో క్రైమ్ చేస్తున్న బిష్ణోయ్ ముఠా, ప్రధానంగా కెనడాలో దాని ఉనికికి సంబంధించి భారత్ కెనడాను అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో.. తాజా ప్రెస్‌మీట్‌లో దీనిపై ప్రశ్నోత్తరాలు నడిచాయి. సిక్కు సంఘంలోని సభ్యులను భారతీయ ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నారా అని కెనడా పోలీస్ అధికారులను జర్నలిస్టులు అడిగారు. దీనికి, రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ బ్రిగిట్టే గౌవిన్ మాట్లాడుతూ, దక్షిణాసియా సమాజాన్ని ఈ భారత్ ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నాయని.. ప్రత్యేకంగా కెనడాలోని ఖలిస్తానీ అనుకూల అంశాలను లక్ష్యంగా చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

వ్యవస్థీకృత నేరాలు చేస్తున్న బిష్ణోయ్ గ్రూప్‌కు భారత ప్రభుత్వ ఏజెంట్లతో లింక్ ఉందని మేము నమ్ముతున్నామంటూ గౌవిన్ వెల్లడించారు. కెనడాలో అతిపెద్ద తీవ్రవాద దాడికి కారణమైన ఖలిస్తానీ ఉగ్రవాదులకు కెనడా ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని భారత్ కూడా ఆరోపిస్తోంది. 1985లో ఎయిర్ ఇండియా ఫ్లైట్-182పై బాంబు దాడిలో 329 మంది మరణించారు. అప్పటి నుండీ భారతదేశాన్ని నిందించడానికి, కెనడాలో భారత్ ప్రతిష్టకు భగం కలిగించడానికి ఖలిస్తానీలు పదేపదే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. సిక్కు వేర్పాటు వాదులైన ఖలిస్థానీ తీవ్రవాదులు చేసే వ్యవస్థీకృత నేరాలతో సంబంధాలున్న వ్యక్తులకు కెనడా రక్షణ కల్పించడపై భారత్ దశాబ్దాలుగా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలోనే, ఈ ఏడాది మేలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్.. నిజ్జర్ హత్యతో సంబంధం ఉన్న ముగ్గురు భారతీయులను అరెస్టు చేసిన తర్వాత కెనడా ఇమ్మిగ్రేషన్ విధానాన్ని విమర్శించారు. పంజాబ్ నుండి వ్యవస్థీకృత నేరాలతో లింక్‌లు ఉన్న చాలా మంది ఖలిస్థానీ తీవ్రవాదులను కెనడా స్వాగతిస్తుందనీ ఆరోపించారు. వీళ్లు భారతదేశంలో వాంటెడ్ క్రిమినల్స్ అనీ.. మీరు వారికి వీసాలు ఇచ్చారని కెనడా ప్రభుత్వాన్ని విమర్శించారు. కాగా, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిక్ హత్య జరిగిన రెండు రోజులకే బిష్ణోయ్ ముఠా సభ్యులతో భారతీయ ఏజెంట్లు కుమ్మక్కయ్యారని కెనడా ఆరోపించింది. ఇక, రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ వ్యాఖ్యల తర్వాత, కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో మీడియాను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కేసుపై భారత ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఎన్నిసార్లు అభ్యర్థించినప్పటికీ భారత్ సహకరించట్లేదని పేర్కొన్నారు. అయితే, ఎలాంటి ఆధారాలు చూపకుండా నిరాధార ఆరోపణలు చేసినందుకు భారత ప్రభుత్వం కెనడాపై తీవ్రంగా మండిపడుతోంది.

అక్టోబర్ 14న భారత హైకమిషనర్‌పై కెనడా అధికారులు ఆరోపణలు చేసిన తర్వాత, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఘాటైన ప్రకటనను విడుదల చేసింది. కెనడా ప్రధాని ట్రూడో ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నట్లు పేర్కొంది. దీనికి నిరసనగా, ఆరుగురు కెనడియన్ దౌత్యవేత్తలను బహిష్కరించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే, కెనడాలోని తమ హైకమిషనర్ సంజయ్ వర్మతో పాటు, మరికొందరు దౌత్యవేత్తలను కాల్ బ్యాక్ చేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. అయితే, భారత్ ఈ ప్రకటన చేసిన కొన్ని గంటల తర్వాత కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో స్పందించారు. ఆరుగురు భారత దౌత్యవేత్తలను తామే బహిష్కరించామని ఆయన చెప్పారు. నిజ్జర్ హత్య కేసులో భారత ప్రభుత్వం సహకరించకపోవడమే ఇందుకు కారణమని ట్రూడో అన్నారు.

# జగన్‌ను ఇరికిస్తున్న సజ్జల

**విజయవాడ-సూర్య వాస్తవం**



ఏపీలో వైసీపీ అధికారంలో ఉండగా సకల శాఖ మంత్రిగా పేరు తెచ్చుకున్న పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డికి అధికారం కోల్పోయాక మాత్రం చుక్కలు కనిపిస్తున్నాయంట. ప్రభుత్వ సలహాదారుగా ఉన్నప్పుడు ఆయన అన్నీ తానే అన్నట్లు వ్యవహరించారు. అప్పట్లో ఏపీలో రెండు ప్రధాన రాజకీయ దాడులు, సినీ నటి కాదంబరీ జెత్వానీ కేసులు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. వాటిలో సజ్జల పాత్రపై విచారణ కొనసాగుతుంది . ఆ క్రమంలో ఆయన సన్నిహితుల దగ్గర తన బాధలు చెప్పుకుంటూ తెగ బాధ పడిపోతున్నారంట.ఏపీలో రెండు ప్రధాన రాజకీయ దాడులు, సినీ నటి కాదంబరీ జెత్వానీ కేసులు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై సమగ్ర విచారణ అవసరమని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వాటిని సీఐడీ కు బదిలీ చేసింది. కేసుల్లో నిందితులుగా ఉన్న వారు పరారీలో ఉండటంతో వారు దేశం దాటకుండా లుక్‌ఔట్ నోటీసులు జారీ చేసింది.ముఖ్యంగా టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి , సినీ నటి కాదంబరి జెత్వానీ కేసుల్లో గత ప్రభుత్వంలో సలహాదారుగా చక్రం తిప్పిన వైసీపీ ప్రధాన కార్యదర్శ సజ్జల రామకృష్ణారెడ్డి పాత్రపై పోలీసులు ఇప్పటికే దర్యాప్తు చేస్తున్నారు. దానిపై ఆయన హైకోర్టును కూడా ఆశ్రయించారు.. అయితే తాజాగా ప్రభుత్వం ఈ కేసును సీఐడీకి బదలాయించింది. దీంతో పోలీసులు మరింత అలర్ట్ అయ్యారు. ఆ క్రమంలో ఢిల్లీ ఎయిర్ పోర్టులో కనిపించిన సజ్జల రామకృష్ణారెడ్డికి పోలీసులు షాకిచ్చారంట. ఆయనపై లుక్ అవుట్ నోటీసు ఉందని, విదేశాలకు ఆయన వెళ్లే అవకాశం లేదని చెప్పారంట . దీంతో ఆయన తాను విదేశాలకు వెళ్లడం లేదని , హైదరాబాద్ కు వెళ్తున్నట్లు వారికి వివరించి ఫ్లైట్ ఎక్కాల్సి వచ్చిందంట.టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో సజ్జలతో పాటు వైసీపీ నేతలు దేవినేని అవినాష్, నందిగం సురేశ్,లేళ్ల అప్పిరెడ్డితో పాటు పలువురికి గతంలోనే పోలీసులు నోటీసులు పంపారు . వీరిలో నందిగం సురేశ్‌ను అరెస్టు కూడా చేశారు. అయితే వారంతా హైకోర్టులో ముందస్తు బెయిల్ కు పిటిషన్లు వేసినా కొందరికి మాత్రమే ఊరట లభించింది. ఇందులో సజ్జలపైనా కఠిన చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో పోలీసులు ఆయన్ను అరెస్టు చేయలేదని తెలుస్తోంది.ఆ క్రమంలో సజ్జల తనను కలిసిన వారి దగ్గర తెగ ఇదైపోతున్నారంట . తాను ఏమన్నా మంత్రిగా పనిచేసానా, ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నానా.. కేవలం సలహాదారుగా నియమిస్తే ఆ పని చేసుకున్నానని.. ఇప్పుడు అన్ని కేసులు తనకు చుట్టుకుంటున్నాయని వాపోతున్నారంట.

ప్రభుత్వ సలహాదారుగా జగన్ ఆదేశించిన అంశాలపై మీడియా ముందుకొచ్చి మాట్లాడేవాడినని, అంతే కాని విధాన నిర్ణయాలు, పార్టీ నేతల వ్యవహారాలతో తనకు సంబంధం ఏముందని ఫీల్ అవుతున్నారంటవాస్తవానికి జర్నలిస్ట్ బేక్ గ్రౌండ్ ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి గత ప్రభుత్వ హాయంలో జగన్ తర్వాత జగన్ స్థాయిలో ఫోకస్ అయ్యారు . జగన్ తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక సజ్జల పాత్ర ఉండేదంటారు . ప్రతి మంత్రిత్వ శాఖకు సంబంధించి ఆయనే ప్రెస్ మీట్ పెడుతుండేవారు . ప్రభుత్వంతో పాటు పార్టీ నిర్ణయాల్లో ఆయన ప్రమేయం ఉండేదంట. ఆఖరికి మొన్నటి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో కూడా సజ్జల మాటే చెల్లుబాటైందన్న టాక్ ఉంది .నటి కాదంబరి జత్వానీ కేసులో తెర వెనుక కథంతా నడిపించింది సజ్జలే అన్న ఆరోపణలున్నాయి. ఆ కేసులో ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ లు అడ్డంగా బుక్కైపోయారు. పోలీసులు సాంకేతిక ఆధారాలను సేకరించి మరీ వారి చుట్టూ ఉచ్చు బిగిస్తున్నారు. జత్వానీని అరెస్టు చేసి, ముంబై నుంచీ తీసుకురావడం వరకూ ఐపీఎస్ అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, కాంతిరాణాతాతా, విశాల్ గున్నీలు.. పోలీసుల్లా కాకుండా ప్రొఫెషనల్ కిడ్నాపర్లుగా వ్యవహరించారని తేలింది. విశాల్ గున్నీ ఇచ్చిన వాంగ్మూలంతో.. ఆ కథంతా నడిపించింది సకల శాఖల మంత్రిగా చక్రం తిప్పిన సజ్జల రామకృష్ణారెడ్డి అన్నది స్పష్టమైంది.దాంతో పాటు టీడీపీ సెంట్రల్ ఆఫీసుపై దాడి, చంద్రబాబు నివాసంపై దాడి కేసుల్లో సజ్జల పాత్రపై విచారణ కొనసాగుతుంది. ఆ క్రమంలో ఆయన విదేశాలకు పారిపోకుండా లుక్‌అవుట్ నోటీసు జారీ అయిందంటున్నారు. ఆ విషయం బయటకు పొక్కకపోయినా.. ఢిల్లీలో పోలీసులు అడ్డుకున్నారని, ప్రభుత్వం వైసీపీ వారిని అన్యాయం వేధిస్తుందని వైసీపీ మీడియా ఆరోపించడంతో సజ్జలకు లుక్ అవుట్ నోటీసు జారీ అయిన విషయం వెలుగు చూసింది. ఇప్పుడు దానిపై కూడా ఆయన తెగ బాధ పడిపోతున్నారంట. సొంత మీడియానే తనను బదనాం చేసిందని కనిపించిన ప్రతివారి దగ్గర గోడు వెల్లబోసుకున్నారంట. ఆయన్ని కలిసి వచ్చిన వైసీపీ నేతలు ఇవ్వన్ని ముచ్చటించుకుంటూ సజ్జలపై తెగ జాలి పడిపోతున్నారిప్పుడు. చేసుకున్నోడికి చేసుకున్నంత అంటారు ఇదేనేమో.

# మంత్రి ఆదేశాలు బేఖాతర్

## రవాణా శాఖలో రగడ...

**విజయవాడ-సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతుల వ్యవహారంలో వివాదం కొనసాగుతుండగానే రవాణా శాఖ కమిషనర్ గత నెలలో జారీ చేసిన ఉత్తర్వులు వివాదాస్పదంగా మారాయి. ముఖ్యమంత్రి స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిన సున్నితమైన అంశంలో కమిషనర్ ఏకపక్ష నిర్ణయంతో ప్రభుత్వ ఉద్యోగుల్లో కలకలం రేగింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్ల విషయంలో ఇప్పటికే వివాదం నడుస్తోంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఈ విషయంలో కమిటీ రిపోర్ట్‌కు అమోద ముద్ర వేసేందుకు జరిగిన ప్రయత్నాలు ఎన్నికల సంఘం జోక్యంతో ఆగిపోయాయి. పదోన్నతుల్లో రిజర్వేషన్ల అంశాన్ని పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ ఆఫీసర్స్ కమిటీని నియమించింది. ఈ కమిటీ తుది నివేదికను సమర్పించాల్సి ఉంది.పదోన్నతుల్లో జరుగుతున్న ఇబ్బందులపై ఎస్సీ ఎస్టీ సంఘాలు పెద్ద ఎత్తున అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ అభ్యంతరాలు, అభ్యర్థనలను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశాయి. రిజర్వేషన్ల విషయంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఇచ్చిన ఉత్తర్వులను రాష్ట్రంలోని అన్నిప్రభుత్వ శాఖలు విధిగా అమలు చేయాల్సి ఉంటుంది.ఈ క్రమంలో రవాణా శాఖలో ఉద్యోగులకు సొంతంగా విధి విధానాలు రూపొందిస్తూ కొత్త పాలసీని



ప్రవేశపెట్టడం వివాదాస్పదంగా మారింది. కోర్ట్ కేసులను సైతం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా మాత్రమే పరిష్కరించాల్సి ఉన్నా ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా, జాయింట్ కమిషనర్ రమణశ్రీ కొత్త పాలసీని రూపొందించాలని ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఈ వివాదం సిఎంఓకు చేరిది. ఆ తర్వాత ఆగమేఘాలపై సీనియారిటీ ఖరారు చేస్తూ అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ కావడంతో వివాదం తలెత్తింది. ఈ మొత్తం వ్యవహారంలో మంత్రికి తెలియకుండా, కనీస సమాచారం ఇవ్వకుండా ఉత్తర్వులు జారీ చేయడంతో ఉద్యోగులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది.ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆదేశాలపై రవాణా మంత్రి వివరణ కోరే ప్రయత్నం చేసినా కమిషనర్ సహకరిచకపోవడం, ఆ శాఖ కార్యదర్శి పట్టనట్టు వ్యవహరించడంతె వివాదం తీవ్రమైంది. జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ బదిలీను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో మంత్రి తన పదవికి రాజీనామా చేస్తానని కమిషనర్‌ను హెచ్చరించినట్టు ఉద్యోగులు చెబుతున్నారు. ప్రభుత్వానికి నష్టం కలిగించేలా ఉద్యోగు?ల వివాదంలో ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్నారని అన్ని శాఖలకు ఉమ్మడి పాలసీ ఏర్పాటు చేయాల్సి ఉండగా రవాణా శాఖలో ప్రత్యేక నిబంధనలు ఏర్పాటు చేయడాన్ని తప్పు పడుతున్నారు.ఐఏఎస్ ఆఫీసర్స్ కమిటీ నివేదిక పెండింగ్ లో ఉండగానే క్యాచ్ అప్ రూల్ ని అమలు చేస్తూ వివిధ క్యాడర్ లలో సీనియారిటీని రివైజ్ చేస్తున్నారని ఉద్యోగ సంఘాలు సిఎంఓ కార్యదర్శులకు ఫిర్యాదు చేశాయి. ముఖ్యమంత్రి కార్యదర్శుల సమస్యను వివరించినా, కమిషనర్ ఖాతరు చేయడం లేదని ఆరోపిస్తున్నారు. రవాణా శాఖలో అన్ని క్యాడర్ లలో సీనియారిటీ ని రివైజ్ చేస్తూ దసరా పండుగ రోజు ఉత్తర్వులు జారీ చేయడంపై మండి పడుతున్నానారు.సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఇచ్చిన ఉత్తర్వులు పాటించడం తప్ప కమిషనర్ కు స్వయంగా నిర్ణయం తీసుకునే అధికారాలు లేవని చెప్పినా, తనకు లేని అధికారాలను ఆపాదించుకుని ఆదేశాలు జారీ చేస్తున్నారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌పై చర్యలు తీసుకోకపోతే చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిస్తామని ఎస్సీ ఎస్టీ ఉద్యోగ, దళిత సంఘాలు ప్రకటించాయి

# తిరుపతిలోనే స్కిల్ యూనివర్శిటీ

**తిరుపతి-సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ యువత కోసం చంద్రబాబు ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేయబోతోంది. ఈ వర్శిటీనీ రాష్ట్రంలోని ఏ జిల్లాలో ఏర్పాటు చేస్తే బావుంటుందనే కసరత్తు చేస్తోంది. అయితే స్కిల్ యూనివర్శిటీని తిరుపతిలో ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. తిరుపతి జల్లా ఏర్పేడు మండలం కొబాక దగ్గర 50 ఎకరాల స్థలంలో వర్శిటీని ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నారట. అలాగే ఈ యూనివర్శిటీకి వర్సిటీకి ఛైర్మన్‌గా వ్యాపారవేత్తలను నియమించాలనే ఆలోచనలో ఉన్నారట.గత ప్రభుత్వం స్కిల్ వర్సిటీ కోసం 50 ఎకరాలు కేటాయించింది.. కానీ అక్కడ ఎలాంటి నిర్మాణాలూ జరగలేదు. అందుకే ఏర్పేడు దగ్గర భూములు అందుబాటులో ఉండటంతో.. అక్కడ ఏర్పాటు చేయాలని నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ నిర్ణయించినట్ల తెలుస్తోంది. ఈ స్కిల్ వర్శిటీకి ప్రముఖ వ్యాపారవేత్తలను ఛైర్మన్, కో ఛైర్మన్‌లుగా నియమిస్తే ఉపయోగకరంగా



ఉంటుందని.. పరిశ్రమల ద్వారా విద్యా ప్రణాళిక రూపకల్పన, యువతకు అవసరమైన శిక్షణ అందించాలని ఆలోచన చేస్తున్నారట. ఈ స్కిల్ యూనివర్శిటీలకు అనుబంధంగా.. ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి ఒకటి చొప్పున స్కిల్ కాలేజీలను కూడా అనుసంధానం చేయాలని భావిస్తున్నారు. ఈ వర్శిటీ, అనుబంధ కాలేజీల ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ, చదువుకుంటున్న యువతకు శిక్షణ ఇవ్వనున్నారు.ఈ స్కిల్ యూనివర్శిటీ ద్వారా.. రాష్ట్రంలో మెగా పరిశ్రమల సొంత క్యాంపస్‌లు, మధ్యతరహా, చిన్న పరిశ్రమల నైపుణ్య శిక్షణ కేంద్రాలను భారీగా పెంచాలని ఆలోచన చేస్తోంది ప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా ఈ స్కిల్ శిక్షణ కేంద్రాలు 55 వరకు ఉండగా.. వాటిని 155కు పెంచబోతున్నారు. ఆయా పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. అలాగే ఉపాధి అవకాశాలకు తగిన విధంగా కూడా శిక్షణ ఇస్తారు. అంతేకాదు ఇంటర్మీడియట్‌లోపు విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతకూ కూడా వారికి తగిన విధంగా శిక్షణ ఇవ్వనున్నారు. వీరికి ఉత్పత్తి, సేవల రంగాల్లో శిక్షణ ఇస్తారు. అలాగే రాష్ట్రంలో నైపుణ్య గణన పూర్తయ్యాకి.. ఆ నివేదకల్ని పరిశీలించనుంది.

# సూపర్ 6 హామీలకు దిక్కు లేదు .. సూపర్ 6 పాలసీలట..!

### -ఇంటికో పారిశ్రామిక వేత్తనా లేక ఇంటికో తాగుబోతునా...!

### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**అనంతపురం–సూర్య వాస్తవం:** అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుందనీ చంద్ర బాబు ప్రభుత్వ వైఖరి పై తులసి రెడ్డిఎద్దేవ చేశారు.ఉట్టి కెక్క లేనమ్మ స్వర్గానికి ఎగురుతా అన్నట్లుందనీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ 6 హామీలకు దిక్కు లేదు గానీ సూపర్ 6 పాలసీలు అమలు చేస్తారట రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తారట రూ.20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తారట,ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేస్తారట,చెవిలో పూలు పెట్టుకొని మనం నమ్మాలట! గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ 6 హామీలలో సామాజిక ఫించన్లు పంపిణీ హామీమాత్రమే అమలవుతోందన్నారు. మిగిలిన 5 హామీలు అమలు కావడం లేదు. నిరుద్యోగ భృతి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, 19- 59 సంవత్సరాల వయసు గల మహిళలకు నెలకు రూ.1500, బీసీ,యస్సీ, ఎస్టీ,ముస్లిం మైనార్టీలకు 50 ఏండ్లకే ఫించన్.ఇవన్నీ అవి అమలు కాకుండానే ఇప్పుడు సూపర్ 6 పాలసీలట, రూ.20 లక్షల ఉద్యోగాలట. ఎవరిని నమ్మించడానికి ఈ పిట్టల దొర ప్రసంగాలు?ఒక్కో ఇంటికి ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేస్తారట!ఒక్కో ఇంటికి ఒక త్రాగుబోతును తయారు చేయకుంటే అదే పదివేలన్నారు. ఇప్పటికైనా పిట్టల దొర యెచ్చులు మాని సూపర్ 6 హామీలు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందనీ తెలిపారు.

## హిందూ శ్మశాన వాటికను పరిశీలించిన టీడీపీ నాయకులు



**పామిడి- సూర్య వాస్తవం:** పామిడి పెన్నా నది ఒడ్డున ఉన్న హిందూ స్మశాన వాటిక మరియు కొండూరు రోడ్డులో ఉన్న స్మశాన వాటిక శవాలు పూడ్చడానికి లేక అన్యాక్రాంతమై ఉన్నది. కావున ఎం ఆర్ఓ, సర్వే రాధాకృష్ణని పంపి అక్కడ ఉన్న స్థలాన్ని చూసి రమ్మన్నాడు కార్యక్రమంలో బొమ్మ మోహన్ కృష్ణ హమాలీ గోపాల్ పటేల్ శ్రీనాథ్ రెడ్డి, బొల్లు వెంకటరమణారెడ్డి,చాకలి సుంకన్న, పత్రా శ్రీనివాసులు, ప్రసాద్,మంజు, శేఖర్,సితంబరి,దాసరి శ్రీనివాసులు, లక్ష్మీపతి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన హౌసింగ్ ఏఈని కలిసిన జనసేన పార్టీ నాయకులు



**పామిడి –సూర్య వాస్తవం:** గురువారం రోజున నూతన హౌసింగ్,ఏఈ,ని కలసిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సన్మానించి పామిడి పట్టణంలో ఉన్న వివిధ సమస్యలపై హౌసింగ్,ఏఈ, కి తెలియజేయడం జరిగినది అదేవిధంగా గత ప్రభుత్వంలో దిట్కో ఇల్లు పెండింగ్ ఉండడంతో శాంక్షన్ అయిన ఇండ్లు పెండింగ్ ఉండడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా స్థలాలు ఇండ్లు లేని వారినీ గుర్తించి త్వరలో వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టియాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు కొట్టాల సూర్యనారాయణ, వడ్డే రాము, నక్కల రామాంజనేయులు, వీర ప్రతాప్, నాగేంద్ర, సూర్య, శరత్, బాబు, అంజి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఖాదర్ పేటలో "పల్లె పండుగ"

**పామిడి రూరల్ –సూర్య వాస్తవం :** పల్లె పండుగ వార్షికోత్సవంలో భాగంగా పామిడి మండలం ఖాదర్ పేట గ్రామంలో గురువారం రోజున పల్లె పండగ వారోత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో తేజోష్ణ హాజరయ్యి, ఖాదర్ పేట గ్రామం నందు 5 లక్షలు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి పనులను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలోఎంపీడీవో తేజోష్ణ,ఈ ఓఆర్ డి. మరియుటిడిపి నాయకులు పామిడి సమయంకర్త ఆర్ ఆర్ రమేష్, మండల కన్వీనర్ ముసల్ రెడ్డి, సోమనాథ్ రెడ్డి,హరి స్కూల్ కమిటీ చైర్మన్, బూత్ కమిటీ మెంబర్లు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామీణ రోడ్లకు మహర్దశ



**రాప్తాడు–సూర్య వాస్తవం:** మీ గ్రామాల్లో ఏ పని చేయాలన్నది మీరే నిర్ణయించుకోండి.ప్రతి గ్రామానికి రోడ్లు వేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా రాప్తాడు మండలంలోని గొందిరెడ్డిపల్లి,పుల్లలరేవు గ్రామాల్లో పర్యటించారు. గ్రామస్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు.ముందుగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్ని నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గొందిరెడ్డిపల్లి గ్రామంలో రూ.14.50లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు భూమిపూజ చేశారు. అలాగే రూ.ఒక లక్ష సొంత నిధులతో ఏర్పాటు చేసిన హై మాస్ లైట్లను ప్రారంభించారు. అనంతరం పుల్లలరేవు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రూ.20.50లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు, రూ.6.90లక్షలతో మూడు గోకులం షెడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జయంతి రోజున గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వం ఉన్న సమయంలో రాప్తాడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి కనిపించిందన్నారు. కానీ గత ఐదేళ్లలో గ్రామాలు సమస్యల వలయంలోకి వెళ్లాయన్నారు. కనీసం చిన్న డ్రైనేజీ సమస్య కూడా తీర్చిన పాపాన పోలేదన్నారు.మళ్లీ తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాతనే గ్రామాల్లో అభివృద్ధి మొదలైందన్నారు. ముఖ్యంగా ఈ ఐదేళ్లలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, ప్రధాన రహదారి సమస్య లేకుండా చేస్తామన్నారు. గ్రామస్థులంతా ఐక్యంగా ఉండాలి అన్నారు.

మీ గ్రామంలో ఏమి పనులు చేపట్టాలన్నది మీరే నిర్ణయించుకోవాలన్నారు. ప్రస్తుతం రాప్తాడుకు రూ.25కోట్లు వచ్చాయి. ఈ పనులు పూర్తయ్యాక మరిన్ని నిధులు వస్తాయన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని స్పష్టం చేశారు.గ్రామంలో నెలకొన్న సమస్యలు, అలాగే పింఛన్లు,రేషన్ కార్డులు,ఇళ్ల స్థలాలు వంటివి ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఇన్చార్జి ధర్మవరపు మురళి ఎంపీడీవో విజయలక్ష్మి కన్వీనర్ పంపు కొండప్ప కార్యదర్శి శ్రీనివాసులు సర్పంచ్ మిడతల సీనయ్య ఎంపీటీసీ జాఫర్ ఖాన్ వాటర్ షెడ్ చైర్మన్ మల్లికార్జున సోషల్ మీడియా ఉజ్జనేశ్వర్ పుల్లలరేవు సాయినాథ్ తెలుగు రైతు గోపాల్ నారాయణస్వామి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకుల డిమాండ్‌ను పార్లమెంట్‌లో వినిపించాలి





**రాప్తాడు–సూర్య వాస్తవం:** వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టాలని,ఈ విషయంలో జిల్లా ఎంపీలు చొరవ తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం నగరంలోని బల్లా కన్వెన్షన్ హాల్లో గురువారం వాల్మీకి మహర్షి రాష్ట్ర స్థాయి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు,అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో నేను, కాల్వ శ్రీనివాసులు మంత్రులుగా ఉన్నప్పుడు జిల్లాలోని మెజార్టీ జనాభా ఉన్న బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన కూడా ఆ రోజు సానుకూలంగా స్పందించి అసెంబ్లీలో తీర్మానం చేశారన్నారు. కానీ ఈ అంశాన్ని పార్లమెంట్ కు తీసుకెళ్లి వాల్మీకుల ఆకాంక్ష నెరవేరే సమయం లొపు ప్రభుత్వం మారిందన్నారు. గత ప్రభుత్వంలో ఈ అంశంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన కులాల్లో బోయలు ఉన్నారన్నారు.వారి కోసం ఉమ్మడి జిల్లా ఎంపీలు పార్థసారథి,అంబికా లక్ష్మీనారాయణ చొరవ తీసుకుని పార్లమెంట్ లో ప్రస్తావించాలన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై పార్లమెంట్ లో వాల్మీకుల గళాన్ని వినిపించాలన్నారు. అనంతపురం జిల్లాలో ఈ పండుగను జరుపుకునే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.





## ఘనంగా వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలు

**అనంతపురం –సూర్య వాస్తవం:** మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలలో భాగంగా అనంతపురం నగరంలోని పవర్ ఆఫీస్ దగ్గర గురువారం ఉదయం మహర్షి వాల్మీకి విగ్రహానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత,జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్. సవిత, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే.పార్థసారథి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, రాష్ట్ర బి.సి.వెల్ఫేర్, సెక్రటరీ పోలా భాస్కర్, ఐఏఎస్,ఏపి బీసీ వెల్ఫేర్ సంచాలకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున, ఐఏఎస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,ఐ.ఏ.ఎస్, మాజీ మేయర్ ఎం.స్వరూప, మాజీ జెడ్పీ చైర్మన్ పూల నాగరాజు, వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతి ఉత్సవాలలో పామిడి వీరా



**పామిడి –సూర్యవాస్తవం:**గుంతకల్లు నియోజకవర్గం గురువారం పామిడి పట్టణంలో మండల వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలలో, ఊరేగింపు కార్యక్రమం పాల్గొన్నారు. ఏడిసిసి, బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామాజినేయులు, వాల్మీకి మండల అధ్యక్షులు ఈశ్వరయ్య ,బండి శివ, బోయ రామాంజినేయులు, నల్లప్ప, లింగామయ్య, గుంతకల్లు నియోజకవర్గం పామిడి వాల్మీకి సోదరులందరూ కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి చేసిన బోధనలు ఇప్పటి సమాజానికి చాలా అవసరం

### -జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైం –సూర్య వాస్తవం:** వాల్మీకి మహర్షి చేసిన బోధనలు ఇప్పటి సమాజానికి చాలా అవసరమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. తండ్రీ కొడుకుల బంధం, అన్నదమ్ముల అనుబంధం, భార్యా భర్తల అనురాగాలను వాల్మీకి మహర్షి రామాయణంలో వర్ణించిన తీరు అద్వితీయమని పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నాడు ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. రామాయణం శ్రీరాముల వారి చరిత్రను తెలియజేయడంతో పాటు పరిపూర్ణమైన మానవ జీవితానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఆయన ఆదర్శాలను మార్గదర్శకాలుగా చేసుకుని జీవిద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ జి.మునిరాజ, ఎస్బీ సి.ఐ లు ధరణీ కిశోర్, క్రాంతికుమార్, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, మధు, జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఓ శంకర్, సూపరింటెండెంట్లు ప్రసాద్, సావిత్రమ్మ, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**పామిడి –సూర్య వాస్తవం:** గుంతకల్లు పట్టణం గురువారం రోజు వాల్మీకి జయంతి సందర్భంగా కేశప్ప ఆధ్వర్యంలో పాత గుంతకల్లు వాల్మీకి సర్కిల్ కూడలిలో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి, యాళ్లప్ప ఆధ్వర్యంలో సత్యనారాయణ పేట మార్కెట్ లో ఉన్న విగ్రహనికి పూలమాలవేసి నివాళులర్పించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను బోధించే రామాయణ మహా కావ్యాన్ని లిఖించి అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి సోదరులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమహనీయుడిని స్మరించుకుంటు ఆ మహర్షి అడుగు జాడల్లో నడవాలని ప్రజలను మరియు వాల్మీకి, సోదరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పవన్ గౌడ్, కేశప్ప, సుంకన్న, ముక్కన్న రామాంజనేయులు,గిడ్డయ్య,శ్రీనివాసులు,సురేంద్ర, శివయ్య, ఉదడాల శివ, ఉదయ్ కిరణ్, వాల్మీకి కులస్తులు, టీడీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# వెండర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయండి

**-ఉపాధి హామీ లక్ష్యాలను చేరుకోండి**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల -సూర్య వాస్తవం :** పల్లె పండుగలో శంకుస్థాపన సిసి రోడ్లకు వెండర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓలు, మండల ఇంజనీర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జనార్ధన్ రావు, హౌసింగ్ ఈఈ హరిహర గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పల్లె పండుగలో శంకుస్థాపన చేసిన 1026 సీసీ రోడ్లకు వర్క్ ఐడి వారీగా వెండర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈనెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని ఎంపీడీఓ, మండల ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. మండలానికి 1000 చొప్పున సోక్ పిట్స్, ఎగువ ప్రాంతాల్లో ఫారం ఫాండ్స్, వందరోజుల పని దినాలు, గోకులం షెడ్లు, రూఫ్ వాటర్ స్ట్రక్చర్ నిర్మాణాలు, నర్సరీలు, పల్లె వనాల పనులకు




ప్రతిపాదనలు సమర్పించి పరిపాలన ఉత్తర్వులు పొందాలని కలెక్టర్ తెలిపారు. వచ్చేవారం నుంచి సంబంధిత అంశాలపై సమీక్షిస్తానన్నారు. లేబర్ బడ్జెట్లో గోస్పాడు, మిడుతూరు, దొర్నిపాడు, పాములపాడు మండలాల్లో ప్రగతి అధ్వానరీతిలో ఉందని వచ్చే వారానికి మెరుగు పరచకపోతే సంబంధిత ఏపీఓలను జిల్లా కేంద్రానికి పిలిపించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి హామీ లక్ష్యాలను నీరుగార్చే ఏపీవోలు జిల్లాల అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

హౌసింగ్ మాండేస్ చేయడానికి కూడా ఎందుకు ఇబ్బంది పడుతున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. వందరోజుల పని దినాల లక్ష్యంలో కూడా పాణ్యం, గోస్పాడు, చాగలమర్రి, బనగానపల్లె మండలాలు జీరో ప్రగతి చూపారని అసంతృప్తి వ్యక్తం చేశారు. మంచి వర్షాలు పడుతున్నా మొక్కల పెంపకంలో డోన్, కోయిలకుంట్ల, ప్యాపిలి మండలాలు ప్రగతి చూపడం లేదన్నారు. ఈ వారం మూడు ఫారం పాండ్స్ పూర్తి చేశారని, డోన్ లో వాటర్ టేబుల్ పెంచాల్సిన అవసరం ఉందని ఒక్కో మండలానికి 30 ఫారం పాండ్స్ చొప్పున లక్ష్యాన్ని కేటాయించాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న రూఫ్ వాటర్ హార్వెస్ట్ స్ట్రక్చర్లను 15 రోజులలో పూర్తి చేయాలని ఏపీడీలను కలెక్టర్ ఆదేశించారు. ఆత్మకూరులో 2, డోన్ లో 5, కోవెలకుంట్ల 5, నంద్యాలలో 2 రూఫ్ వాటర్ షెడ్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. అలాగే పూర్తికాని గోకులం షెడ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీడీలను ఆదేశించారు.

# ఇళ్ల నిర్మాణాల వేగాన్ని పెంచండి

**-గృహ నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు 2.19 కోట్ల రూపాయల జమ**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల- సూర్య వాస్తవం:** ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణాల పెంచి వేగాన్ని పెంచి నిర్దేశించిన లక్ష్యాల్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓలు, మండల ఇంజనీర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జనార్ధన్ రావు, హౌసింగ్ ఈఈ హరిహర గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎంపీడీఓలు, మండల ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో తిరిగి లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణాల వేగాన్ని పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారుల ఇబ్బంది తెలుసుకొని ఇసుక,



సిమెంటు ఇతర మెటీరియలలో సరఫరా లో ఉన్న ఇబ్బందులను తొలగించాలన్నారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతి కూడా అధ్వాన రీతిలో ఉందని పనితీరు మెరుగుపరచుకొని పురోగతి సాధించాలన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలలోని 850 గృహ నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు 1.94 కోట్ల రూపాయలు తమ ఖాతాల్లో జమ అయిందన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న 80 మంది లబ్ధిదారులకు 25 లక్షల రూపాయలు జమ అయినట్లు కలెక్టర్ తెలిపారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటే సంబంధిత మొత్తాలు లబ్ధిదారుల ఖాతాలలో జమ అవుతాయన్న విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. వచ్చే వారానికి మంచి పురోగతి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

# తెగుళ్లతో దెబ్బతిన్న పంట

**- కూలి ఖర్చులూ రాని వైనం**
**- మిరప పంటను తొలగిస్తున్న రైతులు**
**- ధర పతనం రైతన్నకు శోకం**

**చాగలమర్రి- సూర్య వాస్తవం:** ఆరు గాలం కష్టించి, శ్రమించే రైతులు అతివృష్టి, అనావృష్టి లేదంటే రేటు బాగోలేదనే కారణాలతో నష్ట పోతూనే ఉన్నారు. ఒకసారి ప్రకృతి ప్రకోపిస్తే, మరోసారి ధరలు పరిహాసం చేసి, మరోసారి పొలాలు వైరస్ తెగుళ్ల బారిన పడి ఏటా ఆందోళన చెందుతూనే ఉన్నారు. నియోజకవర్గంలో పచ్చి మిరప సాగు చేసిన రైతుల పరిస్థితి ప్రస్తుతం దయనీయంగా మారింది. చాగలమర్రి మండలం లో సుమారు 150 ఎకరాలలో మిర్చి పంట సాగు చేస్తున్నారు. పంట ధర చూచి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పచ్చిమిర్చి కిలో రూ. 10లు మాత్రమే ధర పలుకుతుండటంతో రైతులు పంట పొలాల్లోనే వదిలేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటల కోసం దున్నేస్తున్నారు. ఆళ్లగడ్డ నియోజక వర్గంలో దాదాపు వెయ్యి ఎకరాల్లో రైతులు పచ్చి మిర్చి సాగు చేశారు. ధర లేక ఇబ్బందులు పడుతున్నారు. గిట్టుబాటు కావడం లేదు.... ఈశ్వర్రెడ్డి, రైతు, కొత్తపల్లె గ్రామంమిరపకు మార్కెట్ లో ధర లేకపోయా. రెండు ఎకరాల్లో మిరప సాగు చేశా. ఎకరాకు రూ. 90 వేలు పెట్టుబడి పెట్టా, పంట కోతకు వచ్చే సమయంలో ధర పడిపోయింది. వచ్చిన మిరప సంపాదన





కూలీలకు రవాణా ఖర్చులకే సరిపోతున్నది. ఆలమూరు నుంచి వ్యాపారులు వచ్చి మిరపను కొనుగోలు చేస్తారు. వారు చెప్పిన ధరకే ఇవ్వాల్సి వస్తోంది. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు. రెండెకరాల్లో దున్నేశాను-గోపాల్, రైతు, డి. వనిపెంటరెండెకరాల్లో పచ్చిమిర్చి సాగు చేశాను. పంట దిగుబడి బాగా వచ్చింది. కానీ 50 కేజీల పచ్చిమిర్చి ధర రూ. 750లకు కొనుగోలు చేయడం లేదు. మిర్చి కోత కోస్తే కూలి ఖర్చులు కూడా రావడం లేదని ట్రాక్టరుతో దున్నేశాను.



## రామాయణంలోని
# మహాకావ్యాలను ఆదర్శంగా తీసుకోండి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల -సూర్య వాస్తవం:** వాల్మీకి రచించిన రామాయణ మహా కావ్యాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. గురువారం వాల్మీకి జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న మహాకవి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ముస్తఫా అహ్మద్ తదితరులు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని అందరి సమక్షంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కుటుంబం ఎలా ఉండాలి, సత్ప్రవర్తనతో ఎలా మెలగాలి, సమాజం ఒక సన్మార్గంలో నడవడానికి ఎటువంటి ఆచరణలు ఉన్నాయన్న విషయాలు రామాయణంలో చక్కగా ప్రస్ఫుటించారని వీటన్నింటినీ ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కలెక్టర్ సూచించారు. వాల్మీకి జయంతిని పురస్కరిం చుకొని







దేశమంతా రామాయణంలోని శ్లోకాలను పఠిస్తూ శోభాయాత్ర నిర్వహించుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు.

# వర్షాలకు కూలిన మట్టి మిద్దెలు



**చాగలమర్రి- సూర్య వాస్తవం :** చాగలమర్రి పట్టణం లోని నాగులకట్ట వీధి కి చెందిన జింక చిన్నహుసేన్‌వలి మట్టి మిద్దె కూలి పెను ప్రమాదం తప్పింది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షానికి మట్టిమిద్దె గురువారం తెల్లవారుఝాము కూలిపోయింది. కాని ఆ సమయంలో ఇంట్లో నివసిస్తున్న కుటుంబసభ్యులు సోపాలో నిద్ర పోవడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. ఇంట్లో ఉన్న వస్తువులు టీవీ, ధాన్యం బస్తాలు, వంట సామాగ్రి, బట్టలు ఇతర వస్తువులు నేలమట్టమై దాదాపు 3 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. అలాగే మండలం లోని మల్లెవేముల లో కూడా వర్షాలకు కసెట్టి హరిప్రసాద్‌కు చెందిన మట్టి మిద్దె కూలి పోవడంతో గృహెూపకరణాలు ధ్వంసం అయ్యాయు. మండలంలోని వివిధ గ్రామాలలో భారీ వర్షాలకు మట్టి మిద్దెలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వెంటనే ప్రభుత్వం తమని ఆదుకోవాలని బాధితులు కోరారు.

# భారీ వర్షాల స్థంబించిన జనజీవనం

**-చెట్టుపై పిడుగు పడి.ధ్వంసమైన బండపరుపు**




**చాగలమర్రి -సూర్య వాస్తవం:** మండలంలో బుధవారం రాత్రి నుండి ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తుంది. దీంతో మండలంలో 26.2 మి.మిల వర్షపాతం నమోదైంది. దీంతో జనజీవనం స్థంభించి పోయింది. గురువారం తెల్లవారుజామున పెద్ద శబ్దాలతో ఉరుములు, మెరుపులతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఇదే సమయంలో మండలంలోని నగళ్ళపాడు గ్రామం వద్ద జాతీయ రహదారి పక్కనే ఉన్న శ్రీహజ్రత్ ఇమాంవలి దర్గా ఎదురుగా ఉన్న జీవీ వృక్షం అడుగు భాగాన్ని తాకి భూమి క్రింది భాగానికి చొచ్చుకొని వెళ్లింది. పిడుగు తీవ్రతకు చెట్టు క్రింది భాగంలో తోలు వలచినట్లుగా ఆనవాళ్ళు ఏర్పడి, చెట్టు క్రింద ఉన్న లావుపాటి అరుగు బండలు తునాతునకలయ్యాయి. సమీపంలో ఉన్న విద్యుత్తు తీగలు పిడుగుపాటుకు కాలిపోగా, ట్యూబ్ లైట్ పగిలిపోయింది. అంతే కాకుండా చెట్టు సమీపంలోనే ఉన్న టీ బంకులో నిద్రిస్తున్న లక్ష్మీఓబులేసు, నాయబ్ రసూల్ అను వ్యక్తులకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఈ సంఘటనతో ఉలిక్కిపడిన గ్రామస్తులు పిడుగు ఎక్కడ పడిందో అర్ధంకాక పోవడం విశేషం. తెల్లవారిన తరువాత విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు తండోపతండాలుగా సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను తెలుసుకున్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి
# జయంతి వేడుకలు

**నంద్యాల -సూర్య వాస్తవం :** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో గురువారం శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు జన్మించిన పుణ్యభూమి భారతదేశం. ఈ తరం వారు వాల్మీకి మహర్షి లాంటి మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తి పొంది వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతారు. అలాంటి ఓ మహనీయుడు వాల్మీకి మహర్షి అని నేడు ఆయన జయంతిని మనం జరుపుకుంటున్నాము. వాల్మీకి మహర్షి గొప్ప మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే రామాయణం లాంటి మహాకావ్యాన్ని రచించి, సమాజానికి అందించిన వాల్మీకి మహర్షి చూపిన దారిలో మనందరం నడవాలని, నేడు ఆయన జయంతి సందర్భంగా మనమందరం వాల్మీకి మహర్షిని స్మరించుకొంటూ అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అర్మ్డు రిజర్వు డిఎస్పి శ్రీనివాసులు, ఆర్ ఐ మంజునాథ్, నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.







## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వాల్మీకి జయంతి

కుప్పం – సూర్య వాస్తవం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి నారాయణమూర్తి తెలిపారు. మన భారతీయ సంస్కృతికి, సోదర భావానికి నిదర్శనంగా నిలిచిన మహాకావ్యమైనటువంటి రామాయణాన్ని రచించి, అందరి హృదయాలలో వల్మీకం నిర్మించుకున్న ఘనత మన వాల్మీకీదే అని వాల్మీకిని కొనియాడుతూ సంస్కృతంలో ఆదికావ్యంగా నిలిచిన రామాయణాన్ని రచించి వాల్మీకి ఆదికవిగా నిలిచి తాను రచించిన రామాయణంలోని ప్రతి పాత్ర మనకందరికీ ఆదర్శమని తెలిపారు . అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ సాహిత్యాలలో రామాయణం గొప్ప గ్రంథమని తెలిపారు మరియు తెలుగు అధ్యాపకులు డా. ఏ చంద్రబాబు మాట్లాడుతూ శోకం నుంచి శ్లోకం పుట్టడం అనేది రామాయణం నుంచే మొదలైందని అటువంటి రామాయణాన్ని రచించిన గొప్ప మహర్షి మన వాల్మీకి మహర్షి అని తెలియజేస్తూ వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఒక గొప్ప పండుగగా జరుపుకోవడం మనందరికీ సంతోషదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెకెసి కోఆర్డినేటర్ డా చోరగుడి రాజ్యలక్ష్మి,ఇతర అధ్యాపకులు జి. రామకృష్ణారెడ్డి, డా ఆర్ సుదర్శనం, రంగయ్య, ఎన్ శ్రీనివాసులు, ఎన్ గణేష్, పద్మావతిదేవి తదితర అధ్యాపకులు అధ్యాపకేతరులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచితంగా తోపుడు బండిని అందించిన అట్లూరి శ్రీనివాసులు



చిత్తూరు–సూర్య వాస్తవం: ఈ రోజు గురువారం చిత్తూరు వినాయకపురంకు చెందిన అన్నుకు శ్రీకౌండిన్య ఎడ్యుకేషనల్ –వెల్ఫేర్ అసోసియేషన్ చిత్తూరు తరపున ఉచితంగా తోపుడు బండిని అందచేస్తున్న అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, సభ్యులు రంభా దొర బాబు గౌడ్, ఈ కార్యక్రంలో ఈ. ప్రసన్నకుమార్ గౌడ్ మరియు ఏలుమలై తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వరస్వామికి పౌర్ణమి పూజ..అభిషేకాలు



బంగారుపాళ్యం –సూర్య వాస్తవం : చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం కేజీ సత్రం సమీపాన కల చీకూరుపల్లె గ్రామానికి సంబంధించిన కొండపై వెలసిన సిద్దేశ్వర స్వామికి పౌర్ణమి పూజ కార్యక్రమాలు రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం రాత్రి సిద్దేశ్వర స్వామి కొండపై ఓం నమశ్శివాయ భజనలు, భక్తి గీతాలు ఆలపించారు.గురువారం పౌర్ణమి కావడంతో ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. చీకూరుపల్లి గ్రామానికి చెందిన భాస్కరయ్య వారి కుటుంబం స్వామివారి సన్నిధిలో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు వారికి స్వామి వారి ప్రసాదాలు అందజేశారు.అక్కడికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలు సిద్దేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు అందించారు.కార్యక్రమంలో చీకూరుపల్లి కేజీ సత్రం నల్ల సిద్ధనపల్లి కల్లూరుపల్లి కుమ్మరపల్లి గుండ్ల కట్టమంచి తదితర చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## మద్యం దుకాణం ప్రారంభం

బంగారుపాళ్యం –సూర్య వాస్తవం : చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని కె.జి.సత్రం పాత రోడ్డు నందు గురువారం ఉదయం 9:30 గంటలకు బ్రాందీ షాప్ ను తెలుగుదేశం పార్టీ మాజీ జెడ్పిటిసి కళావతి మహేంద్ర చేతుల మీదుగా ప్రారంభించారు. షాపు యాజమాన్యులు టిడిపి పార్టీ మాజీ జడ్పిటిసి కళావతి మహేంద్ర, రాష్ట్ర సర్పంచ్ ల సంఘం కార్యదర్శి కుప్పాల మురళి,కూర్మాయిపల్లి టిడిపి నేత లోకేష్ రెడ్డి,శెట్టేరి సర్పంచి అనిల్ కుమార్ నలుగురు వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మాజీ జడ్పిటిసి కళావతి మహేంద్ర మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పేదలకు ఆరోగ్యం పాడుకాకుండా నాణ్యమైన మద్యాన్ని అందించే విధంగా ధరలు తగ్గించి పేదవారికి అందుబాటులో విధంగా ఉండేలా చూసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శేఖర్ రెడ్డి,ఏ.రవి,కల్లూరుపల్లి మాజీ ఎంపిటిసి వేణు,జనసేన పార్టీ ఛీకూరిపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# హెల్త్ యూనిట్‌లను త్వరితగతిన పూర్తి చేయండి

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు–సూర్య వాస్తవం:** పి హెచ్ సిలలో నిర్మాణ దశలో వున్న బ్లాక్ లెవెల్ హెల్త్ యూనిట్ లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను,కాంట్రాక్టర్లను ఆదేశించారు.గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో 8 బ్లాక్ లెవెల్ హెల్త్ యూనిట్‌ల నిర్మాణ పనులకు సంబంధించిన పురోగతిపై సంబంధిత మెడికల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందించే సేవలను విస్తృతం చేసేందుకు చర్యలు చేపడుతోందన్నారు. మాతా శిశు మరణాల నివారణకు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి తెలుసుకునేందుకు, గర్భస్థ పిండ ఆరోగ్య సంరక్షణ లో భాగంగా నిర్వ హించే స్కానింగ్ నిమిత్తమై జిల్లాలో 8 పి.హెచ్.సిలు అయిన పాలసముద్రం, విజయ పురం, బొమ్మ సముద్రం, కాణిపాకం, తవణం పల్లి, చౌడేపల్లి, బైరెడ్డిపల్లె, శాంతి పురం మండలాలలో బ్లాక్ లెవెల్ హెల్త్ యూనిట్ ల నిర్మాణమునకు సంబంధించి పనులను కాంట్రాక్టర్లు త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని మెడికల్ ఆఫీసర్లను కలెక్టర్ ఆదేశించారు. తద్వారా ఆయా మండలాల పరిధిలోని గర్భిణీ స్త్రీలకు సౌకర్య వంతంగా సంబంధిత పిహెచ్ సి లలోనే స్కానింగ్ చేసి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు అవకాశాలు కలవన్నారు. ఈ దిశగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో డి ఎం–హెచ్ ఓ డాక్టర్ ప్రభావతి దేవి, పి ఆర్ ఎస్ఈ శంకర్ నారాయణ, డిసిహెచ్ ఎస్ డాక్టర్ ప్రభావతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మహాసేన రాజేష్ వ్యాఖ్యలు అర్ధరహితం

**- ఏపీ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి వరదరాజులు మాదిగ**



**చిత్తూరు–సూర్య వాస్తవం:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగపై మహాసేన మీడియా అధినేత రాజేష్ చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని ఏపీ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జి వరదరాజులు మాదిగ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం మధ్యాహ్నం చిత్తూరు నగరంలోని ఏపీ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కాకినాడలో బుధవారం జరిగిన మహాసేన మీడియా సమావేశంలో ఆ మీడియా అధినేత రాజేష్ ఎస్సీ వర్గీకరణ, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగపై అణిచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. సాక్షాత్తు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను సమర్థించడం ... తదనుగుణంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి పాస్ చేసేందుకు సన్నాహాలు చేస్తుండడం హర్షనీయమన్నారు. మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తమ మాదిగ కుల సంఘాలతో పాటు మెజారిటీ మాల కుల సంఘాలు సమర్థిస్తున్న విషయాన్ని మహాసేన రాజేష్ తెలుసుకొని మసలాలని సూచించారు. వర్గీకరణ లేక ఎన్నో సంవత్సరాలుగా అన్ని రకాల నష్టపోయిన మాదిగ కులస్తులకు మేలు జరిగే అంశాన్ని రాజేష్ జీర్ణించుకోలేక పోవడం, అతని అవివేకమన్నారు. తమ నాయకుడు మందకృష్ణ మాదిగపై రాజేష్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని, వాటిని వెంటనే వెనక్కి తీసుకొని తమ నాయకుడికి బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డప్పు కళాకారులు ప్రస్తుతం పెన్షన్లు పొందుతున్నారంటే, అందుకు ప్రధాన కారణం ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జెన్ని రమణయ్య, గతంలో ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పనిచేసిన ప్రస్తుత మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాదిగతో కలిసి తాము చేసిన పోరాటాలే ప్రధాన కారణమన్న అంశాన్ని గుర్తెరగాలని సూచించారు. అలాంటి వ్యక్తిపై మహాసేన రాజేష్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఏర్పడినా ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ కోసం పోరాటాలు చేసిన సంఘం ఎమ్మార్పీఎస్ అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. అలాంటి ఎమ్మార్పీఎస్ నాయకులు, సభ్యులపై రాజేష్ చేసిన ఆరోపణలను తమ ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఇకనైనా తమ నాయకుడు మందకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ సభ్యులపై అవాకులు, చవాకులు పేలుతున్న మహాసేన రాజేష్ తో పాటు ఇతర కుల సంఘ నాయకులు తమ తీరును మార్చుకోవాలని సూచించారు. లేని పక్షంలో తమ ఎమ్మార్పీఎస్ సత్తా ఏమిటో చూపించాల్సి వస్తుందని వరదరాజులు మాదిగ ఘాటుగా హెచ్చరించారు. కాగా ఈ విలేకరుల సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి రమేష్, ఉపాధ్యక్షులు మురగయ్య, సీనియర్ నాయకులు ప్రసాద్, మహిళ నాయకురాలు రేఖ తదితరులు పాల్గొన్నారు.

# తపస్సుతో రుషిగా మారిన వాల్మీకి మహర్షి

**-సుమారు 23 వేల శ్లోకాలతో రామాయణాన్ని రచించిన ఆదికవి వాల్మీకి : జేసీ**



**చిత్తూరు–సూర్య వాస్తవం:** వాల్మీకి మహర్షి బోయకులంలో జన్మించి తన తపస్సు వలన ఋషిగా మారారని, సుమారు 23 వేల శ్లోకాలతో రామయాణాన్ని రచించారని జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి పేర్కొన్నారు.గురువారం జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆశ్వయుజ పౌర్ణమి వాల్మీకి జయంతి సందర్భంగా జేసి జిల్లా సచివాలయంలోని పాత గ్రీవెన్స్ హాల్ నందు వాల్మీకి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ వాల్మీకి ప్రచేత ఋషికి జన్మించారని, ప్రచేతనుడు తన కుమారుడికి రత్నాకర అని పేరు పెట్టారన్నారు. రత్నాకరుడు చిన్న వయసులో ఆడుకోవడానికి అడవికి వెళ్ళి తప్పిపోయి వేటగాడికి దొరికి, వేటగాని వృత్తినే ఎంచుకుని, దారిదోపిడీకి పాల్పడేవారన్నారు. నారదమహా ముని రత్నాకరునికి మంచి మాటలు చెప్పి "మరా, మరా" అని జపం చేయమని బోధించడం జరిగిందన్నారు. అలా జపం చేస్తుండగా తన శరీరం అంతా పుట్ట నిర్మించబడుతుందని, దీనితో రత్నాకరుని పేరు వాల్మీకిగా మారిందన్నారు. వాల్మీకి కి శ్రీ రాముని పై అపారమైన భక్తి ఉందని, ఈ భక్తి మార్గమే రామాయణ మహాకావ్య రచనకు ఆజ్యం పోసిందన్నారు. సుమారు 23 వేల శ్లోకాలతో 7 ఖాండాలతో రామ్యాతి రమ్యంగా రామాయణాన్ని రచించారన్నారు. అటువంటి మహానీయుడిని స్మరించుకుంటూ ఆశ్వయుజ పౌర్ణమి రోజున వాల్మీకి జయంతి జరుపుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారి రబ్బానీ బాష, ఈడి బీసీ కార్పొరేషన్ శ్రీదేవి, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, బిజెపి నాయకులు అట్లూరి శ్రీనివాసులు సంబంధిత అధికారులు హాజరయ్యారు.



# వేట కత్తులతో గంజాయి వ్యాపారుల హల్‌చల్

**- పలు వాహనాలు, మారణాయుధాలు స్వాధీనం**
**- అదుపులోకి తీసుకున్న చిత్తూరు పోలీసులు, రిమాండ్ కు తరలింపు**
**- సుమారు రూ.2,42,400 విలువ చేసే కిలో 600 గ్రాముల గంజాయి పట్టివేత**



**చిత్తూరు–సూర్య వాస్తవం:** చిత్తూరు పట్టణంలో వేట కొడవళ్ళ, కత్తులతో గంజాయి వ్యాపారం చేస్తున్న ఒక ముఠాని చిత్తూరు టూ టౌన్ పోలీసులు అదుపులకు తీసుకొని రిమాండ్ కు పంపించారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు డి.ఎస్.పి శ్రీనాథ్, సీఐ నెట్టికంటయ్య తెలియజేసిన వివరాలు.. ఇరువారం పరిసరాల్లో నివాసం ఉంటున్న సెల్వం, జాషువా, లోకేష్‌అను ముగ్గురిని అరెస్ట్ సుమారు రూ.2,42,400లు విలువ, వారి వద్ద నుంచి ఒక కేజీ 600 గ్రాముల గంజాయిని, పలు వాహనాలను, మారణా మరణ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు ప్రశాంత్ నగర్‌కు చెందిన అల్లా బకాష్, సిద్ధులు వైజాగ్ ఏజెన్సీ ఏరియా నుంచి గంజాయి కొనుగోలు చేసి చిత్తూరులో ఉన్న పలు ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులకు, పరిసర మండలాల్లో అమ్మకాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో సుఫారీ గ్యాంగ్ లాగా మారి ఎవరైనా అడ్డు వచ్చిన వారిపై గొడవలకు పాల్పడడం తో పాటు గొడవలకు రేట్లు నిర్ణయించుకొని భారీ కత్తులు వేటకొడవలతో దాడులు చేసేందుకు సైతం సిద్ధమవుతున్నారు రాబడిన సమాచారం మేరకు వీరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న గంజాయి, వేట కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకుని పలు సెక్షన్ల కింద అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచామన్నారు. వారికి రిమాండ్ విధించడం జరిగిందని వీటి వెనక పూర్తిస్థాయిలో విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. మరింత పటిష్టంగా విచారణ జరపడంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు. పట్టణంలో పటిష్ట నిఘ అమలు చేస్తున్నట్టు చిత్తూరు డీఎస్పీ శ్రీనాథ్ తెలిపారు.



# అంగరంగ వైభవంగా వాల్మీకి జయంతి

- భక్తిశ్రద్ధలతో వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసిన వాల్మీకి కులస్తులు
- పార్టీలకు అతీతంగా వాల్మీకి పండుగ
- తాలూకా అధ్యక్షులు బండి కిష్టప్ప



**రాయదుర్గంటౌన్ -సూర్య వాస్తవం :** రాయదుర్గం పట్టణంలోని అంగరంగ వైభవంగా వాల్మీకి ఉత్సవాలను వాల్మీకి కులస్తులు నిర్వహించారు. ఉదయం నుండి వాల్మీకి మహర్షి విగ్రహానికి వాల్మీకి కులస్తులు భక్తిశ్రద్ధలతో పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. రాయదుర్గం తాలూకా అధ్యక్షులు బండి కృష్ణప్ప ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా వాల్మీకులు వేల సంఖ్యలో కలిసి వాల్మీకుల కులదేవుడైన మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో రాయదుర్గం టౌన్ పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప మాట్లాడుతూ... గత ప్రభుత్వం వాల్మీకులకు మాట ఇచ్చి వాల్మీకులను తుంగలో తొక్కిందని ఆయన అన్నారు. వాల్మీకులు ఆశయం నెరవేర్చడానికి శక్తివంచనీయ లేకుండా వాల్మీకులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న వాల్మీకుల కులస్తుల ఆశయం నెరవేర్చడానికి ఎస్టి జాబితాలో చేర్చడానికి ఎన్నో ఏళ్ల నుండి వాల్మీకులు ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. గత 60 సంవత్సరాల గా ఎన్నో ప్రభుత్వాలు ఏర్పడిన ప్రతి ప్రభుత్వానికి వాల్మీకులు అండగా నిలిచి గెలుపునకు కృషి చేసిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చలేదని ఆయన అన్నారు. గత వైఎస్ఆర్ ప్రభుత్వం వాల్మీకులను ఎస్టిలో చేరిస్తామని మాట ఇచ్చి వాల్మీకుల మాటను నీరుగార్చిందని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఘన విజయం సాధించిన ఎమ్మెల్యేలుగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అనంతపూర్ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అధికార ప్రభుత్వంలో ఉన్నారని వాల్మీకులకు గర్వకారణమన్నారు. అయితే వాల్మీకుల ఆశయం నెరవేర్చడానికి వారు ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని బండి కిష్టప్ప వారికి విజ్ఞప్తి చేశారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న తెలుగుదేశం జనసేన బిజెపి పాలకులు కేంద్రంలోని ప్రభుత్వ పెద్దలను ఒప్పించి వాల్మీకుల కులస్తుల ఆశయాలను, జాబితాలో చేర్చడానికి, కృషి చేయాలని, వాల్మీకుల 60 సంవత్సరాల చిరకాలపు కోరికను నెరవేర్చాలని రాయదుర్గం వాల్మీకి కులస్తుల అధ్యక్షులు బండి కిష్టప్ప విజ్ఞప్తి చేశారు. వాల్మీకుల కులదైవమైన మహర్షి పండుగ రావడం మా కులానికే కాదు అన్ని కులాలకు మహర్షి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. అనంతరం వాల్మీకి కులస్తులతో కలిసి మహర్షి విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి జయంతి వేడుకలను అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి అధ్యక్షులు బండికిష్టప్ప నివాసం నుండి వినాయక సర్కిల్, వాల్మీకి కళ్యాణమండపం, శాంతినగర్, తదితర పూరవీధులలో వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగిస్తూ భక్తిశ్రద్ధలతో , భక్తకన్నప్ప విగ్రహం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవా సమితి కార్యదర్శి ఎన్.టి సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి బండి చంద్రశేఖర్, సలహాదారులు తలారి రాజప్ప, అజయ్ టైలర్ రఘు, వార్త విలేఖరి తలారి మల్లయ్య, పై తోట సంజీవ, పై తోట ముత్తయ్య, కౌన్సిలర్ పద్మజ, బొమ్మక్కపల్లి ప్రకాష్, పై తోట రఘు, వాల్మీకి కులస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీనివాసులుని పరామర్శించిన తెదేపా నాయకులు



**డోన్- సూర్య వాస్తవం:**గురువారం రోజు తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులుని పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి వలసల రామకృష్ణ, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లిఖార్జున, డోన్ పట్టణ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఆలా మల్లిఖార్జున రెడ్డి, మల్లెంపల్లె జయ్యన్న, సర్పంచ్ రామిరెడ్డి, ఎద్దుపెంట ఈశ్వరయ్య, మండలం టిడిపి ఉపాధ్యక్షులు మిద్దపల్లె గోవిందు, అనుంపల్లె రంగనాయకులు, ఎర్రిస్వామి గౌడ్, ఉడుములపాడు చంద్ర,బబ్లు యాదవ్, గుండాల జగన్ మరియు తదితరులు.

## నూతన హైవే పెట్రోలింగ్ వెహికల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**డోన్ -సూర్య వాస్తవం:**డోన్ పట్టణంలోని గురువారం రోజు మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహం దగ్గర నూతన హైవే పెట్రోలింగ్ వెహికల్ ను ప్రారంభించిన గౌరవనీయులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, డిఎస్పి శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాషా డోన్ రూరల్ సీఐ రాకేష్ ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్సై శరత్ కుమార్ రెడ్డి, నరేంద్ర కుమార్, మమత లు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలలో ఉపాధ్యాయులు



**గుమ్మగట్ట -సూర్య వాస్తవం:**గుమ్మగట్ట మండలం గోనబావి గ్రామం ఉపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అనంతపురం లో జరిగే రాష్ట్ర స్థాయి వాల్మీకి జయంతి ఉత్సవాలకు పెద్ద ఎత్తున హాజరైయిన రాయదుర్గం వాల్మీకి నాయకులు.ఇందులో భాగంగా కార్యక్రమ వేదిక మీద కాలవ శ్రీనివాసులుకి,అంబికా లక్ష్మీనారాయణకి ఘన సన్మానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీని గావాసులు, మిద్దింటి దానవేంద్ర, నేత్రపల్లి గంగాధర్, వాల్మీకి చంద్ర, సురేష్ ఉమేష్ గౌనికుంట తిప్పేస్వామి, శ్యామ్, కేపీదొడ్డి తిప్పేసి తదితరులు పాల్గొన్నారు.



## 'పల్లె పండుగ'తో పల్లెలకు ప్రగతి

**హిందూపురం రూరల్ -సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంతో పల్లెలు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకుడు డాక్టర్ సురేంద్ర, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు, ఈ సందర్భంగా హిందూపురం రూరల్ పూల కుంట పంచాయతీ మర వ పల్లి గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ మంజునాథ్ అధ్యక్షతన పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు, ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేసిన 50 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు, జరిగిన కార్యక్రమంలో సురేంద్ర, శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలోకనీస మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు, గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు కల్వర్టులు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇటు ప్రజా సంక్షేమం అటు ప్రజాభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి నాగిరెడ్డి, రమేష్ వెంకటరమణప్ప పాపన్న నరసింహప్ప మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**గుత్తి -సూర్య వాస్తవం :** గుత్తి పట్టణం కర్నూల్ రోడ్డు నందు రామాయణం రచయిత వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు అందరు పాల్గొని ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు విజయవంతం చేయడం జరిగింది.

## నూతన అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవం

-హాజరైన టీడీపీ నాయకులు



**గుత్తి -సూర్య వాస్తవం :**
అనంతపురం జిల్లా, గుత్తి పట్టణంలో నూతన అన్న క్యాంటిన్ ప్రారంభోత్సవానికి గుంతకల్లు నియోజకవర్గం, శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం, సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు మరియు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ కలిసి గుత్తి పట్టణం నందు అన్నా క్యాంటీన్ ను ప్రారంభించారు.. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పేద ప్రజలకు 3 పూటలా కడుపునింపేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థాపించిన అన్నా కాంటీన్లను మళ్ళీ ప్రారంభిస్తున్నారు అని అందులో భాగంగానే ఈరోజు గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి పట్టణం లో అన్నా క్యాంటీన్ ను ప్రారంభించామని పేద ప్రజలు అందరు అన్నా క్యాంటీన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి కార్యకర్తలు, జనసేన సైనికులు మరియు అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎస్ఎస్‌డీసీఎల్ ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డి



**డోన్ -సూర్య వాస్తవం:** గురువారం డోన్ పట్టణంలో దత్తసాయి ఫంక్షన్ హాల్ నందు పెళ్లి కుమారుడు పిలుపుమేరకు శివరామ్ తేజ్, పెళ్లి కుమార్తె లక్ష్మి హరిత వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి,అదేవిధంగా మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య హాజరయ్యారు.

## వాల్మీకి మహర్షి చిత్రపటానికి నివాళులు




**డోన్ -సూర్య వాస్తవం:** డోన్ పట్టణం నందు గురువారం రోజు న వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా, డోన్ పట్టణంలో సుబ్బారెడ్డి ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి వాల్మీకులతో మరియు టిడిపి నాయకులతో కలిసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర , డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు , నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లిఖార్జున, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రపల్లిలో 'పల్లె పండుగ' వార్షికోత్సవం



**ప్యాపిలి- సూర్య వాస్తవం:** చంద్ర పల్లి గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాలు సందర్భంగా కూటమి ప్రభుత్వం ఈ గ్రామంలో 10 లక్షలు సిమెంట్ రోడ్డు ప్రారంభించడం జరిగింది మన ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు డోన్ నియోజకవర్గం శాసనసభ్యులు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, ఆదేశాల మేరకు చంద్ర పల్లె గ్రామంలో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్, సూచనల మేరకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మీ నారాయణ యాదవ్ (లచ్చి) ,ఎంపి డి ఓ శ్రీనివాసరావు, ఈఓఆర్ డి, బాలకృష్ణ, ఏపిఓ,రమణ, సర్పంచ్ సరోజమ్మ సమక్షంలో చంద్ర పల్లి గ్రామంలో 10 లక్షలు సీసీ రోడ్డు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, టీడీపీనాగేశ్వరరావు. దయ్యాల సుంకన్న, సుబ్బయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఎస్‌డీసీఎల్ ఛైర్మన్ సుబ్బారెడ్డిని కలిసిన విద్యుత్ శాఖ అధికారులు



**డోన్ -సూర్య వాస్తవం:**గురువారం రోజు డోన్ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ని వారి కార్యాలయం నందు విద్యుత్ శాఖ అధికారులు ఎస్ఈ,సుధాకర్ బాబు , ఏ డి నాగేంద్ర రెడ్డి, ఏఈ .నాగేశ్వరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## 'పల్లె పండుగ' లో ఎమ్మెల్యే



**ప్యాపిలి -సూర్య వాస్తవం:**బూరుగల గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాలు సందర్భంగా కూటమి ప్రభుత్వం ఈ గ్రామంలో గొర్లకి వ్యాక్సిన్( ఇంజక్షన్ ) ప్రారంభించడం జరిగింది మన ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు డోన్ నియోజకవర్గం శాసనసభ్యులు ,కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి,ఆదేశాల మేరకు బూరుగాలా గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్ సూచనల మేరకు బురుగుల గ్రామం నందు వాల్మీకి జయంతి ఉత్సవంలో పాల్గొనడం జరిగింది. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మీ నారాయణ యాదవ్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెంట్ ఏ బాయ్..ఆర్ గాళ్...!

**న్యూఢిల్లీ, సూర్య వాస్తవం:** ఎన్నో సంస్కృతులు, సంప్రదాయాలు, వింతలు ఈ ప్రపంచంలో ఉన్నాయి. ప్రదేశాలను బట్టి వాటి సంప్రదాయాలు మారిపోతుంటాయి. ఇండియాతో పోలిస్తే మిగతా దేశాలు సంప్రదాయాలు వేర్వేరుగా ఉంటాయి. పాశ్చాత్య దేశాలు మన కంటే ఓ 20 ఏళ్లు ముందుగానే ఉంటాయని చెప్పవచ్చు. ఇండియాలో చూసుకుంటే ఎప్పుడో పాశ్చాత్య దేశాల్లో ఉండే కల్చర్ ఇప్పుడు ఇక్కడ ట్రెండ్ అవుతోంది. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో బాయ్ ఫ్రెండ్, గర్ల్ ఫ్రెండ్ ఉండటం ఒక ట్రెండ్ అయిపోయింది. అసలు లవర్ ఉన్నవారిని కంటే లేని వారిని చూసే షాక్ అవుతున్నారు. అలా ట్రెండ్ మారింది. సాధారణంగా గదులు, దుస్తులు, సామానులు వంటివి అద్దెకి ఇస్తారు. కానీ బాయ్ ఫ్రెండ్ లేదా గర్ల్ ఫ్రెండ్‌ను అద్దెకు ఇస్తారనే విషయం మీకు తెలుసా? అయితే ఇది మన దేశంలో కాదు. అభివృద్ధిలో దూసుకుపోతున్న జపాన్‌లో గర్ల్ ఫ్రెండ్ లేదా బాయ్ ఫ్రెండ్‌ను రెంట్‌కి ఇస్తారు. పూర్తి వివరాల్లో తెలుసుకుందాం.ప్రతి ఒక్కరికి లైఫ్‌లో అన్ని విషయాలు షేర్ చేసుకునే ఒక వ్యక్తి ఉండాలని కోరుకుంటారు. వాళ్ల బాధలను ఎవరితో షేర్ చేసుకోకుండా మనస్సులోనే నలిగిపోతుంటారు. ఇలాంటి వారి బాధలను చూడలేక జపాన్ ప్రభుత్వం రెంట్ ఏ గర్ల్ ఫ్రెండ్ లేదా బాయ్ ఫ్రెండ్ విధానాన్ని తీసుకొచ్చింది. బాధలు షేర్ చేసుకోకపోవడం వల్ల ఒంటరితనానికి ఎక్కువగా బానిస అవుతున్నారు. దీని నుంచి విముక్తి కల్పించడానికి జపాన్ ప్రభుత్వం అద్దె పార్ట్‌నర్ పథకాన్ని ప్రారంభించింది. గంటలు లేదా రోజులు ఇలా పార్ట్‌నర్‌ను అద్దెకు తీసుకోవచ్చు. దీనికోసం ప్రభుత్వం కొన్ని వైబ్‌సైట్‌లను కూడా ప్రవేశపెట్టింది. అయితే ప్రభుత్వం అనుమతి ఉన్న వెబ్‌సైట్‌లలో మాత్రమే అద్దె తీసుకోవాలి. అయితే ఈ స్కీమ్‌లో ఎక్కువ ఖరీదుకే పార్ట్‌నర్‌లను అద్దెకు తీసుకోవాలి. కనీసం గంటకు రూ.3 వేల రూపాయిలు అద్దె కట్టాలి. అయితే కేవలం గంటకు బుక్ చేసుకోవడం కుదరదు. రెండు గంటల పాటు తప్పకుండా బుక్ చేసుకోవాలిఈ స్కీమ్‌లో మొదటిసారి ఉచితమే. తర్వాత నుంచి మనమే బుక్ చేసుకోవాలి. అయితే మీకు నచ్చిన అమ్మాయి రాదు. నచ్చిన అమ్మాయి కావాలంటే మళ్లీ రూ. 1200 కట్టాలి. అప్పుడే మీరు కోరిన పార్ట్‌నర్‌ను అద్దెకు ఇస్తారు. అయితే ఇందులో కొన్ని రూల్స్ ఉన్నాయి. అమ్మాయి లేదా అబ్బాయిని రెంట్ తీసుకుంటే డైరెక్ట్‌గా వాళ్లతో కాంటాక్ట్ కాకూడదు. అలాగే ఇంప్రెస్ చేయాలని బహుమతులు వంటివి ఇవ్వకూడదు. ఈ రూల్ ఇద్దరికీ వర్తిస్తుంది. ఈ పద్ధతి జపాన్‌లో ఎప్పటి నుంచో ఉందని సమాచారం. 1990 నుంచే ఈ కల్చర్ ఉందని, ప్రస్తుతం ఇంకా పెరిగిందని తెలుస్తోంది. ఇండియాలో ఇదే స్కీమ్ వస్తుందో? రాదో? ఒకవేళ వస్తే కనీసం 20 ఏళ్లు అయిన పట్టొచ్చు. మరి ఈ స్కీమ్ మీద మీ అభిప్రాయం ఏంటో కామెంట్ చేయండి.

## ఇక గాంధీలో ఐవీఎఫ్ సేవలు ఉచితం




**హైదరాబాద్-సూర్య వాస్తవం:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానలో తొలిసారి ఐవీఎఫ్ (ఇన్విట్రో ఫెర్టిలైజేషన్) సేవలు అందుబాటులోకి వచ్చాయి. గాంధీ హాస్పిటల్ ఎంసీహెచ్ బిల్డింగ్‌లోని ఐదో ఫ్లోర్‌లో ఉన్న ఫెర్టిలిటీ సెంటర్‌లో ఈ సేవలు ప్రారంభం అయ్యాయి. ఈ కృత్రిమ గర్భధారణ సేవలను వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. ఐవీఎఫ్ చేసే విధానాన్ని మంత్రులకు డాక్టర్లు వివరించారు. అనంతరం గాంధీ మెడికల్ కాలేజీ విద్యార్థుల కోసం కొత్త హాస్టల్ బిల్డింగుల నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. సంతానలేమి సమస్య వల్ల ఎంతో మంది దంపతులు ఇబ్బంది పడుతున్నారని, అలాంటి వారికి గాంధీలో పూర్తి ఉచితంగా ఐవీఎఫ్ సేవలు అందిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం పేపర్ల మీద ఫెర్టిలిటీ సెంటర్లను ప్రకటించిందని.. కానీ ఆచరణలో మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని 2017లో చెప్పి, 2023లో అధికారం కోల్పోయేవరకు కూడా అందుబాటులోకి తీసుకు రాలేదని మంత్రి గుర్తు చేశారు.ఈ విషయంలో తమ ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో ఉందని.. అందుకే ప్రకటించిన నెల రోజుల్లోనే ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఎంబ్రియాలజిస్ట్ సహా అవసరమైన స్టాఫ్‌ను నియమించామని, ఎక్విప్‌మెంట్, రీఏజెంట్స్, మెడిసిన్ కొనుగోలు కోసం నిధులు కేటాయించామని చెప్పారు. ఆధునిక జీవన విధానంతో ఎంతో మంది ఇన్‌ఫెర్టిలిటీ సమస్య బారిన పడుతున్నారని, చికిత్స కోసం ప్రైవేటు హాస్పిటళ్లకు వెళ్లి లక్షలు ఖర్చు చేసుకుంటున్నారని మంత్రి తెలిపారు. మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఒక్క గాంధీకే ఫెర్టిలిటీ సేవలను పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని నిర్ణయించామని తెలిపారు. మరో 15 రోజుల్లోనే పేట్లబుర్జు దవాఖానలో ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం వంటి ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోనూ ఫెర్టిలిటీ సెంటర్లను, ఐవీఎఫ్ సేవలను విస్తరిస్తామని చెప్పారు. లక్షలు ఖర్చయ్యే చికిత్సను, పూర్తిగా ఉచితంగా అందజేస్తామన్నారు. ఐవీఎఫ్‌ను ఆరోగ్య శ్రీ కింద చేర్చామని ప్రకటించారు. తద్వారా మెడిసిన్స్ ను కూడా ఉచితంగా అందజేస్తామని మంత్రి అన్నారు.గాంధీ మెడికల్ కాలేజీలో చదువుతున్న అమ్మాయిల హాస్టల్ కోసం 7 అంతస్తుల బిల్డింగ్, బాయ్స్ హాస్టల్ కోసం 3 అంతస్తుల బిల్డింగ్, సీనియర్ రెసిడెంట్స్ హాస్టల్ కోసం 6 ఫ్లోర్ల బిల్డింగ్ నిర్మిస్తున్నామని మంత్రి దామోదర తెలిపారు. ఇందుకోసం రూ.80 కోట్లు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే సుమారు రూ.120 కోట్లతో ఉస్మానియా మెడికల్ కాలేజీలో హాస్టల్ బిల్డింగ్స్ నిర్మిస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. హాస్టల్ బిల్డింగుల సమస్యను జూనియర్ డాక్టర్లు తమ దృష్టికి తీసుకొచ్చారని.. వారు తెలిపిన రెండ్రోజుల్లోనే సుమారు రూ.200 కోట్లు కేటాయించామని ఆనందం వ్యక్తం చేశారు.. పది సంవత్సరాల నుంచి ఉస్మానియా హాస్పిటల్ పెండింగ్ లో ఉందని..పెండింగ్ లో ఉన్న కొత్త బిల్డింగ్‌కు కూడా త్వరలోనే శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. రోడ్డు యాక్సిడెంట్లు, ఇతర ఎమర్జెన్సీ ఘటనల్లో బాధితుల ప్రాణాలు కాపాడేందుకు 74 ట్రామాకేర్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. గోషామహల్‌లో సుమారు 32 ఎకరాల విస్తీర్ణంలో కొత్త హాస్పిటల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. క్యాన్సర్ పేషెంట్లను ఆదుకోవడానికి 6 రీజినల్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్టు మంత్రి వెల్లడించారు.




# బైరెడ్డి సిద్ధార్థరెడ్డి...గాయబ్

**కర్నూలు సూర్య వాస్తవం:** వైసీపీ ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని మంత్రులు, నామినేటెడ్ పదవులలో ఉన్న నాయకులు ఇష్టారీతిన వ్యవహరించారు. అలాంటి జాబితాలో మాజీ మంత్రులు ఉన్న కొడాలి నాని, పేర్ని నాని, అంబటి రాంబాబు, రోజా ఇలా చెప్పుకుంటూ వస్తే ఉమ్మడి కర్నూలు జిల్లా కు చెందిన మాజీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తమదైన స్టైల్‌లో నోరు పారేసుకున్నారు. అలాంటి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్రస్ లేకుండా పోవడం హాట్‌టాపిక్‌గా మారింది. నందికొట్కూరు నియోజకవర్గ యువ నాయకుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి కనపడుట లేదని అని నెటిజెన్లు పోస్టులు పెడుతున్నా అతని అడ్రస్ దొరకడం లేదంట.బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటూ యువతను సైతం తన ప్రసంగాలు, పోస్టులతో యూత్‌తో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో బైరెడ్డి కుటుంబానికి మంచి రాజకీయ నేపథ్యముంది. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తాత బైరెడ్డి శేషసేనారెడ్డి మాజీ మంత్రిగా నందికొట్కూరు నియోజకవర్గంలో బైరెడ్డి బ్రాండ్‌ను అప్పట్లోనే క్రియేట్ చేశారు? తండ్రి జాడలోనే ముగ్గురు సంతానంలో ఒకరైన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి టీడీపీలో ఫైర్‌బ్రాండ్‌గా ఫోకస్ అయ్యారు. ప్రత్యేక రాయలసీమ నినాదంతో కొంత కాలం హడావుడి చేసిన బైరెడ్డి రాజశేఖర్ తిరిగి టీడీపీలో చేరి తన కుమార్తెను ఎంపీగా గెలిపించుకుని మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చారు.తన పెద్ద నాన్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డితో తిరిగి రాజకీయం నేర్చుకున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి.. తర్వాత ఆయన్ని చులకన చేస్తూ మాట్లాడి వైసీపీలో చేరి బైరెడ్డి ఫ్యామిలీలో మరో యూత్ లీడర్ అనిపించుకున్నారు. 2019 ఎన్నికల్లో



వైసీపీ పార్టీ నుంచి ఆర్థర్ ఎమ్మెల్యే గా గెలిచారు. ఆ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన జగన్ బైరెడ్డిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని చేసిన వ్యాఖ్యలతో ఒక్క సారిగా అతనికి హైప్ వచ్చింది. ఇక అప్పటి నుంచి సోషల్ మీడియాలో ప్రత్యర్థులను టార్గెట్ చేస్తూ ఫాలోయర్స్‌ను పెంచుకున్నారు. అలాగే నందికొట్కూరులో అర్థర్ ఎమ్మెల్యేగా ఉన్నా తానే ఎమ్మెల్యే అయినట్లు పెత్తనం చేశారు.నందికొట్కూరు నియోజకవర్గం ప్రస్తుతం ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గ కావడంతో నందికొట్కూరు నుంచి పోటీ చేయడానికి వీలు లేక ఈసారి ఎలాగైనా తాను ఎమ్మెల్యేగా లేదా ఎంపీగా నైనా పోటీ చేయాలని సిద్దార్థ కలలు కన్నారు. అయితే ఆయన్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానన్న జగన్ టికెట్ కూడా ఇవ్వలేదు. దాంతో నిరాశ చెందిన జూనియర్ బైరెడ్డి నందికొట్కూరు సెగ్మెంట్‌లోనే రాజకీయం చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అర్థర్ తన మాట వినడం లేదని.. ఆయనకు టికెట్ రాకుండా చేసి తన అనుచరుడైన ధారా సుధీర్‌కు టికెట్ ఇప్పించుకున్నారు. తీరా చూస్తే అటు అర్థర్, ఇటు సుధీర్ ఇద్దరికి పొలిటికల్ సినిమా కనపడింది. ఇక అప్పటి నుంచి ఆ సోషల్ మీడియా పులి కనిపించకుండా పోయింది.ఎన్నికల ఫలితాల తర్వాత సిద్దార్థరెడ్డి నియోజకవర్గంలో ఎక్కడా కనిపించలేదు. మాజీ మంత్రి రోజాతో కలిసి ఆయన శాప్ చైర్మన్‌గా క్రీడా నిధులు పెద్ద ఎత్తున్న దుర్వినియోగం చేసారన్న ఆరోపణలు ఉన్నాయి. దానిపై రేపోమాపో ఆ ఇద్దరిపై కేసు నమోదు చేస్తారంటున్నారు. ఆ భయంతోనే సిద్దార్థ హైదరాబాద్‌కు మకాం మార్చేసారంట. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సిద్ధార్థ రెడ్డి ఏ కార్యక్రమానికి వెళ్లినా అ ఫోటోలు దిగడం కోసం కుర్ర కారు ఎగబడే వారు. సోషల్ మీడియాలో అంత క్రేజ్ ఉంది ఆయనకి.. అయితే పార్టీ ఓటమి తర్వాత ఆయన సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది.బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి సోషల్‌మీడియాలో ఉన్న క్రేజ్ చూసే జగన్ అంత ప్రాధాన్యత ఇచ్చారంటారు.. అది చూసుకుని ఆయన తన పెదనాన్ని బైరెడ్డి రాజశేఖరరెడ్డిని చిన్న చూపు చూస్తూ.. వయసైపోయిన ఎక్స్‌పైర్ నేతని విమర్శలు గుప్పించేవారు. ఇప్పుడు చూస్తే సీన్ పూర్తిగా రివర్స్ అయింది. గత అయిదేళ్లు అంత చెలరేగిపోయిన సిద్దార్థ పొలిటికల్ సీన్ మీద నుంచి మాయమయ్యారు. అయన ఎక్స్‌పైర్ అయిపోయారని విమర్శించిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి తిరిగి ఫామ్‌లోకి వచ్చేశారు. ఆయన కుమార్తె శబరి నంద్యాల ఎంపీగా ఘనవిజయం సాధిస్తే.. ఆయన నందికొట్కూరు సహా జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పుతూ యాక్టివ్ అవుతున్నారు. బళ్లు ఓడలు.. ఓడలు బళ్లు అవ్వడం అంటే ఇదేనేమో.

# భారత్ అమ్ములపొదిలోకి...ప్రిడేటర్ డ్రోన్లు

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** ప్రిడేటర్ డ్రోన్లు చాలా సామర్థ్యం కలిగినవి. అటు ఇంటెలిజెన్స్ సమాచార సేకరణతో పాటు ఈ ప్రెడేటర్ డ్రోన్లు శత్రువును గుర్తించి దాడి చేయగలవు. వాస్తవానికి యుద్ధ భూమిలో సమాచారం ప్రాణవాయువు లాంటిది. కచ్చితమైన టార్గెట్ ను ఎంచుకుని దాడి చేయడానికి సహకరించడంతోపాటు.. ఆయుధాల వృథాను అరికడుతాయి. తాజాగా కొనుగోలు చేసిన ప్రిడేటర్లు దేశ సరిహద్దుల్లో భారత్‌కు ఆధిపత్యాన్ని అందించనున్నాయి. సముద్ర తీరాల్లోనే కాదు.. హిమాలయ శిఖరాల్లో మన సైన్యానికి కొత్త బలాన్ని తీసుకురానున్నాయి. ఇప్పటికే చైనా వద్ద చియాహాంగ్-4, వింగ్‌లంగ్-2.. దాయాది దేశం పాకిస్థాన్ వద్ద షహపర్-2, వింగ్‌లంగ్-2, బైరక్తర్ టీబీ2 వంటి డ్రోన్‌లు ఉన్నాయి. భారత్ వద్ద ఇప్పటి వరకు ఈ స్థాయి యూఏవీలులేవు. కానీ, ప్రస్తుత ప్రెడేటర్ల రాకతో, వద్ద పరిస్థితి మారుతుంది. ఈ డ్రోన్‌లకు అనేక ప్రత్యేక సామర్థ్యాలు ఉన్నాయి. ముఖ్యంగా చైనాతో వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి, పాకిస్థాన్‌తో నియంత్రణ రేఖ వెంబడి కదలికలను వారు స్పష్టంగా గుర్తించగలుగుతాయి. ఈ ప్రెడేటర్లు శత్రువుల బంకర్లు, రాకెట్లు, క్షిపణి వ్యవస్థలను పసిగడతాయి. వీటి సాయంతో అత్యవసర సమయాల్లో ప్రత్యర్థులపై కూడా దాడి చేసి పట్టుకోగలుగుతాయి. భారత్ ఇప్పటికే ఈ రెండు స్కైగార్డియన్ డ్రోన్‌లను అమెరికాలోని జనరల్ అటామిక్స్ నుంచి లీజుకు తీసుకుంది. చైనా ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడినప్పుడు తూర్పు లడఖ్‌లో వీటిని మోహరించారు. ఎల్ఏసీ వెంట ఉన్న ఈ మానవరహిత వైమానిక వాహనాలు దళాలకు చాలా స్పష్టమైన చిత్రాలను అందించాయి.ఇటీవల హంటర్ కిల్లర్ గా పిలిచే ఎంక్యూ 9 బీ డ్రోన్ కొనుగోలుకు ప్రభుత్వం తుది ఆమోదం తెలిపింది. భారత సైనిక శక్తిని పెంచే లక్ష్యంతో భద్రతా వ్యవహారాలకు సంబంధించిన క్యాబినెట్ కమిటీ సీసీఎస్ ఈ ఆమోదం



తెలిపింది. ఇందులో అమెరికా నుంచి 31 ప్రిడేటర్ లాంగ్ ఎండ్యూరెన్స్ డ్రోన్‌ల కొనుగోలు, అణుశక్తితో నడిచే రెండు జలాంతర్గాముల స్వదేశీ నిర్మాణానికి సంబంధించిన డీల్‌కు బుధవారం గ్రీన్ సిగ్నల్ లభించింది. ఎంక్యూ 9 బీ 'హంటర్ కిల్లర్' డ్రోన్‌లను అమెరికా జనరల్ అటామిక్స్ నుండి ఫారిన్ మిలిటరీ సేల్స్ ఛానెల్ కింద సుమారు 3.1 బిలియన్ అమెరికన్ డాలర్ల వ్యయంతో కొనుగోలు చేస్తారు. దాదాపు రూ.40,000 కోట్లతో అణుశక్తితో నడిచే రెండు జలాంతర్గాములను నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని సీసీఎస్ రెండు ప్రధాన సేకరణ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.ఈ రక్షణ ఒప్పందం అర్థం ఏమిటో మనం అర్థం చేసుకుందాం.. ఎందుకంటే ఇటీవల, తన అమెరికా పర్యటనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు జో బిడెన్‌తో తన సమావేశంలో కూడా ఈ ఒప్పందాన్ని చర్చించారు. ఇదే ఎంక్యూ 9 బీ కిల్లర్ డ్రోన్, దీని ఒప్పందం చాలా కాలంగా చర్చించబడింది. త్వరలోనే ఈ ఒప్పందం తుది రూపుదిద్దుకోవచ్చని మోదీ అమెరికా పర్యటనలో వెల్లడైంది. చివరికి అదే జరిగింది.ఎంక్యూ 9 బీ ప్రిడేటర్ డ్రోన్ అనేది సుదూర శ్రేణి డ్రోన్, ఇది అధిక ఎత్తులో నిరంతర నిఘా సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ కిల్లర్ డ్రోన్ లలో సీ గార్డియన్, స్కై గార్డియన్ రెండు ప్రధాన రకాలు. ఎంక్యూ 9 బీ ప్రిడేటర్ డ్రోన్‌లు హై ఆల్టిట్యూడ్ లాంగ్ ఎండ్యూరెన్స్ (ఊంఒఇ) విభాగంలోకి వస్తాయి. ఈ డ్రోన్‌లు అత్యాధునిక నిఘా పరికరాలతో గగనతలంలో ఎక్కువసేపు గడపగలవు. ప్రిడేటర్ డ్రోన్లు 50,000 అడుగుల ఎత్తులో 35 గంటల పాటు నిరంతరంగా ఎగురుతాయి. ఇది గంటకు 442 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది. వీటి పేలోడ్ కెపాసిటీ 1,700 కిలోలు. 450 కిలోల బరువున్న బాంబులను మోసుకెళ్లగలదు. వేరియంట్‌లను బట్టి ఈ డ్రోన్‌లలో స్వల్ప మార్పులు ఉన్నాయి. ఎంక్యూ 9 బీ ప్రిడేటర్ డ్రోన్లు చాలా దూరం నుండి లక్ష్యాలను చేధించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఇవి 1850 కిలోమీటర్ల దూరంలో ఉన్న శత్రువులను లక్ష్యంగా చేసుకోగలిగేంత శక్తివంతమైనవి. భారతదేశం ఈ డ్రోన్‌లను కలిగి ఉండటంతో, పాకిస్తాన్‌లోని అనేక నగరాలను పర్యవేక్షించవచ్చు. ఇదొక్కటే కాదు. వాటికి చైనాపై కూడా కన్నేసి ఉంచొచ్చు. ఈ డ్రోన్‌లలో అనేక రకాల క్షిపణులు అమర్చబడి ఉంటాయి, ఇవి ట్యాంకులు, నౌకలు లేదా భూమిపై ఉన్న దేనినైనా నాశనం చేయగలవు. ఈ డ్రోన్‌ను అమెరికాకు చెందిన ప్రముఖ రక్షణ పరికరాల కంపెనీ 'జనరల్ అటామిక్స్' తయారు చేసింది.

# రాజధాని ఆర్కిటెక్ట్‌ల ఖరారుకు బిడ్లు

**విజయవాడ-సూర్య వాస్తవం:** ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి రావడంతో అమరావతి రాజధాని పనులు స్పీడందుకున్నాయి. ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్ దాదాపు పూర్తైంది. ఈ నేపథ్యంలో రాజధాని అమరావతి ప్రాంతంలో నిర్మించే అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం, అధికారుల కార్యాలయాల ఆకృతులపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. 2014లో అధికారం చేపట్టిన టీడీపీ. అమరావతిని రాజధానిగా ప్రకటించింది. అనంతరం రాజధానిలో ప్రభుత్వ, అధికారుల భవనాలకు సంబంధించిన ప్రణాళిక సిద్ధం చేసింది. అమరావతిలో ఐకానిక్ భవనాలకు డిజైన్లను 2018లో లండన్‌కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ సంస్థ నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్ రూపొందించింది. అమరావతిలో శాసనసభ, హైకోర్టు, సచివాలయం, అధికారుల కార్యాలయ భవనాల డిజైన్లు మార్చకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2018లో నార్మన్ ఫోస్టర్ ఇచ్చిన డిజైన్లనే కొనసాగించేలా యోచనలో ప్రభుత్వం ఉందని సమాచారం. ఐకానిక్ బిల్డింగ్ ల డిజైన్లపై ఉన్నతస్థాయిలో చర్చించారు. ఆరేళ్ల క్రితం ఆకృతుల్లో.. ఇప్పుడేమైనా మార్పుచేర్పులు చేయాలా? అనే విషయంపై చర్చించారు. అమరావతిలో శాసనసభ, హైకోర్టు, సచివాలయం, అధికారుల కార్యాలయ భవనాల డిజైన్లు మార్చకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2018లో నార్మన్ ఫోస్టర్ ఇచ్చిన డిజైన్లనే కొనసాగించేలా యోచనలో ప్రభుత్వం ఉందని సమాచారం. ఐకానిక్ బిల్డింగ్ ల డిజైన్లపై ఉన్నతస్థాయిలో చర్చించారు. ఆరేళ్ల క్రితం ఆకృతుల్లో.. ఇప్పుడేమైనా






మార్పుచేర్పులు చేయాలా? అనే విషయంపై చర్చించారు. ఐకానిక్ భవనాల బాహ్య ఆకృతుల్లో ఎలాంటి మార్పులు చేయరాదని, అవసరమైతే అంతర్గతంగా మార్పులు చేయాలని ఉన్నతాధికారులు అభిప్రాయపడ్డారు. డిజైన్లు మారిస్తే మరో ఏడాదిన్నర సమయం వృథా అవుతుందనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. హైకోర్టు, సచివాలయం నిర్మాణాల పునాదులు ఇప్పటికే పూర్తయినందున వీటి డిజైన్లు మార్చాలనుకోవడం సరికాదన్న అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చింది. హైకోర్టు భవన డిజైన్‌కు సంబంధించి హైకోర్టు న్యాయమూర్తులతో ఇటీవల సీఆర్‌డీఏ అధికారులు భేటీ అయ్యి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఐకానిక్ భవనాల డిజైన్లకు సంబంధించి పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు ఆర్కిటెక్ట్ నియామకానికి సీఆర్‌డీఏ ఇటీవల టెండర్లు పిలిచింది. మరో మూడు, నాలుగు రోజుల్లో బిడ్ లు తెరిచి ఆర్కిటెక్ట్ ను ఖరారు చేయనున్నారు. నార్మన్ ఫోస్టర్ సంస్థ కూడా బిడ్ ను దాఖలు చేసింది. హైకోర్టు, సచివాలయ భవనాల పునాదులు పటిష్ఠంగానే ఉన్నాయని ఐఐటీ చెన్నై నిపుణులు సర్టిఫై చేసిన విషయం తెలిసిందే.

## ఘనంగా వాల్మీకి జయంతి



**పులివెందుల, సూర్య వాస్తవం ప్రతినిధి:** పులివెందుల పట్టణంలో మహర్షి వాల్మీకి జయంతి గురువారం ఘనంగా జరిగింది. పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డులో వాల్మీకి విగ్రహాన్ని వాల్మీకులు అందరూ కలిసి ఏర్పాటు చేశారు. అనంతరం వాల్మీకి విగ్రహానికి పూజా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. గురువారం తెల్లవారుజాము నుంచి పట్టణంలోని వాల్మీకులు విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి కాయ కర్పూరాలను సమర్పించారు. వాల్మీకులతో పాటు పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి లు వాల్మీకి విగ్రహం వద్ద కాయ కర్పూరాలను సమర్పించి వాల్మీకులందరికీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు అంబకపల్లె నారాయణస్వామి, అంబకపల్లె బాలుడు, మేకల విశ్వనాథ్, దాసరి చంద్రమౌళి, రామాంజనేయులు, దాసరిశేఖర్, నాగరాజు, ఆదినారాయణ, రమేష్, యస్ నాగరాజు, మల్లికార్జున, వెంగముని, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామునికి ఘనంగా పూజలు



**దువ్వూరు, సూర్య వాస్తవం:** పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామంలో శ్రీ సీతారాములకు ఘనంగా పూజలు నిర్వహించారు. గ్రామంలో భక్తులుగురువారం రాత్రి 7 గంటల నుంచి శ్రీ సీతారాముల ఆలయం వద్ద భక్తులు పసుపు, కుంకుమ, పూలు, కర్పూరం తీసుకొచ్చి స్వామిని పూజించి, శ్రీరామ జయరామ జయ జయ రామ అని 101సార్లు పలికి అనంతరం కర్పూరంతో మంగళ హారతి ఇచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## మానవ అక్రమ రవాణా అరికట్టాలి
### - వీఆర్డీఎస్



**వీరబల్లి, సూర్య వాస్తవం:** మానవ అక్రమ రవాణా ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్ద సవాలుగా మారిందని ఏఎస్సై వెంకటేశ్వర్లు, విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం ది మూమెంట్ ఇండియా, గ్రామ జ్యోతి సొసైటీ, విఆర్డిఎస్ సంస్థ సంయుక్తంగా మానవ అక్రమ రవాణా నిర్మూలన పోస్టర్లను వారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మహిళల అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, నిరక్షరాస్యత కూడ అక్రమ రవాణాకు కారణమని అభిప్రాయం వ్యక్తం చేసారు. అక్రమ రవాణా నిరోదించేందుకు విద్యార్థి దశలోనే అవగాహనా పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చలపతి, పోలీస్ సిబ్బంది చంద్ర, సుబ్రహ్మణ్యం, సహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవర కలెక్షన్స్‌పై నందమూరి అభిమానుల సంబరాలు



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన చిత్రం దేవర పొద్దుటూరు టౌన్ లో సింగిల్ హీరో చిత్రాలలో ఆల్ టైం టౌన్ రికార్డు. కలెక్షన్ వచ్చిన సందర్భంగా గురువారం సినీ హబ్ థియేటర్ ఓనర్ రాజేశ్వర్ రెడ్డి, మేనేజర్ రాజేంద్ర చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో థియేటర్ నుండి సూర్యనారాయణ రెడ్డి, రమణ, టి.రమేష్ బాబు, నందమూరి ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు టీ.రాంప్రసాద్, బాబా ఫక్రుద్దీన్, రఫీ ,వాసు కొండయ్య, వెంకటేష్, అనిల్, పెద్దన్న, నూర్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయణం కథ స్ఫూర్తిదాయకం

**- ఆ పవిత్ర గ్రంథం వ్యక్తిగత జీవితానికి నిలువెత్తు రూపం**

**- తెలుగు ఉపాధ్యాయులు భూమిరెడ్డి రవి కళ్యాణ్**







**మైదుకూరు, సూర్య వాస్తవం:** మైదుకూరులోని శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తెలుగు అధ్యాపకులు భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ రామాయణంలోని పాత్రలు వ్యక్తిగత జీవితానికి ఎన్నో మార్పులను తీర్చిదిద్దుతాయని మూల రామాయణ రచయిత మహా గాయత్రి వరప్రసాధితుడు వ్యాకరణ చందస్సుకారుడు దుఃఖం చూసి జాలువారిన శ్లోకంతో బోయవాడు మహాకవి వాల్మీకిగా రూపు దాల్చి అద్భుతమైన రామాయణ మహాకావ్యాన్ని నిఖించి అందరి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన వాల్మీకి జయంతి. లౌకిక వాంగ్మయమున ప్రథమంగా ఆవిర్భవించిన గ్రంథ రాజ్యము వాల్మీకి రామాయణం గర్భవతి అయిన సీతను రాముడు అడవిలో వదిలి పెడతారు అప్పుడు సీత వాల్మీకి ఆశ్రమంలోనే ఉండి కుశలవులను ప్రసవించింది ఈ వాత్సల్య సంబంధమే వాల్మీకి రామాయణం రాయడానికి స్ఫూర్తినిచ్చింది తనతో ఉన్న కుశలవులకు వాల్మీకి రామాయణ గాధను రామ కథను నేర్పించగా రాముడు చేస్తున్న సమయంలో ఆ బాలులు ఇరువురు రామ కథను చక్కగా ఆలపించారు రామాయణంలోని పాత్రల ప్రవృత్తులు భారతీయ ప్రజల వ్యక్తిగత జీవితాలపై ప్రగాఢ ముద్రలు పడ్డాయని మనం చదువుతున్న రామాయణం చూస్తేనే తెలుస్తుంది. మహా పుణ్య కవి, రామాయణాన్ని అందించిన వాల్మీకి మహర్షి కారణజన్ముడు. వాల్మీకి జీవితం ఎంతో విలక్షణమైనదని, వాల్మీకి తన జీవిత కాలంలో పాపా, పుణ్య కర్మలను ప్రక్షాళన చేశాడు, తన రామాయణ ఇతిహాసం. మానవుడు రచించిన తొలి గ్రంథము, చారిత్రక పురుషుడైన రఘురాముని గురించి ఇతని సమకాలం గురించి చెప్పడమే కాకుండా కథనం మధ్యమంగా ఆనాటి భౌగోళిక విషయాలను క్రోడీకరించాడు. సీతారాముల జీవితం రామాయణంగా ప్రసిద్ధి చెందింది. హిందూ ధర్మముల చరిత్ర, సంస్కృతి, నడవడిక, నమ్మకములు, ఆచారములపై అనితరమైన ప్రభావము కలిగియున్నది. వాల్మీకి గొప్ప మహర్షి, తపఃశాలి. ఈయన రచించిన వాల్మీకి రామాయణాన్నే భారతీయులు ప్రామాణికంగా తీసుకుంటారు. రామాయణంలోని ఉత్తరకాండలో మనకి వాల్మీకి పూర్వాశ్రమ జీవితం గురించి తెలుస్తుంది. ఆ కథనం ప్రకారం వాల్మీకికి ఆయన తల్లిదండ్రులు పెట్టిన పేరు రత్నాకర్. ఆయన తన కుటుంబాన్ని పోషించటానికి అడవిలో నివసిస్తూ బాటసారుల సొత్తును దోచుకుని జీవితం గడిపేవారు. ఒకరోజు నారద మహర్షిని కూడా దోచుకోబోగా, నారదుడు ఆ దొంగను కుటుంబం కోసం చేసే ఈ దోపిడి ద్వారా వచ్చే పాపాన్ని కుటుంబం కూడా పంచుకుంటుందా అని ప్రశ్నిస్తారు. ఔను అని దొంగ అనగా, ఈ విషయాన్ని భార్య నుండి ధృవీకరించుకోమని నారదుడు అంటాడు. భార్యను అడుగగా, పాపాన్ని పంచుకోడానికి నిరాకరిస్తుంది. ఆ విధంగా ఆత్మసాక్షాత్కారం పొంది, నారదుడిని క్షమాపణ కోరి, జీవిత సత్యాన్ని తెలుసుకుంటారు. నారదుడు రామనామ మంత్రాన్ని వాల్మీకికి ఉపదేశిస్తారు. ఉపదేశం తర్వాత ఆయన జపం చేస్తూ ఉన్న చోటనే తపస్సమాధి లోకి వెళ్ళిపోయారు చుట్టూ చీమలు పుట్టలు తయారు చేసుకున్నా చలించకుండా తపస్సు చేస్తారు. చాలా కాలం తపస్సు చేసాక బ్రహ్మ తపస్సుకు మెచ్చి ఆకాశవాణి ద్వారా వాల్మీకి అనే పేరుతో పిలుస్తాడు. వల్మీకం అనగా పుట్ట అని అర్థం. వల్మీకం నుంచి ఉద్భవించిన వాడు కాబట్టి వాల్మీకి అయ్యారు. తపఃసంపన్నత తర్వాత వాల్మీకి ఆశ్రమవాసం చేయసాగారు. శ్రీరాముడు వాల్మీకిని అరణ్యవాసంలో కలిసినట్టు, శ్రీ రాముడు సీతను వనవాసానికి పంపినపుడు వాల్మీకాశ్రమంలోనే ఆవిడ ఉన్నట్టు తెలుస్తుంది. ఈ ఆశ్రమంలోనే సీత లవ-కుశలకు జన్మనిచ్చినట్లు తెలుస్తుంది. యోగవాశిష్టము అనే యోగా, ధ్యానముల గురించిన సంపూర్ణ విషయములు గల మరో పుస్తకము మహర్షి వాల్మీకి వ్రాశారు.ఈ పుస్తకము రామాయణములోని అంతర్భాగమే. రాముడు పది-పన్నెండు సంవత్సరాల వయసులో మానసిక అశాంతికి లోనై, మానసిక ధౌర్భల్యమునకు గురి అయిన ప్పుడు వశిస్టుడి ద్వారాయోగా, ధ్యానములను శ్రీరాముడికి బోధించారు వ్రాసింది. వాల్మీకిమహర్షి, పలికింది, బోధించింది వశిస్టుడు,అందు వలన "యోగవాశిష్టము" అనే పేరు వచ్చింది.ఆదిత్య హృదయము అనెడి సూర్యస్తుతిని వ్రాసినవారు వాల్మీకి మహర్షియే. కౌసల్యా సుప్రజా రామ అనెడి సుప్రభాతమును వ్రాసిన వారు వాల్మీకియే. మహర్షివాల్మీకి "వాల్మీకి మతము" అనే దానిని నెలకొల్పారు.భారతీయ వ్మాయములో రామాయణము ఆదికావ్యముగాను, దానిని సంస్కృతము లో రచించిన వాల్మీకి మహాముని ఆదికవిగాను సుప్రసిద్ధము. అన్ని భారతీయ భాషలందును, అన్ని ప్రాంతములందు ఈ రామాయణ కావ్యము ఎంతో ఆదరణీయము, పూజనీయము. 24,000 శ్లోకము లతో కూడిన రామాయణము భారతదేశము, హిందూ ధర్మము ల చరిత్ర, సంస్కృతి, నడవడిక, నమ్మకములు, ఆచారములపై అనితరమైన ప్రభావము కలిగియున్నది. రామాయణములో శ్రీ సీతారాముల పవిత్ర చరిత్ర వర్ణింపబడినది. తండ్రీకొడుకులు, భార్యాభర్తలు, అన్నదమ్ములు, యజమాని - సేవకులు, మిత్రులు, రాజు-ప్రజలు, భగవంతుడు- భక్తుడు - వీరందరి మధ్య గల సంబంధబాంధవ్యములు, ప్రవర్తనా విధానములు రామాయణములో చెప్పబడినవి. చాలా మంది అభిప్రాయములో రామాయణములోని పాత్రలు ఆదర్శ జీవనమునకు ప్రమాణముగా స్వీకరింపవచ్చును. అటువంటి సుందర కావ్యాన్ని చదివేముందు మనం వాల్మీక మహర్షిని స్మరించుకోవాలని పండితులు ఆయనను ఎంత అందంగా అనుభూతిస్తారో చూడండి.కూజంతం రామ రామేతి మధురమ్ మధురాక్షరమ్ ఆరుహ్య కవితా శాఖాం వందే వాల్మీకి కోకిలమ్, కవిత్వమనే చెట్టు కొమ్మపై కూర్చొని, వాల్మీకి అనే కవికోకిల, మధురమూ మధురాక్షరమూ అయిన రామనామాన్ని పాడుతోందట! ఎంత సౌందర్య సంపూర్ణ ఆస్వాదనోఈ స్లోకంలో ఆదికవి వాల్మీక మహరిషి ని కవిత్వమనే చెట్టు కొమ్మపై కూర్చొని రామాయణ పారాయణ చేసిన "కవికోకిల" గా వర్ణించారు పండితులుఈ శ్లోకంలో కవిత్వమనే పెద్దచెట్టుకు వాడిన "ఆరూహ్య " పదం అద్భుతం. రామాయణం దాదాపుగా క్రీపూ 500 లో రాయబడిందని పాశ్చాత్యులు నమ్ముతారు. రామాయణంలో తెలుపబడిన విషయాలననుసరించి కనీసం లక్ష సంవత్సరాల ప్రాచీనమవవచ్చని భారత దార్శనికుల నమ్మకం. ఇతర ఇతిహాసాల్లాగానే రామాయణం కూడా ఎన్నో మార్పులకు, కలుపుగోరులకు, తీసివేతలకు గురి అయింది. వాల్మీకి రామాయణంలో తాను శ్రీరాముడికి సమకాలీనుడని పేర్కొన్నాడు. విద్యార్థి జీవితాలలో రామాయణ పాటలు ఎంతో స్ఫూర్తిదాయమైనవని వ్యక్తిత్వ జీవితాన్ని మార్చడంలో వాల్మీకి రాసిన రామాయణం రామ కథ ఈనాటి యువతరానికి ఎంతో అవసరమని అన్నదమ్ముల మిత్రులతో ఇలా జీవించాలి స్నేహం చేస్తే తండ్రి మాటకై ఇచ్చిన మాట కోసం ఎలా బ్రతకాలి స్త్రీల వ్యామోహం వల్ల రావణాసుడే ఎలా పతనమయ్యాడు చెప్పిన మాట వినకపోవడం వల్ల ఇటువంటి ఆపదలు సంభవిస్తాయో నిజాన్ని మాట్లాడటం వల్ల ఎలా సత్యమార్గంలో నడవాలి ఖండబల మహంకారంతో ఉండటంవల్ల తన జీవితంలో సర్వస్వాన్ని ఏ విధంగా కోల్పోతామో అందరూ కలిసికట్టుగా ఉండటం వల్ల ఐకమత్యంగా వారధి ఎలా నిర్మించవచ్చో ఉడత చేసిన సాయం చిన్నదైనా ప్రయత్నం ఎంతో గొప్పదని అన్న రాజ్యాన్ని అపహరించడం అటువంటి రాజ్యం రాజుగా వద్దన్న భరతుని వ్యక్తిత్వం భారీగా సీతమ్మ లోకంలో ఎన్ని ఆపదలు వచ్చినా తన భర్త పై ఎదురుచూడడం ఇచ్చిన నమ్మకం మీద ఎక్కడ ఏ తప్పు జరుగుతుందోనని ధర్మకార్యం కోసం తన శక్తి వంచనను కూడా అదుపులో ఉంచుకున్న హనుమంతుడు ఇవన్నీ మన జీవితంలో విచిత్ర గుణానికి మానవ విలువలకు సంబంధించిన సద్గుణాలు ఈనాటి యువతరానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అటువంటి ధర్మ పలనపై ప్రజలు నిలబడాలని ధర్మో రక్షతి రక్షితః అంటూ ఎన్ని కష్టాలు వచ్చినా ధర్మంగానే బతకాలన్న రామాయణ కథ మనకు ఎంతగానో స్ఫూర్తిదాయకమని తెలిపారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

**- ఉపాధి హామీ నిధులతో గ్రామాల అభివృద్ధి**

**- ఎంపీడీవో సి. రామకృష్ణ**

**- టిడిపి మండల కన్వీనర్ బి.వెంకట రమణారెడ్డి**





**దువ్వూరు, సూర్య వాస్తవం:** మండల పరిధిలోని నేలటూరు చిన్న సింగన పల్లె గ్రామాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు గురువారం భూమి పూజ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి ఎంపీడీవో రామకృష్ణ లు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి రామకృష్ణయ్య టిడిపి మండల కన్వీనర్ బి వెంకట రమణారెడ్డి లు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 2,61,30,000 రూపాయలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. నేలటూరులో 7 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం, చిన్నసింగన పల్లెలో ఎనిమిది లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు చేపట్టేందుకు భూమి పూజ చేశారు. మండలంలోని అన్ని పంచాయితీలలో సిమెంటు రోడ్ల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఉపాధి హామీ ఏపీవో డాక్టర్ వసంత్ కుమార్, ఉపాధి హామీ ఈసీ ఇందిరా ప్రియాంక, గ్రామ పంచాయితీల సర్పంచులు పోలిమేర శారద, ఎన్. మల్లికార్జున, పలువురు, టీడీపీ నాయకులు పోలిమేర రవీంద్రారెడ్డి, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, బోరెడ్డి వెంకటరెడ్డి (చిన్న), యన్. రామలక్ష్మి రెడ్డి, ఏ.సంజీవరెడ్డి, సచివాలయ సిబ్బంది, తదితరులుపాల్గొన్నారు.

# కారణ జన్ముడు ఆదికవి వాల్మీకి మహర్షి



**పులివెందుల, సూర్య వాస్తవం:** మహా పుణ్య కవి, రామాయణాన్ని అందించిన వాల్మీకి మహర్షి కారణజన్ముడు. వాల్మీకి జీవితం ఎంతో విలక్షణమైనదని, వాల్మీకి తన జీవిత కాలంలో పాపా, పుణ్య కర్మలను ప్రక్షాళన చేశాడు, తన రామాయణ ఇతిహాసం. మానవుడు రచించిన తొలి గ్రంథము, చారిత్రక పురుషుడైన రఘురాముని గురించి ఇతని సమకాలం గురించి చెప్పడమే కాకుండా కథనం మధ్యమంగా ఆనాటి భౌగోళిక విషయాలను క్రోడీకరించాడు. సీతారాముల జీవితం రామాయణంగా ప్రసిద్ధి చెందింది. హిందూ ధర్మముల చరిత్ర, సంస్కృతి, నడవడిక, నమ్మకములు, ఆచారములపై అనితరమైన ప్రభావము కలిగియున్నది. వాల్మీకి గొప్ప మహర్షి, తపఃశాలి. ఈయన రచించిన వాల్మీకి రామాయణాన్నే భారతీయులు ప్రామాణికంగా తీసుకుంటారు. రామాయణంలోని ఉత్తరకాండలో మనకి వాల్మీకి పూర్వాశ్రమ జీవితం గురించి తెలుస్తుంది. ఆ కథనం ప్రకారం వాల్మీకికి ఆయన తల్లిదండ్రులు పెట్టిన పేరు రత్నాకర్. ఆయన తన కుటుంబాన్ని పోషించటానికి అడవిలో నివసిస్తూ బాటసారుల సొత్తును దోచుకుని జీవితం గడిపేవారు.

# నిస్వార్థ ప్రజా సేవకుడు విజయభాస్కర్ రెడ్డి

**- ఎంపీ అవినాష్ రెడ్డి**
**- బండి విజయభాస్కర్ రెడ్డి కుటుంబానికి అండగా వుంటా**
**- వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు**



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** నిస్వార్థ ప్రజా సేవకుడు బండి విజయభాస్కర్ రెడ్డి అని కడప ఎంపీ అవినాష్ రెడ్డి కొనియాడారు. మండలంలోని పెద్ద శెట్టిపల్లె గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బండి విజయభాస్కర్ రెడ్డి పెద్ద కర్మ సందర్భంగా గురువారం ఎంపీ, స్థానిక మాజీ ఎమ్మెల్యే, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ బండి విజయభాస్కర్ రెడ్డి మరణం వైసిపి కి తీరని లోటన్నారు. గత 40 సంవత్సరాలుగా ప్రజలతో మమేకమై పెద్ద శెట్టిపల్లె పంచాయతీకి పెద్ద దిక్కుగా వున్న నాయకుని మరణం బాధాకరమన్నారు. వైసిపి పార్టీ వారి కుటుంబానికి అండగా వుంటుందని వివరించారు. అనంతరం వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బండి విజయభాస్కర్ రెడ్డి కుటుంబానికి అండగా వుంటానని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో 40 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన బండి విజయభాస్కర్ రెడ్డి కుటుంబానికి సరైన ప్రాతినిధ్యం కల్పించలేదని, తమ పార్టీ భవిష్యత్తులో అధికారంలోకి రాగానే వారి కుటుంబానికి రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైసిపి నాయకులు రెద్యం వేంకట సుబ్బారెడ్డి, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పల్లె పండుగ



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పల్లె పండుగను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని మండల టిడిపి నాయకులు వీర నారాయణ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చౌడూరు గ్రామంలో ఆయన అధికారులతో కలిసి దాదాపు 15 లక్షల విలువైన సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీంతో ప్రతి గ్రామంలో నూతన శోభ సంతరించుకోనుందన్నారు. ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చంద్ర, టిడిపి నాయకులు నవ జీవన్ రెడ్డి, వెంకట శివారెడ్డి, నారాయణ రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి, రవిరెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ శ్యాం సుందర రాజు, డిఈ లక్ష్మీ నారాయణ రెడ్డి, ఏఈ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి



**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం:** రామాయణ సృష్టికర్త లోకానికి కారణజన్ముడు వాల్మీకి మహర్షి అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి రాహుల్ రెడ్డి పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం లక్కిరెడ్డిపల్లిలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అలాగే ముదిరాజ్ సంఘం బీసీ ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు ఎలంకూరి విజయభాస్కర్, బీసీ సాధికార సమితి ప్రెసిడెంట్ మండ్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన గొప్ప మహానుభావుడు సమాజ శ్రేయస్సుకు జీవనం పోసిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని అన్నారు. 24 వేల శ్లోకాలు 7 కాండములతో మానవాళికి అద్భుతమైన సీతారాముల కథ భూ ప్రపంచానికి తెలిపిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు కృష్ణ, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కడియాల వెంకటప్రసాద్, కావలి ఆంజనేయులు టిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ వెంకటేశ్వర్లు వెంకటకృష్ణ రామచంద్రయ్య విశ్రాంతి ఉపాధ్యాయులు రామకృష్ణ సుబ్రహ్మణ్యం ఆదిశేషుడు గురుస్వామి వెంకటరమణ శ్రీరాములు వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో భూ రీ సర్వే

**- తహసీల్దార్ అక్బల్‌బాషా**



**దువ్వూరు, సూర్య వాస్తవం:** దువ్వూరు మండలంలో నేటి నుంచి రీసర్వే నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ అక్బల్ బాషా పేర్కొన్నారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ కరిముల్లా, మండల సర్వేయర్ పద్మావతి లతో కలిసి వీఆర్వోలు, సచివాలయ సర్వేర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అక్బల్ బాషా, డిప్యూటీ తహసిల్దార్ కరిముల్లా లు మాట్లాడుతూ 18, 19, 22 తేదీలలో కానగుడూరు గ్రామంలో భూరీసర్వే గ్రామసభలు నిర్వహించబడును తెలిపారు. అలాగే 23వ తేదీ రామచంద్రాపురం, 24వ తేదీ చల్లబసాయపల్లె 25, 26 తేదీలలో గొల్లపల్లి గ్రామంలో, 29వ తేదీ మనేరాంపల్లె, 30వ తేదీ రాజుపాలెం గ్రామం, 1, 2, 5 వ తేదీలలో గుడిపాడు గ్రామంలో గ్రామ సభలు నిర్వహించబడును వారు తెలిపారు. 6, 7 నెలటూరు గ్రామములో, 8 వ తేదీ అన్నపు శాస్త్రి పల్లె, 12, 15 తేదీలలో చింతకుంట గ్రామంలో గ్రామ సభలు ముగుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ పద్మావతి వీఆర్వోలు, సచివాలయ సర్వేలు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో పల్లె సీమలకు మహర్దశ



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** కూటమి పాలనలో పల్లె సీమలకు మహర్దశ అని టిడిపి పెద్ద శెట్టిపల్లె నాయకులు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పెద్ద శెట్టిపల్లె గ్రామంలో ఆయన అధికారులతో కలిసి 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం గ్రామ పంచాయతీలను పూర్తిగా విస్మరించడం వల్ల గ్రామాభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రస్తుతం ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణాభివృద్ధికి నడుంబిగించిందన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు ఇతర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ శ్యాం సుందర రాజు, డిఈ లక్ష్మీ నారాయణ రెడ్డి, ఏఈ గణేష్, గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మల్లికార్జునకు నివాళులు



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** ప్రభుత్వ పాలిటెక్నిక్ లో కాంట్రాక్ట్ వర్కుషాప్ అటెండెంట్ గా పనిచేస్తూ ఆకస్మిక మరణం పొందిన ఉమా మల్లికార్జున దేవరాయలుకు ప్రిన్సిపాల్, సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. దాదాపు పదహైదు సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఎలెక్ట్రీసియన్ గా పనిచేస్తూ ఈ నెల 14వ తేదీ ఆకస్మికంగా మరణించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జె. అశోక్ బాబు మాట్లాడుతూ మల్లికార్జున సౌమ్యుడని, కరెంటు పని చాలా చక్కగా చేసేవాడని, వారు లేని లోటు పూడ్చడం ఎవరికైనా కష్టమని, వారి సేవలను కొనియాడారు. కళాశాల సిబ్బంది మాట్లాడుతూ అతనితో వున్న అనుబంధాన్ని గుర్తుకు తెచ్చుకుని కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల విభాగాపతులు, సిబ్బంది, ఆఫీసు అడ్మినిస్ట్రేటివ్ ఆఫసర్, ఆఫీసు సిబ్బంది, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కరెంటు షాక్ కొట్టి పాడి ఆవుల మృతి





**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** కరెంటు షాక్ కొట్టడంతో రూ.2లక్షల విలువైన పాడి ఆవులు మృత్యువాత పడ్డ సంఘటన గురువారం సాయంత్రం మదనపల్లె మండలంలో జరిగింది. ఇందుకు సంబంధించి బాధితుని కథనం మేరకు వివరాలు.. మదనపల్లి పట్టణం, బసినికొండ లోని పుంగనూరు రోడ్డు, ఆంజనేయస్వామి గుడికి సమీపంలోని కాపురం ఉంటున్న రమణయ్య పాడి ఆవులు మేపుకొని వచ్చే ఆదాయంతో జీవనం సాగిస్తునాడు. ఈ క్రమంలో జేసీబీలు రెడీ చేసే షాపు వద్ద రైతు రమణయ్య పాడి ఆవులకు వర్షం కారణంగా కరెంట్ సరఫరా వచ్చి షాక్ కొట్టదంతో రెండు పాడి ఆవులు అక్కడి కక్కడే మృతి చెందాయి. ఇంటికి ఆదాయ వనరులుగా ఉన్న ఆవులు మృతి చెందడంతో తన కుడి భుజం పోయిందని రైతు కన్నీరు పెట్టు కున్నాడు. వర్షానికి భూమికి కరెంటు సరఫరా రావడంతో పాడియావులు కరెంట్ షాక్కు గురై మృతి చెందాయని ట్రాన్స్ కో అధికారులకు ఫిర్యాదు చేశాడు. ప్రభుత్వం బాధితున్ని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాల్సి ఉంది.

# శివాలయంలో చండీ హెూమం



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** స్థానిక శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ఆశ్వీయుజ పూర్ణిమ సందర్భంగా గురువారం ఆలయ ఈవో రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామి రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు మరియు వేద పాఠశాల గురువు, వారి శిష్య బృందం ప్రాతః కాలం నుండి స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చనలు ఉదయ ఆరు గంటలకు విశేషముగా గోపూజ గణపతి నవగ్రహ ఉపగ్రహ ఉప దేవత చండీ మహా హెూమాలు నిర్వహించారు.

# గ్రామ అభివృద్ధి నా ధ్యేయం

**- రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగింపు**
**- సర్పంచ్ సోమారపు నాగార్జున చారి**



**వీరబల్లి, సూర్య వాస్తవం:** మండలం లోని మట్లి గ్రామ పంచాయతీ పరిధిలోని యల్లంపల్లి నుండి బోడి మల్ రెడ్డి గారిపల్లి రహదారికి ఇరువైపులా నున్న కంప చెట్లు, ముళ్ళ పొదలు గురువారం ఆ గ్రామ సర్పంచ్ సోమారపు నాగార్జునచారి తన సొంత నిధులతో జెసిబి యంత్రం సహాయంతో గ్రామస్తులతో కలిపి తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లంపల్లి నుండి బోడి మల్ రెడ్డి గారి పల్లె వరకు పోయే రహదారి కి రెండు వైపులా కంప చెట్లు, ముళ్ళ పొదలు భారి వృక్షాలు కావడంతో ఆ రహదారి వెంబడి పోయే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి తేవడం జరిగిందన్నారు.అంతే కాకుండా మలుపులు దగ్గర ఎదురెదురుగా వచ్చే వాహనదారులు ఒకరికి ఒకరు కనపడక ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. కవునా అక్కడున్న సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు గురువారం జేసిబి యంత్రం సహాయంతో తొలగింపు కార్యక్రమం చేపట్టామన్నారు. తమ గ్రామంలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నటువంటి సర్పంచ్ సోమారపు నాగార్జునచారి కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నందలూరు రవీంద్రారెడ్డి, కనితి వెంకట్ రమణ, పుల్లగూర శ్రీనివాసులు, పుల్లగూర ధర్మయ్య, పుల్లగూర కేశవులు, కరచక్క వెంకట్ రమణ, పి నాగేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లెలో మిస్సింగ్..

**- బెంగళూరులో మర్డర్..**



**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** నిమ్మనపల్లె మండలంలో మిస్ అయిన యువకుడు బెంగళూరులో మర్డర్ చేయబడ్డాడు. మిత్రుని భార్యతో అక్రమ సంభంధం పెట్టుకొని చివరకు స్నేహితుని చేతిలోనే హతమయ్యాడు. బాలాజీ మరణవార్తతో నిమ్మనపల్లె గుండ్ల బురుజు దళితవాడలో విషాదం అలుముకుంది. హత్య ఉదంతానికి సంబంధించి సెల్వం ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..నిమ్మనపల్లె మండలం, గుండ్లబురుజు దళితవాడకు చెందిన రమణ కొడుకు బాలాజీ (24) కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు పట్టణం, పవణహల్లి పియస్ పరిధిలోని దొడ్డన హళ్లిలో కాపురం అంటూ అక్కడ ఫ్యాక్టరీలో పనిచేసేవాడు. ఈ క్రమంలో మదనపల్లె నియోజకవర్గం లోని రామసముద్రం మండలానికి చెందిన ఓ స్నేహితుడి భార్యతో బాలాజీ అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ఈ వ్యవహారాన్ని పసికట్టిన రామసముద్రం మండల యువకుడు స్నేహితుడిగా ఉంటూ తనకే నమ్మకద్రోహం చేస్తావా అని పథకం ప్రకారం బాలాజీని దారుణంగా హత్య చేశాడు. హత్యకు గురైన ఉదంతం గురువారం ఉదయం వెలుగులోకి రావడంతో, పవణహల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సెల్వం వెంటనే సంఘటన స్థలం వద్దకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే రమణ తన భార్యతో బెంగళూరుకు చేరుకుని హత్యకు గురైన కుమారుడు బాలాజీ మృతదేహాన్ని పరిశీలించి మధ్యాహ్నం నిమ్మనపల్లె లోని స్వగ్రామంకు కొడుకు మృతదేహం తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

## ఉరి వేసుకుని డ్రైవర్ ఆత్మహత్య




**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** భార్య అలిగి పుట్టినింటికి వెళ్లడంతో మనస్థాపం చెందిన ఓ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్నట్లు మదనపల్లె వన్ టౌన్ సీఐ చాంద్ బాషా తెలిపారు. స్థానిక నీరుగట్టు వారిపల్లెలోని రామిరెడ్డి లేఔట్ లో కాపురం ఉంటున్న షేక్ రెహమాన్ కుమారుడు రిజ్వాన్ (35), టాటా ఏస్ వాహన డ్రైవర్ గా పనిచేస్తూ భార్య పిల్లలను పోషించు కుంటున్నాడు. ఈ క్రమంలో రిజ్వాన్ భార్య అలిగి వారం రోజుల క్రితం పుట్టింటికి వెళ్లింది. తిరిగిభర్తతో కాపురానికి రాలేదు. పలుమార్లు కాపురానికి రావాలని కోరిన ఆమె కాపురానికి రాకుండా నిరాకరించడంతో తీవ్ర మానస్థాపం చెందాడు. జీవితంపై విరక్తి చెందిన రిజ్వాన్ తను ఉంటున్న ఇంటి మౌల్డింగ్ కమ్మికి భార్య చీరతో ఉరి వేసుకుని బలవన్మరణం చెందాడని సీఐ తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించి నట్లు సీఐ తెలిపారు.

# నెలాఖరుకు రుణమాఫీ పూర్తయ్యేనా..!

**నిజామాబాద్, సూర్య వాస్తవం:** తెలంగాణ ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తుంది. ఈ ప్రక్రియలో ఇప్పటికే రైతులకు రుణమాఫీ కాగా...పలు సాంకేతిక కారణాలతో పలువురికి రుణమాఫీ నిలిచిపోయింది. రుణమాఫీ కాని వారి సమస్యలు పరిష్కరించి...అర్హులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అయ్యేలా చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ మేరకు అధికారులు సాంకేతిక అడ్డంకులు తొలగించే పనిలో ఉన్నారు. మరో 15 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రులు అంటున్నారు.రుణమాఫీపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. అక్టోబర్ 31 నాటికి రూ.2 లక్షలలోపు రుణాలు ఉన్న, అర్హులైన వారందరికీ రుణమాఫీ పూర్తి చేస్తామని స్పష్టమైన ప్రకటన చేశారు. నవంబర్ 1 నుంచి రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణాలున్న రైతుల రుణమాఫీపై ప్రక్రియ చేపడతామన్నారు. దీంతో రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతులు... ముందుగా పైన ఉన్న రుణాన్ని అక్టోబర్ 31లోపు క్లియర్ చేసుకోవాల్సి ఉంటుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మొదటి పంట కాలంలోనే రూ.31 వేల కోట్ల రైతుల పంట రుణాలు మాఫీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం నల్లగొండ ఎస్ఎల్బీసీ బత్తాయి మార్కెట్ యార్డులో



ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ....గత 5 ఏళ్లలో రైతులు ఏ బ్యాంకులో ఎంత రుణం తీసుకున్నా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం కేబినెట్ నిర్ణయించిందన్నారు.ఇప్పటి వరకూ 22 లక్షల రేషన్ కార్డులు కలిగిన రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ నగదు ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ నెలాఖరు నాటికి రేషన్ కార్డులు మిగిలిన 4 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. రూ.2 లక్షల పైన రుణాల మాఫీపై షెడ్యూల్ ప్రకటిస్తామన్నారు. ఎట్టి పరిస్థితులలో ఈ పంట కాలంలోనే రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేసి తీరుతామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.రైతు భరోసాపై కూడా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన చేశారు. త్వరలోనే రైతు భరోసా కింద ఎకరానికి రూ.7,500 అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15,000 రైతు భరోసా ఇస్తామన్నారు. 2025 మార్చి 31 లోపు రైతులందరికీ రైతు భరోసా కింద 2 విడతల్లో ఎకరానికి రూ.7,500 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు.అర్హులైన రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో రూ.13,500 కోట్లు రెండు విడతలుగా మాఫీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 26 రోజుల్లో రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేసిందన్నారు. మరో రూ.13 వేల కోట్లు రుణమాఫీ చేయాల్సి ఉందన్నారు. త్వరలోనే రూ.13 వేల కోట్ల రుణమాఫీ పూర్తిచేస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు.

# బాలినేని ఒంటరైపోయారా..!

**ఒంగోలు, సూర్య వాస్తవం:** అన్న తోప్ దమ్ముంటే ఆపు. బాలినేని అంటే ఓ బ్రాండ్. తాను చేరుతానంటూ ఏ పార్టీ అయినా గంతులేస్తుంది. వైసీపీలో ఉన్నప్పుడు ఆ మాజీమంత్రి చెప్పుకునే తీరు ఇలాగే ఉండేది. సరే వైసీపీకి పవర్ పోయింది. సార్ ఇక ఫ్యాన్ స్విచ్ ఆఫ్ చేశారు. గ్లాస్ పట్టుకున్నారు. ఈ ప్రాసెస్ అంతా రగిలిపోతున్న రాజకీయాల మధ్యే జరిగింది. సరే వెళ్లాక అంతా సెట్ అవుతుందనుకున్నారు. కానీ ఎంట్రీకి ముందున్నదానికంటే.. ఎంట్రీ ఇచ్చాకే అసలు సీన్ కనిపిస్తుందట. ఇప్పుడు ఎగ్జిట్ అవలేం..అలా అని గ్లాస్ పట్టుకుని టీ తాగలేం అన్నట్లుగా మారిపోయిందట ఆయన పరిస్థితి. వెళ్లామా.. కండువా కప్పుకున్నామా..పార్టీలో చేరామా అని సోసో అన్నట్లుగా కథ నడిపిస్తున్నారట.మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి.. విచిత్రపరమైన రాజకీయ పరిస్థితులను ఫేస్ చేస్తున్నారు. ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యే దామరచర్ల జనార్ధన్ వ్యతిరేకించినా జనసేన చీఫ్ కండువా కప్పడంతో..ఇక తన హవాకు అడ్డు ఉండదని భావించిన బాలినేనికి ఊహలు గుసగుసలు ఆడుతున్నాయట. జనసేనలో చేరాకే ఆయనకు అసలు సంగతేంటే అర్థం అవుతోందట. వస్తామన్నాం చేర్చుకున్నారు..సఖ్యత లేదు..సయోధ్య లేదు. సొంత నియోజకవర్గంలో ఫ్లెక్సీ మీద తన ఫోటో చూసుకునే పరిస్థితి లేదు. ఏందిదీ అనుకున్నారట. జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌తో ఒంగోలులో సభ పెడతానన్న బాలినేని ఎందుకు సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారో అర్థం కావడం లేదట.ఒంగోలు కూటమి నేతలు వేస్తున్న ఏ ఫ్లెక్సీలో కూడా బాలినేని పేరు, ఫోటో కనిపించడం లేదు. అంతా బాలినేని గడ్డిపోచలా తీసేస్తున్నారు కూటమి నేతలు. దీంతో ఒంగోలు పాలిటిక్స్‌లో



మాజీమంత్రి ఒంటరైనట్లు కనిపిస్తోంది. బాలినేని కూడా జనసేనలోకి వెళ్లి హవా నడిపిద్దామనుకుంటే ఇలా అయ్యిందేంట్రా అని అనుచరులతో వాపోతున్నారట. సర్లే ఎలాగూ చేరిపోయాం.. మన మీద అయితే విచారణలు, కేసులు ఉండవు..ఎందుకంటే ఇప్పుడు పవర్‌లో పార్టీలో ఉన్నాం అని అనుచరులతో చెప్పుకుంటూ సంబర పడిపోతున్నారట.మరోవైపు బాలినేనిని మాత్రమే పార్టీలో చేర్చుకున్న జనసేనాని..ఆయన అనుచర వర్గాన్ని మాత్రం లైట్ తీసున్నట్లు టాక్. దీంతో లోకల్ వైసీపీ క్యాడర్, లీడర్లు బాలినేనితో ఉన్నారా లేక.. ఫ్యాన్ పార్టీలోనే కొనసాగుతున్నారా అర్థం కాని సిచ్యువేషన్ ఉంది. బాలినేని అనుచరవర్గ కార్పొరేటర్లు ఇంతవరకు వైసీపీకి రాజీనామా చేయలేదు. కానీ జనసేన నేత బాలినేని వెంటనే తిరుగుతూ జై కొడుతున్నారు. బాలినేని ఏదైనా కార్యక్రమంలో పాల్గొంటే ఆయనతో పాటే అటెండ్ అవుతున్నారు. దీంతో బాలినేని వెంట నడుస్తున్న నేతలను కట్టడి చేసేలా వైసీపీ నేతలు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇదే పరిస్థితుల్లో గతంలో బాలినేని కేబుల్ వ్యాపారాల్లో అన్ని తానై వ్యవహరించిన పారిశ్రామికవేత్త, జనసేన నేత రవిప్రియ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ ఎన్నికలకు ముందు నుంచి బాలినేనికి దూరంగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. కేబుల్ బిజినెస్‌తో పాటు, నాగులప్పులపాడు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో బాలినేని వల్ల మోసపోయి తీవ్రంగా నష్టపోయాననే భావనలో కంది రవిశంకర్ ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఆయనకు బాలినేని అంటేనే గిట్టడం లేదట. ఈ పరిస్థితులన్నీ గమనించే బాలినేని జనసేనలోకి వెళ్ళారన్న టాక్ వినిపిస్తోంది. తాను వైసీపీలోనే కొనసాగితే కోలుకోలేని దెబ్బతింటానన్న భయంతోనే జనసేనలో చేరి సేఫ్ జోన్‌లోకి వెళ్లాడన్న చర్చ జరుగుతోంది. బాలినేనిని ఇబ్బందుల నుంచి బయటపడేసేందుకు..వైసీపీ నేత నెల్లూరు రెడ్డైన ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఆయనను జనసేనలోకి పంపించారన్న టాక్ వినపడుతోంది.నెల్లూరు రెడ్లు బాలినేనిని జనసేనలోకి పంపించడంలో వెనక పెద్ద కారణాలే ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది. ఒంగోలులోని శ్రీకర విల్లాస్, బల్లికురువ మండలం బొగ్గుల కొండ, కూకట్‌పల్లిలో 8 సంస్థలకు చెందిన మైనింగ్ భూములు, వైజాగ్ దగ్గరలోని దస్పల్లా, అచ్యుతాపురం ఫారెస్ట్ ల్యాండ్, గాజువాక మండలం తుంగ్లం గ్రామంలో ఏపీఐఐసీ భూములు, టంగుటూరు మండలం అనంతవరం గ్రామ భూముల ఆక్రమణ ఆరోపణల నుంచి బయటపడేందకేనన్న చర్చ జరుగుతోంది.

# గులాబీకి రాంగ్ ఫైర్
# కౌంటర్లకు ప్రతి కౌంటర్లతో డైలమా..!

**హైదరాబాద్, సూర్య వాస్తవం:** బీఆర్ఎస్‌కు అన్ని బ్యాక్ ఫైర్ అవుతున్నాయి. ఏ అంశంతో ముందుకు వెళ్దామనుకున్న సక్సెస్ కావడం లేదనే అభిప్రాయం పార్టీ నేతల్లో ఉంది. అమృత్ స్కీంలో స్కాం ఆరోపణలు.. మూసీ లూటిఫికేషన్ కామెంట్.. హైడ్రా విషయంలో ఆర్డినెన్స్‌తో బ్రేక్.. ఇప్పుడు నేవీ రాడార్ స్టేషన్‌లోనూ చేసిన వ్యాఖ్యలన్నీ రివర్స్ అవుతున్నాయి. అన్నీ గత ప్రభుత్వ నిర్ణయాలేనని ప్రస్తుత సర్కారు క్లారిటీ ఇవ్వడంతో పాటు సీఎం వేదికలపై స్పష్టంగా చెబుతుండటంతో కక్కలేక మింగలేని పరిస్థితి బీఆర్ఎస్‌కు నెలకొంప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని బీఆర్ఎస్ భావించింది. ప్రస్తుతం చేసే పనులన్నీ ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా చేస్తున్నారని పార్టీ వర్కింగ్ కేటీఆర్ తన విమర్శలతో స్పీడ్ పెంచారు. కానీ ఆయన వ్యూహాలన్నీ బెడిసి కొడుతున్నాయి. ప్రతి అంశం ఫెయిల్ అవుతోందని పార్టీలోనే చర్చకు దారితీసింది. అమృత్ స్కీం టెండర్లలో అవినీతి జరిందని.. ఏకంగా రూ.8,888 కోట్ల స్కాం జరిగిందంటూ కేటీఆర్ ఆరోపించారు. అందులో సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది అయిన సృజన్‌రెడ్డికి సంబంధించిన కంపెనీకి రూ.1,137 కోట్ల టెండర్లు కట్టబెడ్డారంటూ ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై సృజన్‌రెడ్డి స్పందించి కేటీఆర్‌కు లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు భంగం కలిగించేలా ఉన్నాయంటూ నోటీసులో తెలిపారు. తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు.ప్రతిసారి తనపై ఆరోపణలు చేసే ప్రత్యర్థి పార్టీల లీడర్లకు లీగల్ నోటీసులు పంపే కేటీఆర్‌కు.. సృజన్‌రెడ్డి లీగల్ నోటీసులు పంపించడం ఇప్పుడు పార్టీతో పాటు రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి కూడా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అమృత్ టెండర్లపై కేటీఆర్‌కు ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని అభిప్రాయపడ్డారు. సృజన్‌రెడ్డి అనే వ్యక్తి రేవంత్‌రెడ్డికి సొంత బావమరిది కాదని.. తనకు అల్లుడు అవుతారని చెప్పుకొచ్చారు. సృజన్‌రెడ్డికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.మూసీ ప్రక్షాళనపై కేటీఆర్ తీవ్రవిమర్శలు చేశారు. హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట అని మండిపడ్డారు. సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమిషన్‌లు ఇవ్వరు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు అని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చు.. మనం గల్లా పట్టి అడిగే వరకు ఈ కాంగ్రెస్ పార్టీ మోసం కొనసాగుతూనే ఉంటది. మనం ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట... ప్రజలకు ఏం ఖర్మ. ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలె అని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని మనం అడగాలె అని కేటీఆర్ సూచించారు. మూడ్రోజులపాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. బాధితులకు భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. ఈ తరుణంలో సీఎం రేవంత్‌రెడ్డి మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇండ్లు కోల్పోతున్నవారికి 'డబుల్' ఇండ్లు, రూ.25 వేలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య కల్పిస్తామనే భరోసా ఇచ్చారు. 2017లో బీఆర్ఎస్ మూసీ సుందరీకరణకు రూపకల్పన చేసిందని దానినే కొనసాగిస్తున్నామని సీఎం వెల్లడించారు. దీంతో బీఆర్ఎస్ ఒక్కసారిగా డైలమాలో పడింది.హైడ్రా విషయంలోనూ బీఆర్ఎస్‌కు బ్యాక్ ఫైర్ అయింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న ఇండ్లను కూల్చివేతకు శ్రీకారం చుట్టింది. అయితే దీనిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. 'మేము నిర్మిస్తే - మీరు కూల్చేస్తున్నారు.. మాది నిర్మాణం - మీది విధ్వంసం.. లక్షల నిర్మాణాలు మావి - లక్షల కూల్చివేతలు మీవి' అని మండిపడ్డారు. హైడ్రా పేరుతో బుల్డోజర్ రాజ్యం నడుపుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అయితే దీనిపై ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. అధికారాలు సైతం కల్పించింది. భవిష్యత్ తరాలకు ఇబ్బందులు కలగకుండా హైదరాబాద్ నగర పరిధిలో నీటి వనరులు, ప్రభుత్వ ఆస్తులు, స్థలాలను కాపాడే ఉద్దేశంతో హైడ్రాను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. హైడ్రాకు ప్రత్యేక అధికారాలతో పాటు సిబ్బందిని కూడా పెద్ద ఎత్తున నియమించడంతో అక్రమ నిర్మాణాలపై మరింత దూకుడును పెంచనుంది. దీంతో కేటీఆర్ ఒకటి తలిస్తే.. మరొకటి అయింది.ఇప్పుడు నేవీ రాడార్ స్టేషన్‌ను బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోంది. వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నేవీకి సంబంధించిన వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్‌ను నిర్మించొద్దని పర్యావరణవేత్తలతో కలిసి పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. దామగుండంలో రాడార్ ఏర్పాటు కారణంగా పర్యావరణానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందన్నారు. దాదాపు 2,900 ఎకరాల అటవీ భూభాగంతో పాటు 12 లక్షల చెట్లను నరికి వేసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారన్నారు. జనవాసాలు లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని తెలంగాణలో ఎందుకు నిర్మిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మూసీ నదిని పూర్తిగా ప్రమాదంలో పడేసే రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపటమేమిటనీ ప్రశ్నించారుఇదెక్కడి ద్వంద్వ వైఖరంటూ సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీశారు. దీనికి సీఎం ఘాటుగా స్పందించారు. 2017లోనే నేవీ రాడర్ స్టేషన్‌కు భూ బదలాయింపు జరిగిందని, అప్పుడు అంగీకరించి ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారని.. వివాదాలకు తెరలేపేవారు దేశ రక్షణ, భద్రతపై ఆలోచించాలని సూచించారు. దేశ భద్రతకు ముప్పు ఏర్పడే పరిస్థితుల నుంచి కాపాడటానికి ఏర్పాటు చేస్తున్న ప్రాజెక్టును వివాదాస్పదం చేయడం సరికాదని సూచించారు. కేటీఆర్.. ప్రభుత్వాన్ని ఇరుకునబెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలన్నీ తుస్ మంటున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఏదీ కలిసి రావడం లేదని, పార్టీ పటిష్టం ఎలా అనేదానిపైనా అధిష్టానం మల్లగుల్లాలు పడుతున్నట్టు సమాచారం. ప్రజల్లోకి ఏ అంశంతో ముందుకెళ్లాలి.. ఎలా వారి మద్దతు పొందాలనే దానిపై మల్లగుల్లాలు పడుతున్నారు.

## హైడ్రాకు సూపర్ పవర్స్



**హైడ్రాబాద్, సూర్య వాస్తవం:** హైడ్రాకు మరిన్ని అధికారాలు కట్టబెడుతూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ప్రత్యేక జీవోను జారీచేసింది. పలు శాఖల అధికారాలను హైడ్రాకు బదిలీ చేయటంతో బాటు హైడ్రా కమిషనర్ తీసుకునే నిర్ణయాలపై న్యాయపరమైన వివాదాలు రాకుండా చూసేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు.హైదరాబాద్ నగర పరిధిలోని చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు, ఆటస్థలాలు సహా ప్రభుత్వ ఆస్తులను సంరక్షించడం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ చర్యలు, ట్రాఫిక్ సమన్వయం, అగ్నిమాపక సేవలు తదితరాలతో కూడిన బాధ్యతలన్నింటినీ హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా)కు అప్పగిస్తూ, ఒక ప్రత్యేక సంస్థను తెలంగాణ ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే హైడ్రా చట్టబద్ధతపై పదేపదే కోర్టులకెక్కటంతో ఈ సమస్యలకు విరుగుడుగా ప్రభుత్వం తగిన క్లారిటీతో ఈ జీవోను జారీ చేసింది.జీహెచ్ఎంసీ చట్టం-1955లో గతంలో కేవలం 374, 374-ఎ సెక్షన్లు ఉండేవి. కానీ, తాజాగా సెక్షన్ 374-బి చేర్చుతూ ఆర్డినెన్స్ ద్వారా ప్రభుత్వం ఆ చట్టాన్ని సవరించింది. దీంతో రోడ్లు, నాలాలు, వీధులు, జలవనరులు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, పార్కులు, ఇతరత్రా ఆస్తుల ఆక్రమణలకు సంబంధించి నోటీసులు ఇవ్వడం, బాధ్యుల నుంచి పత్రాలు కోరడం, ఆక్రమణ నిజమని తేలాక నిర్మాణాలను కూల్చడం, విపత్తులు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవడం వంటి అధికారాలన్నీ జీహెచ్ఎంసీ కమిషనర్ నుంచి నేరుగా హైడ్రాకు బదలాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. దీంతో హైడ్రాకు అదనపు బలం సమకూరినట్లయింది.రాష్ట్ర ప్రభుత్వం జులై 19న జీవో 99 ద్వారా హైడ్రాను ఏర్పాటు చేసింది. దీనికి ఐజీ ర్యాంకు అధికారి ఎ.వి.రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించింది. అప్పట్నుంచి ఆయన ఆధ్వర్యంలో హైడ్రా దూకుడుగా వెళ్తోంది. అనేక అక్రమ కట్టడాలను తొలగించింది. ఈ క్రమంలో.. చట్టపరమైన అవాంతరాల వల్ల కమిషనర్ రంగనాథ్ ఇతర శాఖలపై ఆధారపడాల్సి వస్తోంది. ఆక్రమణలను తొలగించేందుకు.. జీహెచ్ఎంసీ, శివారు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల ద్వారా నోటీసులు ఇప్పిస్తూ, అనుమతులు రద్దు చేయిస్తూ ముందుకెళ్తున్నారు. ఇప్పుడు 374-బి సెక్షన్‌లోని అధికారాలను హైడ్రాకు బదిలీ చేయటంతో.. జీహెచ్ఎంసీ పరిధిలో హైడ్రా కమిషనర్‌కు నేరుగా చర్యలు తీసుకునే వెసులుబాటు ఏర్పడింది.

## ఫుల్ ఫైట్ కు రెడీ అవుతున్న ప్రతిపక్షాలు

**హైదరాబాద్, సూర్య వాస్తవం:** అధికార కాంగ్రెస్‌పై పవర్ ఫుల్ ఫైట్‌కి సిద్ధమవుతున్నాయి ప్రతిపక్షాలు.. పక్కా ప్లాన్‌తో ప్రజాల్లోకి వెళ్లాలని డిసైడ్ అయ్యాయి. ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీరును ఎండగడుతూ నవంబర్‌లో ఉద్యమానికి కాషాయం పార్టీ సై అంటుంటే.. కాంగ్రెస్ వన్ ఇయర్ పాలనపై పోరాడుతామంటూ డిసెంబర్‌ను ఫిక్స్ చేసుకుంది బీఆర్ఎస్. మరోవైపు ఎవరెలా వచ్చినా ఏం చేయలేరంటోంది అధికార కాంగ్రెస్. దీంతో తెలంగాణ పాలిటిక్స్ మరింత ఇంట్రెస్టింగ్‌గా మారాయి.రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ నుంచి ప్రజాసమస్యలపై ఉద్యమిస్తామని క్లారిటీ ఇచ్చారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఒక్క ఇళ్లు కట్టలేదు. పేదలకు ఒక్క ఇళ్లు పంచలేదు? గ్యారంటీలు రోడ్డున పడ్డాయన్నారు. హామీల పేరుతో రాష్ట్రాన్ని దివాలా తీసేలా చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన ప్రతి హామీపైనా ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.ఇక డిసెంబర్‌తో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతుంది. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు ఏం చేసింది?? ఎన్ని గ్యారంటీలు అమలు చేసింది?? ఎన్ని హామీలు నెరవేర్చింది?? అంటూ బీఆర్ఎస్ సైతం ప్రభుత్వంపై ఫైట్‌కి సిద్ధమవుతోంది. డిసెంబర్‌లోనే గులాబీ దళపతి రంగంలోకి దిగుతారన్న ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతోంది.రాష్ట్రంలో రాజకీయం రగులుతున్నా బయటకు రాలేదు కేసీఆర్. ఓవైపు రుణమాఫీ పాలిటిక్స్? మరోవైపు హైడ్రా మంటలు.. ఇంకోవైపు మూసీ ప్రక్షాళనపై రాజకీయం ఓ రేంజ్‌లో నడుస్తున్నా?కేసీఆర్ బయటకు రావడం లేదు. ప్రభుత్వం వైఫల్యాలపై ఎలా ముందుకెళ్లాలో కూడా కేడర్‌కు దిశానిర్దేశం చేయలేదు. అంతేకాదు ఆ మధ్య తెలంగాణలో భారీ వరదలు ముంచెత్తిన సమయంలోనూ కేసీఆర్ జనం మధ్యకు రాలేదు. కౌశిక్‌రెడ్డి ఇష్యూ జరిగినా కేసీఆర్ మౌనం వీడలేదు. ఈవన్నీ అంశాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావే మాట్లాడుతున్నారు. మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు జనంలోనే ఉంటున్నారు. కేసీఆర్ మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. ప్రెస్‌నోట్లు కూడా ఇవ్వలేదు. దీంతో కేసీఆర్ ఎందుకు ప్రజల్లోకి రావట్లేదని రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అయితే ఇదే అంశాన్ని క్యాష్ చేసుకుంటోంది అధికార కాంగ్రెస్ పార్టీ. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితం కావడంపై మంత్రులు విమర్శలు గుప్పిస్తున్నారు. దీంతో అధికార పార్టీ విమర్శలకు అదే స్థాయిలో కౌంటర్ ఇస్తూ వస్తోంది బీఆర్ఎస్. కేసీఆర్‌కి ఎప్పుడు ప్రజల్లోకి రావాలో తెలుసంటున్నారు గులాబీ నేతలు.ఇక ఇన్ని ఇష్యూస్ ఉన్నా కేసీఆర్ రియాక్ట్ కాకపోవడానికి చాలా కారణాలు ఉన్నాయంటున్నారు కొందరు బీఆర్ఎస్ నేతలు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది సమయం ఇచ్చే ఆలోచనలో గులాబీ బాస్ ఉన్నట్లు బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరిగిన మేలేంటో..నష్టమేంటో ప్రజలకే అర్థం అవుతుందని కేసీఆర్ భావిస్తున్నారట. ఏడాది సమయం ఇచ్చి? ఇప్పుడు విమర్శించినా ప్రజలు రిసీవ్ చేసుకునే పరిస్థితి ఉండదని.. ఆలోపే ప్రభుత్వాన్ని టార్గెట్ చేయొద్దని గులాబీ బాస్ అనుకుంటున్నారట. మరి కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తైన తర్వాతైనా గులాబీ దళపతి ఫీల్డ్‌లోకి దిగుతారా..? లేదా అన్నది చర్చనీయాంశమైంది.మొత్తంగా? అటు బీజేపీ ఇటు బీఆర్ఎస్ రెండు పార్టీలు పక్కా ప్లాన్‌తో ముందుకెళ్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు డిసైడ్ అయ్యాయి. ఇలా ఇయర్ ఎండ్ పాలిటిక్స్ ఇంకెంత ఆసక్తికరంగా మారుతాయో చూడాలి మరి..

## రామాయణంతో ధర్మాన్ని చాటి చెప్పిన మహనీయుడు వాల్మీకి

### - శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న




**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. రామాయణం ద్వారా ఇతిహాస గ్రంథాన్ని రచించి ధర్మాన్ని చాటి చెప్పిన మహనీయుడు వాల్మీకి మహర్షిని వారి యొక్క జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న కొనియాడారు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ, భారతదేశం గొప్పతనాన్ని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తులను మనమందరం స్మరించుకోవాలని, గురువారం నాడు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. వాల్మీకి మహర్షి లాంటి మహెూన్నత వ్యక్తి యొక్క జీవితం, రచనలు, కావ్యాలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలని జిల్లా ఎస్పీ కోరారు.

### విషం తాగి విద్యార్థిని

## ఆత్మహత్యాయత్నం



**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** విషం తాగి డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ సంఘటన గురువారం కురబలకోట మండలంలో జరిగింది. ఘటనపై బాధితురాలు కుటుంబ సభ్యులు ముదివేడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని కనసనపల్లి గ్రామం సిద్ధారెడ్డి గారి పల్లికి చెందిన దంపతులు శివశంకర్ భాగ్యముల ఒక్కగా నొక్క కుమార్తె శిరీష (21) డిగ్రీ చదువుతోంది. ఈ క్రమంలో బెంగళూరులో ఏదైనా ఉద్యోగం చేయాలని నిర్ణయించుకుని గురువారం ప్రయాణం కట్టింది. కుటుంబీకులు అనుమతించకపోవడంతో మనస్థాపం చెందిన విద్యార్థిని ఇంట్లో ఉన్న పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాధితురాలని వెంటనే 108 లో మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించినప్పటికీ విద్యార్థిని ఆరోగ్యం కుదుటపడలేదు. దీంతో చేసేది లేక కుటుంబీకులు వెంటనే ప్రైవేట్ వాహనంలో వేలూరు సిఎంసి కి తరలించారు. ఘటన సమాచారం అందుకున్న ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భావితరాలకు ఆదర్శం వాల్మీకి మహర్షి జీవితం

### - వైకాపా నియోజకవర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్



**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** వాల్మీకి మహర్షి జీవితం భావితరాలకు ఆదర్శమని వైకాపా నియోజకవర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్ స్పష్టం చేశారు. గురువారం 15 వ వార్డు రాగిమాను సర్కిల్ నందు వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైకాపా నియోజకవర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, చైర్ పర్సన్ మనూజా రెడ్డి, జింకా వెంకటా చలపతిలు హాజరు కాగా అనంత మునిశేఖర్, కౌన్సిలర్లు ఈశ్వర్ నాయక్, రాజేష్, నాయకులు నర్రీ బాబాయ్, మహేష్ బాబు, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, హబీబ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు, బొగ్గిటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్, డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిలు మాట్లాడుతూ శ్రీరాముడి జీవితాన్ని రామాయణం రూపంలో రచించడం ద్వారా ఆయన జన్మ చరితాత్మమైందన్నారు. అంతటి గొప్ప మహనీయుడు వాల్మీకి కులంలో జన్మించడం వారి అదృష్టమన్నారు. వాల్మీకుల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. వాల్మీకులకు వైకాపా అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, కార్యకర్తలు, వైసీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వాల్మీకి మహర్షి జీవితం

# ఆదర్శనీయం

### పెద్దాస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు



**అనంతపురం వైద్యం-సూర్య వాస్తవం:** రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, ఆర్.ఎం.ఓ.లు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత.జి. పిలుపునిచ్చారు. అనంతపురం పెద్దాస్పత్రిలో మహర్షి వాల్మీకి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆర్.ఎం.ఓ హేమలత.జి. తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ... మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా జరపడం ఆనందగా ఉందన్నారు. రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అని, రామాయణ మహాకావ్యాన్ని రచించడం ద్వారా సీతా రాముల సద్గుణాలును, గొప్పదనాన్ని చాటి చెప్పడంతో పాటు ఆదర్శవంతమైన జీవితం, కుటుంబ విలువల నుంచి పాలనా సూత్రాల వరకు , సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలను తెలియచేసిన వాల్మీకి మహర్షికి మనమందరం రుణపడి ఉన్నామన్నారు. రామాయణం సామాజిక నీతిని బోధిస్తుందన్నారు. వాల్మీకి మహర్షి 24 వేల శ్లోకాలతో, ఏడు కాండములుతో మానవాళికి అద్భుతమైన రామాయణం కావ్యాన్ని అందిచారన్నారు. కృషి ఉంటే మనుషులు రుషులవుతారని వాల్మీకి జీవిత చరిత్ర తెలియచేస్తుందన్నారు. మహనీయులు వాల్మీకి జీవితాన్ని మనం ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. మొట్ట మొదటి శ్లోకం మనకు అందించిన మహనీయుడు మన మహర్షి వాల్మీకి అని కొనియాడారు. ఆదికవి వాల్మీకి రామాయణంలో దాదాపు ఇరభై నాలుగు వేల శ్లోకాలు రాశారని, అందరూ వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దైనందిన జీవితంలో స్ఫూర్తితో జీవించాలన్నారు. వేల సంవత్సరాల క్రితమే జ్ఞానం సంపాదించారని, జ్ఞానం ఒకరి సొత్తు కాదని, కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమే అని, అది బోయ వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో నిరూపితమైందని అన్నారు.

## వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొట్రికే

**గుత్తి -సూర్య వాస్తవం**

**తొండపాడు గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మాజీ యమ్ యల్ ఏ హాజరై వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు, అర్పించిన గుంతకల్లు మాజీ శాసన సభ్యులు కొట్రికే మధుసూదన్ గుప్తా మాట్లాడుతూ ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వాల్మీకి జయంతి శుభాకాంక్షలు, తెలియచేశారు.ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు.**



# మోడీ ఫోటో ఎక్కడా?

## జనసేనాని ఆగ్రహం



**కాకినాడ--సూర్య వాస్తవం:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కోపం వచ్చింది. కేంద్ర నిధులతో చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమానికి సంబంధించిన సైన్ బోర్డులు, ఫ్లెక్సీలు, హోర్డింగ్ లలో ప్రధాని మోదీ ఫోటో లేకపోవడంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. దానిపై ఆయన స్పందిస్తూ తన ' ఓ " హ్యాండిల్ లో అధికారులకు సీరియస్ గానే క్లాస్ పీకారు. కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వాల్ పెయింట్లపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయని విషయం ఉప ముఖ్యమంత్రి ఖజీలిజీని ఐజీశ్రీఎజీని దృష్టికి వచ్చింది. పల్లె పండుగ వారోత్సవాలకు సంబంధించిన ప్రతి ఫ్లెక్సీ, వాల్ పెయింట్, సిటిజన్ నాలెడ్జ్ బోర్డులపైన కచ్చితంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికార చిహ్నం, పంచాయతీరాజ్ శాఖ లోగో, ఉపాధి హామీ పథకం లోగో ఉండేలా చూడగలరు. ఖచ్చితంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ కార్యక్రమాల్లో ఈ ప్రోటోకాల్ పాటించాలి. అలాగే సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, అధికార యంత్రాంగం ఈ విషయంలో పర్యవేక్షణ చేయాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు" అంటూ స్వయంగా పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు. సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన హోర్డింగ్స్, వాల్ పోస్టర్స్ రెడీ చేసేటప్పుడు అధికారులు ఒకటికి నాలుగైదు సార్లు చెక్ చేసుకుంటూ ఉంటారు. యాడ్ రెడీ అయ్యాక సంబంధిత శాఖ కమిషనర్ లేదా డైరెక్టర్ ఓకే చేశాక మాత్రమే దాన్ని రిలీజ్ చేస్తారు. అలాంటిది ఇంత ముఖ్యమైన హోర్డింగ్స్ రిలీజ్ చేసేటప్పుడు ఏకంగా ప్రధాని మోదీ ఫోటో పెట్టకపోవడం అనేది పెద్ద విషయమే. ఇది పొరపాటుగా జరిగిందా లేక ఉద్దేశపూర్వకంగానే మోదీ ఫోటో లేపేసారా అనేది తెలియాల్సి ఉంది. పొరబాటున జరిగిన విషయమైతే పవన్ కళ్యాణ్ బహిరంగంగా ఈ విషయాన్ని ప్రస్తావించాల్సిన అవసరం లేదనే వాదన కూడా వినిపిస్తోంది. విభజన జరిగిన తర్వాత అధికారం లోకి వచ్చిన టీడీపీ, 2019 తర్వాత పవర్ చేపట్టిన వైసీపీ కూడా ఇదే పొరపాటు చేశాయి. కేంద్ర నిధులతో చేపట్టే కార్యక్రమాల్లో ప్రధాని మోదీ ఫోటో లేకపోవడం చాలా దారుణం అంటూ అప్పటి రాష్ట్ర బీజేపీ నేతలు సోము వీర్రాజు, కన్నా లక్ష్మీనారాయణ లాంటివాళ్ళు విమర్శించేవారు. ఒకానొక దశలో బిజెపి, టీడీపీల మధ్య ఈ అంశమే విభేదాలకు కూడా కారణమైంది. ఏపీ అనే కాదు తెలంగాణ లోనూ ఇదే తంతు. తామిచ్చే నిధులతో చేపట్టే కార్యక్రమాలలో ప్రధాని ఫోటో ఎందుకు ఉండదంటూ ఏకంగా ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ నేరుగా విమర్శలు గుప్పించిన సంఘటనలు గతంలో జరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో ఆ ఫేజ్ ముగిసిపోయిందనుకున్న దశలో మళ్లీ ఏపీ ప్రభుత్వ అధికారులు ఇలా కీలకమైన అంశాల్లో ప్రధాని మోడీ ఫోటో లేకుండా చేయడం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కోపం తెప్పించిందని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )